



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ విశాఖపట్నం పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర సంపుటి:44 సంచిక ఆదివారం 28 సెప్టెంబర్ 20 25 ఎడిటర్ కంచర్ల కంచర్ల అచ్యుతరావు పేజీలు పేజీలు 16 వేల రూ7/-

శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణ గుంటూరు ప్రకాశం నెల్లూరు కర్నూలు కడప హైదరాబాద్





## ఒడిశా అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం



-ఝూర్సుగూడలో 60 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రెట్టింపు వేగంతో అభివృద్ధి

-ప్రధాని నరేంద్ర మోదీ

ఝూర్సుగూడ, (మనసులోమాట)సెప్టెంబర్27: ఒడిశా రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ప్రధాని మోదీ తెలిపారు. శనివారం ఒడిశా ఝూర్సుగూడలో రూ. 60వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. బీఎస్ఎన్ఎల్ తరువాయి2లో

# విజయ్ ర్యాలీలో విషాదం



కరూర్‌లో తొక్కిసలాట

-38 మంది మృతి, మృతుల్లో 8 మంది చిన్నారులు, 16 మంది మహిళలు

-విషయం తెలిసి ప్రసంగం మధ్యలోనే ఆపేసి నీళ్ల బాటిళ్లు అందించిన విజయ్

-రిటైర్డ్ జడ్జితో విచారణ కమిటీ

కరూర్ విజయ్ సభలో 33 మంది మృతి

-రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్ దిగ్భ్రాంతి

-తొక్కిసలాట ఘటనతో హృదయం ముక్కలైందన్న విజయ్

-మృతుల కుటుంబాలకు 10 లక్షలు, క్షతగాత్రులకు లక్ష చొప్పున పరిహారం: సీఎం



2లో

# స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం

## బిఎస్ఎన్ఎల్ 4జి ప్రారంభోత్సవంలో చంద్రబాబు



అమరావతి (మనసులోమాట)సెప్టెంబర్27: స్వదేశీ 4జి నెట్‌వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. . దేశీయంగా రూపొందించిన సాంకేతికతతో దేశంలోని మారుమూల ప్రాంతాలు అనుసంధానం కావడం ప్రగతికి సూచిక అని వెల్లడించారు. ఒడిశాలోని ఝూర్సుగూడ నుంచి ప్రధాన మంత్రి మోడీ ప్రారంభించిన స్వదేశీ 4జి నెట్‌వర్క్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా పాల్గన్నారు. విజయవాడలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలోని 10 తరువాయి2లో


ఉత్సాహవంతులైన నిరుద్యోగులకు... విలేకరులకు కంచర్ల మీడియా గ్రూప్ నుంచి అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మరియు డిజిటల్ మీడియాలో సరికొత్త సంచలనం

"కంచర్ల మీడియా గ్రూప్"

KANCHARLA KTV NEWS | YUPKAR TV | మనసులో మాట | OTT | KANCHARLA MEDIA

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు

- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్/ప్రమోటర్స్ మరియు రిపోర్టర్స్ అత్యవసరంగా కావలెను

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

కంచర్ల మీడియా గ్రూపుతో.. మీ భవిష్యత్తుకు భరోసా...

నేరుగా సంప్రదించండి : 81254715809/0891-4540746

వేదిక :

కంచర్ల మీడియా గ్రూప్
విశాఖపట్నం,విజయవాడ, తిరుపతి, హైదరాబాద్
Email : admin@kancharlatv.com/marketing.kancharlamedia@gmail.com





# విజయ్ ర్యాలీలో విషాదం

కరూర్, (మనసులోమాట)సెప్టెంబర్27:తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు, నటుడు విజయ్ ప్రచారసభలో తొక్కిసలాట జరిగింది. శనివారం కరూర్‌లో జరిగిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట వల్ల 38 మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో 8 మం ది చిన్నారులు, 16 మంది మహిళలు ఉన్నట్టు సీఎం స్టాలిన్ ధ్రువీకరించారు. తొక్కిసలాట విషయం తెలిసిన వెంటనే విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేశారు. తొక్కిసలాటలో గాయపడ్డ వారికి స్వయం గా మంచినీళ్లు అందించారు.మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ, జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించి.. పరిస్థితి గురించి తెలుసుకు న్నారు. తొక్కిసలాట ఘటన జరిగిన తర్వాత పార్టీ అధ్యక్షుడు విజయ్ తిరుచిరాపల్లి విమానాశ్రయంలో మీడియా కంటపడ్డారు. తొక్కిసలాటలో మృతి చెంది న వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. 1 లక్ష చొప్పున పరిహారం ఇవ్వను న్నట్టు తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘ టనపై దర్యాప్తు చేసేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి జ స్టిస్ అరుణ జగదీశన్ నేతృత్వంలో కమిటీని నియమిస్తున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రక టించింది. తొక్కిసలాట ఘటనపై టీవీకే అధినేత విజయ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ ఘటనతో నా హృదయం ముక్కలైంది. భరించలేని, వర్ణించలేని బాధలో ఉన్నాను. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాను' అని విజయ్ ట్వీట్ చేశారు. కొట్టొచ్చిన నిర్లక్ష్యం విజయ్ కరూర్ ప్రచారసభలో నిర్వాహకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. ఈ ప్రచారసభలో పాల్గొనేందుకు కేవలం 10,000 మందికి మాత్రమే పోలీసులు అనుమతి ఇవ్వగా.. 50 వేలకు పైగా తరలివచ్చారు. లైట్ హౌస్ రౌండ్‌టానా సమీపంలో ఉన్న 1.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉన్న స్థలం 60వేల మందికి సరిపోతుందని తమ పార్టీ సభకు కేవలం 10వేల మంది మాత్రమే వస్తారని అంచనా వేస్తున్నట్టు పోలీసులకు తెలిపింది. నటుడు విజయ్ కూడా సభకు ఏడు గంటలు ఆలస్యంగా హాజరయ్యారు. విజయ్ అక్కడికి చేరుకునే సమయానికే అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడ గుమిగూడారు. రద్దీతో పాటు ఉక్కపోత వల్ల కూడా అనేక మంది స్పృహ కోల్పోయారని, పరిస్థితిని గమనించిన విజయ్ స్పృహ కోల్పోయిన వారికి తన వాహనంలో ఉన్న వాటర్ బాటిళ్లను అందించే ప్రయత్నం చేశారు. దీంతో కూడా తొక్కిసలాట చోటు



చేసుకుందని పలువురు ఆరోపిస్తున్నారు.

క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి

కరూర్ విషాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం ఎక్స్‌లో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని అధికా రులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నా' అని పేర్కొన్నారు. హోం మంత్రి అమిత్‌షా తమిళనాడు గవర్నర్, సీఎంకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను సీఎం స్టాలిన్ ఆదివారం పరామర్శించనున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ట్రూడౌన్



అమరావతి (మనసులోమాట)సెప్టెంబర్27: ప్రజల నుంచి పన్నులు, ఛార్జీల రూపంలో భారీగా వసూలు చేసి చివరలో కొంత తగ్గించి ఉపశమనం కల్పిస-్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఏనిమిదేళ్ల పాటు జిఎస్‌టి రూపంలో రూ.లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్రం ఇటీవల కొన్ని శ్లాబులను తగ్గించి పండగ కానుక ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటోంది. ప్రజల నుంచి రూ.వేల కోట్ల ఛార్జీలు వసూలు చేసిన విద్యుత్ పంపిణీ సంస్థలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎల పేరుతో సుమారు రూ.30 వేల కోట్లకు పైగా వసూలు చేసి ఇప్పుడు ట్రూడౌన్ పేరుతో రూ.923 కోట్లు వినియోగదారులకు వెనక్కి ఇస్తున్నాయి. విద్యుత్ వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేసిన ఛార్జీల్లో కొంత వారికే తిరిగి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) డిస్కమ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి కృష్ణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) విద్యుత్ వినియోగదారుల నుంచి ఎఫ్‌పిపిసిఎ పేరుతో నెలకు 40 పైసలు చొప్పున రూ.2,787 కోట్లు వసూలు చేసిన విషయం తెలిసిందే. ఎపిఎస్‌పిడిసిఎల్ రూ.1,106 .56 కోట్లు, ఎపిసిపిడిసిఎల్ రూ.614.86 కోట్లు, ఎపిఇపిడిసిఎల్ రూ.1,065.76 కోట్లు చొప్పున వసూలు చేశాయి. ఇందులో మిగులు ఉన్నా ఇపిడిసిఎల్ రూ.1,435.89 కోట్లు అదనంగా వసూలు చేసినట్లు నియంత్రణ మండలి తేల్చింది. ఎస్‌పిడిసిఎల్‌కు రూ.207.95 కోట్లు, సిపిడిసిఎల్‌కు రూ.304.39 కోట్లు వినియోగదారులు చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఇపిడిసిఎల్‌లో అదనంగా వసూలు చేసిన రూ.1,435.89 కోట్లను మూడు డిస్కంలకు ఇఆర్‌సి సర్దుబాటు చేసింది. దీంతో రూ.923.55 కోట్లు వినియోగదారులకు తిరిగి వెనక్కి చెల్లించాలని నిర్ణయించింది. ఈ ఏడాది నవంబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు 13 పైసలు చొప్పున మూడు డిస్కంలు వినియోగదారులకు వెనక్కి ఇవ్వాలని ఆదేశాలిచ్చింది.

అంగరంగ వైభవంగా

## తిరుమల బ్రహ్మోత్సవాలు

**శ్రీవారికి డ్రైఫ్రూట్ల మాలలతో స్నపన తిరుమంజనం**

**-వాహన సేవల్లో పాల్గొన్న లక్షలాది మంది భక్తులు**



తిరుమల,(మనసులోమాట)సెప్టెంబర్27: ఆపద మొక్కు ల వాడు, అనాథరక్షకుడు తిరుమల వేంకటేశ్వరస్వామి అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో కనుల పండువగా జరుగుతున్నాయి. స్వామివారిని ఒక్కోరోజు ఒక్కో రకంగా ఆ లంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. శనివారం శ్రీవారి ఆలయంలో డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగిఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంక రించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రా ణి, ధూపదీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు.పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారవేదపండితులు చ తుర్వేదపారాయణం ఆలపించారు. బ్ర హ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరు వీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివా రు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. ఉత్సవాల నా లుగో రోజు శనివారం రాత్రి శ్రీవారికి సర్వభూపాల వాహన సేవను ఎంతో కనులపం దువుగా నిర్వహించారు.శ్రీవారి వాహన సేవలను వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం శ్రీమలయప్ప స్వామి ఉభయదేవేరులతో కలిసి రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారువాహనం ముం దు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తూ మం గళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్కుమార్ సింఘాల్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బోర్డు సభ్యులు, సీవీ ఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వదేశీ 4జితో కనెక్టివిటీ విప్లవం

**మొదటి పేజీ తరువాయి**

మారుమూల గ్రామాలు సహా దేశా వ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జి సేవలను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. అంతకుముందు ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 1995 నుంచి దేశంలో టెక్నాలజీ, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని భావించానని అది ఇప్పుడు సాధ్యమైందన్నారు. ఒక బిలియన్ వినియోగదారులను కలిగిన సమాచార వ్యవస్థతో బిఎస్ఎన్ఎల్ దేశంలోనే శక్తిమంతమైన సంస్థగా మారిందన్నారు. ఈ సంస్థ నుంచి మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావాలన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా లక్ష 4జి సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను ప్రతిరోజూ అందించడం అభినందనీ-యమని పేర్కొన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జి టెక్నాలజీతో అనుసంధానించడం దేశ ప్రగతికి మరో ముందడుగు అవుతుందన్నారు. ప్రస్తుతం 2010లో 4జి, 2020లో 5జి టెక్నాలజీలు వచ్చాయని, 2030లో 6జి రాబోతుందన్నారు. ప్రతి పదేళ్లకు నూతన ఆవిష్క-రణలు తోడవుతున్నాయని తెలిపారు. మరోవైపు దేశంలో తయారైన కోవిడ్ వ్యాక్సిన్ వంద దేశాల ప్రజలను కాపాడిందన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని, దీనిని మన దేశ యువత అందిపుచ్చుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మొబైల్ ఫోన్‌తో 735 పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్ ఫోన్లను ప్రపంచ దేశాలు వినియోగిస్తున్నాయని చెప్పారు. ఎఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చాయన్నారు. వచ్చే ఏడాది జనవరికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖల సహా-ాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గతంలో ల్యాండ్‌లైన్ ఫోన్ కావాలంటే ఎమ్మెల్యే, ఎంపిలు సిఫార్సు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కొన్నేళ్ల కిందట సెల్‌ఫోన్‌లో మాట్లాడాలంటే ఖర్చుతో కూడుకున్న విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బన్సాల్, సి-డాట్ సిఇఒ ఆర్‌కె ఉపాధ్యాయ, డిజిఎం శేషాచలం తదితరులు పాల్గన్నారు.

# ఒడిశా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మొదటి పేజీ తరువాయి**

4జీ టవర్లు, అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, రైల్వే ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులు, విద్య, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులతో పాటు మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన బీఎస్ఎన్ఎల్ 4జీ మొబైల్ టవర్లను జాతికి అంకితం చేశా రుదేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ దాదాపు 97, 500 4జీ టవర్లు నిర్మించింది. 'డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఒడిశా రెట్టింపు వేగంతో అభివృద్ధి చెందుతుంది. చిప్ నుంచి షిప్ వర కు దేశం ప్రతి రంగంలోనూ స్వయం సమృద్ధి సాధించాలనేదే మా సంకల్పం. దశాబ్దాలుగా ఒడిశా కష్టాలు ఎదుర్కొన్నా.. ఈ దశాబ్దం రాష్ట్రాన్ని సంపన్న భవిష్యత్ వైపు నడిపిస్తుంది' అని పేర్కొన్నారు. బెర్హంపూర్‌ఉధ్నా (సూరత్) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

# ఉభయ సభలు నిరవధిక వాయిదా

**-%కూటమిలో లుకలుకలు వెల్లడి**

**మండలిలో సర్కారును నిలదీసిన వైసిపి**

**ప్రజాసమస్యలపై పిడిఎఫ్ ధ్వజం**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ఈ నెల 18న ప్రారంభమైన అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు శనివారం ముగిశాయి. ఉభయ సభలు నిరధికరగా వాయిదా పడ్డాయి. సమావేశాలను ఈ నెల 30 వరకు నిర్వహించాలని తొలుత అనుకున్నా 27వ తేదీకే ముగించారు. ఈ తడవ కూడా శాసనసభకు వైసిపి సభ్యులు హాజరు కాలేదు. తమ పక్ష నాయకుడు జగన్ మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వెలుపలి నుంచి తమ డిమాండ్‌ను కొనసాగించారు. ప్రతిపక్షం లేకపోవడంతో శాసనసభ కూటమి మూడు పార్టీల సభగా నడిచింది. శాసన మండలికి వైసిపి సభ్యులు హాజరై ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. పిడిఎఫ్ ప్రజా సమస్యలపైనా, ప్రభుత్వ వైఫల్యాలపైనా తన శక్తి మేరకు నిలదీసింది. ఈసారి శాసనసభలో కూటమి పార్టీల మధ్య అసంతృప్తులు, అసహనాలు వ్యక్తమయ్యాయి. టిడిపి సభ్యులే ఎక్కువగా తమ జిల్లాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రతిపక్షంలా వ్యవహరించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యుల ప్రశ్నలకు మంత్రులు ఇచ్చిన సమాధానాలపై సంతృప్తి చెందకుండా విమర్శల దాడి చేశారు. కొంత మంది మంత్రులను లక్ష్యంగా చేసుకుని ఎమ్మెల్యేలు గట్టిగా మాట్లాడటం కనిపించింది. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న కాలుష్య నియంత్రణ మండలిలో అవినీతిపై టిడిపి సభ్యుడు బండా ఉమా ఆరోపణలు చేశారు. వాటిపై పవన్ అసహనం వెలిబుచ్చారు. మంత్రులు నాదెండ్ల మనోహర్‌ను బుచ్చయ్య చౌదరి, కె.పార్థసారధిని దూళిపాళ్ల నరేంద్ర, కూన రవికుమార్, తెనాలి శ్రావణ్‌కుమార్ ఇరుకున పెట్టారు. ప్రతిపక్షం హాజరు కాకపోయినా తమ పార్టీ సభ్యులే మంత్రులను నిలదీస్తున్నారని మంత్రి నారా లోకేష్ మీడియాతో వ్యాఖ్యానించారు. కాగా ఏ పని కావాలన్నా, ఎవరిని నియమించుకోవాలన్నా మంత్రి లోకేష్ పర్మిషన్ తీసుకోవాలంటున్నారని బిజెపి సభ్యుడు విష్ణుకుమార్‌రాజు అన్నారు. సభ ఎనిమిది రోజులు జరగ్గా ఏడు రోజుల పాటు ఏడు అంశాలపై సిఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గత ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వ తీరును ఎండగట్టి తమ ప్రభుత్వ విధానాలను ఏకరవుపెట్టారు. శాసనమండలిలో వైసిపికి మెజార్టీ ఉండటంతో ఆ పార్టీ ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకోగలిందింది. పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాలల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తూ మూడు రోజులు సభను స్తంభింప చేశారు. మండలిలో జిఎస్‌టి సంస్కరణలపై తీర్మానం, పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాలలు ఏర్పాటును వ్యతిరేకించారు. దుకాణాలు, వ్యాపార సంస్థల్లో పనిగంటల పెంపు బిల్లును కూడా వైసిపి వ్యతిరేకించింది. మండలి చైర్మన్ మోషన్‌రాజును అవమానించారని, ప్రొటోకాల్ పాటించడం లేదని మండలిని స్తంభింపచేసింది. దీనిపై ప్రభుత్వం క్షమాపణ చెప్పింది. రాజకీయ కక్షలతో హత్యకు గురయిన తోట చంద్రయ్య కుమారునికి శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగం కల్పించే బిల్లును వైసిపి అడ్డుకోవడంతో పెండింగ్‌లో పెట్టారు. మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలకు చెందిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులకు పనిగంటలు పెంపుపై



ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిఆర్‌సి, డిఏ బకాయిలపై పలు మార్లు సభలో ప్రస్తావించారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకించారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ అన్ని పనులకు మంత్రి లోకేష్ చెబితేనే అవుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో నందమూరి బాలకృష్ణ శాసన సభలో చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి. టిడిపి, జనసేన మధ్య అంతర్గతంగా నెలకొన్న విబేధాలు బాలకృష్ణ వ్యాఖ్యలతో బహిర్గతం అయ్యాయి. దీనిపై ఎవ్వరూ మాట్లాడవద్దని కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలకు ఆ పార్టీ అధినేతలు అంతర్గత హెచ్చరికలు చేశా-ారు.

# 'ఐ లవ్ మహమ్మద్' హింసాత్మకం

**-మతగురువు తౌఖీర్ రజా అరెస్ట్...**

**-బరేలీ జిల్లాలో 48 గంటల పాటు ఇంటర్‌నెట్ సేవలు బంద్**

**-నన్ను మరిచిపోయావా మౌలానా అంటూ సీఎం యోగి వార్నింగ్**

లక్నో, సెప్టెంబర్ 27: ఉత్తర్‌ప్రదేశ్ 'ఐ లవ్ మహమ్మద్' నిరసనలతో అట్టుడుకుతోంది. చిన్నగా మొదలైన ఈ వివాదం చిలికి, చిలికి గాలి వానలా తయారయింది. కాన్పూర్‌లో ఓ చిన్న పోస్టర్‌తో మొదలై ప్రస్తుతం రాష్ట్రం తో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు కూడా వ్యాపించింది. బరేలీలో శుక్రవారం నాటి అల్లర్లకు కారణమని భావిస్తూ.. ఇత్తేహాద్ కౌన్సిల్‌కు చెందిన మతగు రువు మౌలానా తౌఖీర్ రజా ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తౌఖీర్ రజాతో పాటు మరో ఏడుగురిని కూడా పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. వీరికి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించిందని జిల్లా మేజిస్ట్రేట్ అవినాష్ సింగ్ తెలిపారుపోలీసులు అరెస్టు చేసిన వారిలో సర్ఫరాజ్, మనీఫు-ద్దీన్, అజీమ్ అహ్మద్, మొహమ్మద్ షరీఫ్, మొహమ్మద్ అమీర్, రెహాన్, మొహమ్మద్ సర్ఫరాజ్ ఉన్నారు. వీరి అరెస్ట్ తర్వా త తప్పుడు వార్తలు, అసత్య సమాచారం వ్యాప్తి చెందకుండా ఉండేందుకు బరేలీ జిల్లాలో 48 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి. లా అండ్ ఆర్డర్‌ను కాపాడేందుకు ఇంటర్నెట్‌పై నిషేధాజ్ఞలు తప్పనిస రి అని మేజిస్ట్రేట్ అవినాష్ సింగ్ తెలిపారు. ఐ లవ్ మహమ్మద్ అల్లర్లపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. రజాకు పలు హెచ్చరికలు జారీ చేశారు. ఇక దీనికి వ్యతిరేకంగా హిందూ వర్గాల వారు 'ఐ లవ్ మహా దేవ్' నినాదం ఇచ్చారు. పోలీసుల చర్యను ప్రతిపక్ష పార్టీలు తప్పుబడుతున్నాయి.

అసలేంటీ ఐ లవ్ మహమ్మద్ వివాదం?

మిలాద్ సమయంలో కాన్పూర్‌లో బారావఫాత్ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో కొంత మంది ముస్లిం యువకులు 'ఐ లవ్ మహమ్మద్' అని



రాసిన ప్లకార్డులను ప్రదర్శించారు. హిందూ సంఘాలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఐ లవ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా 'ఐ లవ్ మహాదేవ్' నినాదం ఇచ్చా యి. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి కొంత మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం మాత్రమే కాకుండా పలు పోస్టర్లను కూడా తొలగించారు.అక్కడితో ఆగకుండా ముస్లిం వర్గానికి చెందిన మౌలానా తౌఖీర్ రజా వంటి వారు పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపుచ్చారు. మౌలానా పిలుపుతో ముస్లిం వర్గం ప్రజలు శుక్రవారం బరేలీలోని కొత్వాలి మసీదులో ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున గుమిగూడి.. పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. నిరసనకారులను అదుపుచేసేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేయాల్సి వచ్చింది. కాన్పూర్‌లో పోలీసు చర్యను ఖండిస్తూ.. ఇత్తేహాద్ కౌన్సిల్ మతగురువు బరేలీలో నిరసనలకు పిలుపునివ్వగా.. ఈ పరిణామం చోటు చేసుకుంది. అక్కడ కూడా ప్లకార్డులు, బ్యానర్లతో పెద్ద ఎత్తున జనం గుమిగూడగా పోలీసులు లాఠీ చార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. నేనున్నానని మరిచావా మౌలానా?ఈ వివాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. వికసిత్ యూపీ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. హెచ్చరికలు జారీ చేరు. మతగురువు తౌకీర్ రజా ఖాన్‌ను హెచ్చరించారు. 'నిన్న రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నారో ఓ మౌలానా మర్చిపోయారు. అతడు కోరుకున్నప్పుడల్లా వ్యవస్థలను ఆపగలనని అనుకుంటున్నాడు. రోడ్స్ బ్లాక్, కర్ఫ్యూ ఉండదు. భవిష్యత్ తరాలు అల్లర్లు చేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకునేలా చర్యలు తీసుకుంటాం. 2017 నుంచి రాష్ట్రంలో కర్ఫ్యూను అనుమతించడం లేదు' అని పేర్కొన్నారు. ఐ లవ్ మహమ్మద్ నిరసనలకు పోటీగా పలువురు ఐ లవ్ మహదేవ్ పేరిట బ్యానర్లు ప్రదర్శిస్తున్నారు. యువత పెద్ద ఎత్తున ఐ లవ్ మహాదేవ్ అని పచ్చబొట్లు వేయించుకుంటున్నారు. అల్లర్లు ముందస్తు కుట్ర:డీఐజీమతగురువు అరెస్టును బరేలీ జిల్లా కలెక్టర్ అవినాష్ సింగ్, ఎస్పీ అనురాగ్ ఆర్య ధ్రువీకరించారు. డీఐజీ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. శుక్రవారం నాటి అల్లర్లపై ముందస్తుగా కుట్ర చేసి ప్రణాళిక రచించారని తెలిపారు. బరేలీలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉందని తెలిపారు. ఈ సెక్షన్ ప్రకారం సామూహికంగా గుమిగూడకూడదు. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పోలీసు చర్యలను తప్పుబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మొదలైన ఈ వివాదం ఉత్తరాఖండ్, కర్ణాటక రాష్ట్రాలకు కూడా పాకింది.

## ఐరోపాపై దాడిచేసే ఉద్దేశం లేదు..: రష్యా



ఐరోపా (మనసులోమాట) సెప్టెంబరు 27:లేదా, నాటో సభ్యదేశాలపై దాడి చేసే ఉద్దేశం తమకు లేదని రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ స్పష్టం చేశారు. తమ దేశమే ముప్పును ఎదుర్కొంటోందన్నారు. ఎవరైనా తమపై దురాక్రమణకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ ని ఉద్దేశించి ఆయన ఈమేరకు ప్రసంగించారు. నాటో దేశాల గగనతలంలోకి రష్యా డ్రోన్లు, యుద్ధవిమానాలు అక్రమంగా ప్రవేశిస్తున్నాయనే ఆరోపణల వేళ లావ్రోవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.రష్యా యుద్ధవిమానాలు తమ గగనతలాన్ని ఉల్లంఘించాయని నాటో కూటమి సభ్యదేశమైన ఎస్తోనియా ఇటీవల ఆరోపించింది. రష్యాకు చెందిన మూడు మిగ్-31 యుద్ధ విమానాలు తన పరిధిలోని గల్ఫ్ ఆఫ్ ఫిన్లాండ్ ప్రాంతంలోకి చొరబడి 12 నిమిషాలపాటు అక్కడే ఉన్నాయని ఆరోపించింది. మరోవైపు డెన్మార్క్ సైతం తమ రక్షణశాఖ స్థావరాల వద్ద డ్రోన్ల సంచారాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఇటీవల పోలాండ్ గగనతలంపై చక్కర్లు కొడుతున్న డ్రోన్లను నాటో యుద్ధవిమానాలు కూల్చివేశాయిగ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా? ఈ పొరబాటు చేయొద్దు..తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడ్డాయనే ఆరోపణలను మాస్కో ఖండించింది. అదేవిధంగా డ్రోన్లు సైతం పోలాండ్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించినవి కావని స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సిగ్నల్ జామింగ్ పరికరాల వల్ల అవి దారితప్పాయని పేర్కొంది. గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి సామర్థ్యంతో స్పందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి. అవసరమైతే ఆ దేశ యుద్ధవిమానాలను కూల్చేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అభిప్రాయపడ్డారు.

## ఐరాసలో పాక్ ప్రధానిని కడిగిపారేసి.. ఎవరీ పేటల్ గహ్లోత్..?

ఐరాస:అంతర్జాతీయ వేదికగా భారత్‌ను నిందించాలని చూసిన పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో సింధూజలాల ఒప్పందం నిలిపివేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ భారత్‌ను తప్పుబట్టాలని ప్రయత్నించారు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆయన ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు భారత దౌత్యవేత్త పేటల్ గహ్లోత్. అసంబద్ధ నాటకాలతో వాస్తవాలను ఏమార్చలేరంటూ ఆమె కడిగిపారేశారు. ఇంతకీ ఎవరీ పేటల్ గహ్లోత్ .?పేటల్ గహ్లోత్ మహారాష్ట్రకు చెందిన రాజ్‌పుత్ కుటుంబంలో పుట్టారు. ముంబయిలోని సెయింట్ జేవియర్ కాలేజీ నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత దిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీ ఫర్ విమెన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. 2015లో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ లో చేరి దౌత్యవేత్తగా తన కెరీర్‌ను ప్రారంభించారుగత పదేళ్లలో ఆమె వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. కేంద్ర విదేశాంగ శాఖకు చెందిన యూరోపియన్ వెస్ట్ డివిజన్‌లో అండర్ సెక్రటరీగా సేవలందించారు. పారిస్, శాన్‌ఫ్రాన్సిస్కోల్లోని భారత దౌత్య కార్యాలయాల్లో పనిచేశారు. అనంతరం ఐక్యరాజ్యసమితిలోని భారత మిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ప్రపంచ వేదికలపై భారత్ తరఫున స్పష్టమైన గళం వినిపిస్తూ సమర్థమైన ప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారు. గతంలోనూ పలుమార్లు దాయాది ఆరోపణలను ఆమె ఐరాసలో బలంగా తిప్పికొట్టారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలకు బదులివ్వడంతో ఈమె పేరు మరోసారి వార్తల్లో నిలిచింది.గిటారిస్ట్ కూడా.వృత్తిరీత్యా దౌత్య వ్యవహారాల్లో బిజీగా ఉండే పేటల్ గహ్లోత్‌కు సంగీతమంటే అమితమైన ఆసక్తి. ఖాళీ సమయాల్లో గిటార్ వాయిస్తూ పాటలు పాడుతుంటారు. వాటిని తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేస్తుంటారు. ఆమె పాడిన ఇటాలియన్ సాంగ్ 'బెల్లా సియావో'కు సోషల్ మీడియాలో మంచి గుర్తింపు లభించింది.



## రాజ్ కుంద్రా వద్ద రూ.150 కోట్ల విలువైన బిట్‌కాయిన్‌లు: ఛార్జ్‌షీట్‌లో ఈడీ

: బాలీవుడ్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రాన్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్నారు. బిట్‌కాయిన్‌కు సంబంధించిన మనీలాండరింగ్ వ్యవపరంలో తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. అందులో రాజ్‌కుంద్రా పేరును చేర్చింది. ఆయన వద్ద రూ.150 కోట్ల విలువైన 285 బిట్‌కాయిన్లు ఉన్నాయని పేర్కొంక్రిప్టో కుంభకోణం సూత్రధారి అమిత్ భరద్వాజ్ నుంచి కుంద్రా కు ఈ బిట్‌కాయిన్లు బదిలీ అయ్యాయని ఈడీ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఉద్దేశపూర్వకంగానే ఈ లావాదేవీలను, బిట్‌కాయిన్ వ్యాలెట్ అడ్రస్‌లను దాచిపెట్టారని ఆరోపించింది. ప్రస్తుతం అవి అతడి అధీనంలోనే ఉన్నాయని, వాటినుంచి లబ్ధి పొందుతున్నారని పేర్కొంది. ఆదాయ వనరుల వివరాలు దాచిపెట్టేందుకు భార్య శిల్పాశెట్టితో ఆర్థిక ఒప్పందం కుదుర్చుకున్నారని ఛార్జ్‌షీట్‌లో ప్రస్తావించిందిఇప్పటికే ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కొన్ని రోజుల క్రితం కుంద్రాను ముంబయి పోలీసులు విచారించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో శిల్పాశెట్టి దంపతులకు ముంబయి పోలీసులు లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు.



## ఐరాసలో పాక్ ప్రధాని సింధూ జలాల ప్రస్తావన..



పాకిస్థాన్,(మనసులోమాట) సెప్టెంబరు 27: నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని (భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై తాజాగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించారు. ఈసందర్భంగా భారత్ ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. షరీఫ్ వ్యాఖ్యలను భారత్ గట్టిగా తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది.ఐరాస జనరల్ అసెంబ్లీ 80వ సమావేశాల్లో షరీఫ్ మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో సింధూజలాల ఒప్పందం నిలిపివేయడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొందని ఆరోపించారు. ఇది చట్టవిరుద్ధమని, అంతర్జాతీయ చట్టం నిబంధనలను ఆ దేశం ఉల్లంఘించిందని విమర్శలు చేశారు. సింధూ జలాలపై పాక్ ప్రజలకు విడదీయరాని హక్కు ఉందని, దాన్ని కాపాడుకుంటామన్నారు. ఈసందర్భంగా ఒప్పందం ఉల్లంఘన యుద్ధ చర్యగా ఉందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గహ్లోత్ స్పందిస్తూ గట్టిగా బుద్ధి చెప్పారు. అంతర్జాతీయ వేదికపై పాక్ ప్రధాని అసంబద్ధమైన నాటకీయ వ్యాఖ్యలు చేశారన్నారు. వారి విదేశాంగ విధానంలోని కీలకమైన ఉగ్రవాదాన్ని కీర్తించిన విషయాన్ని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయిన ఆ దేశం అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదని, అయితే, వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవని స్పష్టంచేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకొన్నట్లు నటిస్తూనే.. దశాబ్దం పాటు ఒసామా బిన్‌లాడెన్‌కు ఆశ్రయం కల్పించిందనే విషయం మర్చిపోకూడదన్నారు. ఈసారి ఏకంగా ఆ దేశ ప్రధాని ఈ ద్వంద్వ ప్రమాణాలను కొనసాగించడంలో ఆశ్చర్యం లేదన్నారుఈసందర్భంగా ఉద్రిక్తతల నేపథ్యంలో యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకొన్న విషయాన్ని గహ్లోత్ గుర్తు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించవచ్చంటూ ఎద్దేవా చేశారు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలని గహ్లోత్ నొక్కి చెప్పారుఈసందర్భంగా ఇస్లామాబాద్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి.. భారత్ కోరుతున్న ఉగ్రవాదులను అప్పగించాలన్నారు. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదని, అలాంటివాటికి తలొగ్గదని స్పష్టంచేశారు. భారత్-పాక్ మధ్య ఉన్న సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇందులో మరొకరి జోక్యం అవసరం లేదని నొక్కి చెప్పారు.

## గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేస్తున్నారా?

### ఈ పొరబాటు చేయొద్దు..



(మనసులోమాట) సెప్టెంబరు 27:: విదేశాల నుంచి వచ్చినవారు అమెరికాలో శాశ్వత నివాసం పొందేందుకు గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటుంటారు. ఆ సమయంలో చేసే ఒక చిన్న పొరబాటు దరఖాస్తు తిరస్కరణకు దారితీయొచ్చని అగ్రరాజ్య వలస సేవల విభాగం తాజాగా హెచ్చరిక చేసింది.అమెరికాలో శాశ్వత నివాసానికి ఉద్దేశించిన గ్రీన్‌కార్డు కోసం ఐ-485 దరఖాస్తును పూర్తిచేయాల్సి ఉంటుంది. అయితే అందులోని పార్ట్-9లో అడిగిన ప్రశ్నలకు చాలామంది సమాధానాలు ఇవ్వడం లేదని వలసల విభాగం వెల్లడించింది. దానివల్ల దరఖాస్తు తిరస్కరణకు గురికావొచ్చని లేదా ఆ ప్రక్రియ ఆలస్యం కావొచ్చని హెచ్చరించింది. ఇమిగ్రేషన్ చట్టాల ప్రకారం అమెరికా ఏటా.. 2,26,000 ఫ్యామిలీ ప్రిఫరెన్స్, 1,40,000 ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డు లను జారీ చేసేందుకు వీలుంటుందిగ్రీన్‌కార్డు పొందే ప్రక్రియలో ఐ-485 దరఖాస్తుకు ఆమోదం లభించడం అత్యంత కీలకమైనదిగా భావిస్తారు. ఒక కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ సమయంలో వారంతా యూఎస్‌లోనే ఉండాల్సి ఉంటుంది. అలాగే చట్టపరంగా అమెరికాకు వచ్చామని నిరూపించే పత్రాలు, జనన ధ్రువీకరణపత్రం, వైద్య పరీక్షల రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది.అక్టోబర్ 20 నుంచి గ్రీన్‌కార్డు టెస్టింగ్‌లో మార్పులు.టంప్ అమెరికా ప్రభుత్వం తాజాగా నోటిఫై చేసింది. కొన్ని అదనపు అంశాలను పరిగణనలోకి తీసుకోనుంది. "అమెరికా విలువలను దానిని నిర్ధరించేందుకే ఈ మార్పులు" అని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి వెల్లడించారు. యూఎస్ చరిత్ర, ప్రభుత్వం గురించి దరఖాస్తుదారుడి అవగాహనను పరీక్షిస్తారు. సరైన నైతిక ప్రవర్తన కలిగిఉన్నారా..? అని టెస్ట్ చేయనున్నారు. మొత్తం 20 ప్రశ్నల్లో 12 వాటికి సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## చొరబాటుకు సిద్ధంగా.. సరిహద్దుల్లో ఉగ్రవాదులు: బీఎస్‌ఎఫ్ ఐజీ



శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లో అంతర్జాతీయ సరిహద్దు ను దాటుకొని దేశంలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు చేసే ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. అయినప్పటికీ దేశానికి ఉగ్రముప్పు పొంచి ఉంటుంది.

తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్ల వద్ద ఉగ్రవాదులు కాపు కాస్తున్నాయని బీఎస్‌ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందిందన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారుశీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముతాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటారని బీఎస్‌ఎఫ్ ఐజీ అశోక్‌యాదవ్ తెలిపారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్‌ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామన్నారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని.. అయితే, వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్మూకశ్మీర్‌లో బీఎస్‌ఎఫ్, సైన్యం ) అలర్ట్‌గా ఉందన్నారు.జమ్మూకశ్మీర్‌లో ఇటీవల కొన్నేళ్లలో ఉగ్రవాదుల చొరబాటు ఘటనలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. అడపాదడపా పర్వత ప్రాంతాలు, అడవుల గుండా ముష్కరులు సరిహద్దును దాటేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. వారిని బీఎస్‌ఎఫ్ దళాలు ఎప్పటికప్పుడు అడ్డుకుంటూనే ఉన్నాయి.

## ఉగ్రవాదంపై సహనం చూపొద్దు

### -ప్రపంచ దేశాలకు జైశంకర్ సూచన-ఐరాసలో సంస్కరణలకు పిలుపు



న్యూయార్క్: ఉగ్రవాదంపై ప్రపంచం ఏ మాత్రం సహనం చూపకూడదని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. గురువారం న్యూయార్క్‌లో జరిగిన బీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రసంగించారు. ఉగ్రవాదుల మధ్య విస్తృత నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకునేవారే అంతర్జాతీయ సమాజానికి పెద్ద సేవ చేస్తారని జైశంకర్ వివరించారు. ఆర్థిక అస్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం వంటి సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటోందని, ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థలు సంక్షోభాలను పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. ఐరాసలో సంస్కరణల అవసరం ఎప్పుడూ లేనంతగా ఉందని, ప్రపంచ పాలనను మరింత నిర్మాణాత్మకంగా, జవాబుదారీగా మార్చాలని పిలుపునిచ్చారు. బి20 సభ్య దేశాలకు ప్రపంచ స్థిరత్వాన్ని బలోపేతం చేసే బాధ్యత ఉందని, చర్చల ద్వారా ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలని సూచించారు. అంతర్జాతీయ శాంతి, ప్రపంచ అభివృద్ధి మధ్య సంబంధం ఉందని, అయితే ఇటీవలి కాలంలో రెండూ ఏకకాలంలో క్షీణించాయని, ఫలితంగా ముఖ్యంగా దక్షిణార్ధగోళ దేశాలకు నష్టం జరిగిందని ఆయన తెలిపారు. ఉక్రెయిన్, గాజా యుద్ధాలు ప్రపంచ ఇంధనం, ఆహారం, ఎరువుల భద్రతను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. వాటి సరఫరా, లాజిస్టిక్స్‌ల రూపంలో దేశాలపై ఒత్తిడి పెరిగిందని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదుప్రపంచ దేశాలకు అంతర్జాతీయ శ్రామికశక్తి అవసరం ఉందని.. దాని నుంచి అవి తప్పించుకోలేవని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు

## అవును మా పాలనలో ఆర్మీ జోక్యం ఉంది

### బహిరంగంగా అంగీకరించిన పాక్ రక్షణమంత్రి



పాకిస్థాన్(మనసులోమాట) సెప్టెంబరు 27:పేరుకే ప్రజా ప్రభుత్వం కానీ.. పరిపాలన అంతా ఆర్మీ కనుసన్నల్లోనే కొనసాగుతుందన్నది తెలిసిందే. ఇప్పుడు అదే విషయాన్ని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా వెల్లడించారు. తమ దేశంలో హైబ్రిడ్ మోడల్ పాలన ఉందని అంగీకరించారు. ఆర్మీ, పౌర ప్రభుత్వం కలిసి పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'పాకిస్థాన్ లో మీకు వింత వ్యవస్థ ఉంది. దీనిని మీరు హైబ్రిడ్ మోడల్ అంటున్నారు. చాలా దేశాల్లో రక్షణమంత్రికి దేశ రక్షణపరమైన వివరాలను ఆర్మీ చీఫ్ వెల్లడిస్తారు. కానీ మీ దేశంలో అందుకు భిన్నంగా ఉంది. ఆసిమ్ మునీర్ మీకంటే శక్తివంతమైన వ్యక్తి కదా" అని జర్నలిస్టు ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలను మంత్రి తోసిపుచ్చారు. "అలాంటిది ఏమీ లేదు. నేను ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రతినిధిని" అని సమాధానం ఇచ్చారు. అదే అమెరికాలో రక్షణశాఖ బాధ్యతలు చూస్తోన్న పీట్ హెగ్సెత్ కు ఆ దేశ జనరళ్లను విధుల నుంచి తొలగించే అధికారం ఉంది. కానీ పాకిస్థాన్‌లో అది సాధ్యమవుతుందా అని అడగ్గా.. "అక్కడ పాలనా విధానానికి, మాకు తేడా ఉంది" అని హైబ్రిడ్ మోడల్‌ను ఖవాజా సమర్థించుకున్నారు. అంతర్జాతీయ వేదికలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కంటే ఆసిమ్ మునీర్ ఎక్కువగా కనిపిస్తుంటారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పలుమార్లు భేటీ అయిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అలాంటి ఆయన రాజకీయాలు, అత్యున్నత స్థానాలపై పదవీకాంక్ష లేదని ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. దేశసేవ కోసమే భగవంతుడు తనను పుట్టించాడని.. ప్రజలను కాపాడటం తప్ప తనకు మరో ఆలోచన లేదని ప్రచారం చేసుకుంటున్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్‌అలీ జర్దారీని బలవంతంగా గద్దెదించి ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ కథనాలు వ్యాప్తిలో ఉన్నాయి.

### బ్రిటన్‌లో ఉద్యోగం చేయాలంటే

## గుర్తింపు కార్డు తప్పనిసరి

లండన్,(మనసులోమాట) సెప్టెంబరు 27: బ్రిటన్‌లో ఉద్యోగం పొందాలంటే దేశ పౌరులు, శాశ్వత నివాసితులందరూ తప్పనిసరిగా డిజిటల్ గుర్తింపు కార్డులను సమర్పించాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ చర్య అనధికారిక వలసలను అడ్డుకోవడంతో పాటు పన్ను పరిధిలోకి రాని ఆర్థిక కార్యకలాపాలు కూడా తగ్గిస్తుందని వెల్లడించింది. "ఇది ఆరోగ్య, శిశు సంరక్షణ, సంక్షేమ పథకాలతో పాటు ఇతర సేవలను ప్రజలకు మరింత సులభతరం చేయనుంది. దేశంలో చట్టవిరుద్ధంగా పనిచేయడం కష్టతరం చేయడంతో పాటు సరిహద్దు మరింత సురక్షితంగా చేస్తుంది. దీంతో సాధారణ పౌరులకు అనేక లాభాలున్నాయి. కీలక సేవలను త్వరగా వినియోగించుకునేలా ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడనున్నాయి" అని ప్రధాని కీర్ స్టార్మర్ వెల్లడించారు. ఈ అంశంపై బ్రిటన్‌లో ఎన్నో ఏళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఇటీవలే వలసలకు వ్యతిరేకంగా లక్షమందికి పైగా లండన్ వీధుల్లో ఆందోళనలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం

## చరిత్ర పుటల్లోకి మిగ్-21

చండీగఢ్: ఆరు దశాబ్దాలకుపైగా భారత గగనతలాన్ని శాసించిన దిగ్గజ యుద్ధవిమానం మిగ్-21 చరిత్రపుటల్లో కలిసిపోయింది. వైమానిక దళానికి అలుపెరగని సేవలు అందించిన ఈ లోహవిహంగం శాశ్వత విశ్రాంతి తీసుకోనుంది. శుక్రవారం ఇక్కడ జరిగిన వేడుకలో ఈ ఫైటర్ జెట్‌లను లాంఛనంగా వాయుసేన నుంచి ఉపసంహరించారు. ఈ యుద్ధవిమానం భారత్‌కు గర్వకారణమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశానికి దీనితో బలమైన అనుబంధం ఉందన్నారు. రష్యా నుంచి కొనుగోలు చేసిన మిగ్-21.. భారత తొలి సూపర్‌సోనిక్ యుద్ధవిమానం. కాలం చెల్లడంతో వాటికి వీడ్కోలు పలకాలని వైమానిక దళం నిర్ణయించింది. వాటి స్థానాన్ని.. దేశీయ తేజస్ యుద్ధ విమానాలతో భర్తీ చేస్తోంది. 1963లో తొలి మిగ్-21 స్క్వాడ్రన్ ఏర్పాటైన చండీగఢ్‌లోనే తాజాగా వీటికి వీడ్కోలు పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో అద్భుత వైమానిక విన్యాసాలు జరిగాయి. తొలుత వాయుసేనకు చెందిన 'ఆకాశ్ గంగ' బృందం 8వేల అడుగుల ఎత్తు నుంచి అబ్బురపరిచేలా స్కై డైవింగ్ చేసింది. అనంతరం సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం విన్యాసాలు వీక్షకులను ఊపిరిబిగబట్టేలా చేశాయి. చివరిగా 23వ స్క్వాడ్రన్‌కు చెందిన ఆరు మిగ్-21 యుద్ధవిమానాలు గగనవిహారం చేశాయి. 'బాదల్ 3' సంకేతనామంతో వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ స్వయంగా ఒక యుద్ధవిమానాన్ని నడిపారు. మహిళా పైలట్ ప్రియా శర్మ కూడా ఈ విన్యాసాల్లో పాల్గొన్నారు. దీంతో మిగ్-21ను చివరిసారిగా నడిపిన మహిళా పైలట్‌గా ఆమె గుర్తింపు పొందారు. అనంతరం జల ఫిరంగులతో మిగ్-21లకు వందన సమర్పణ జరిగింది. లాంఛనంగా ఆరు జెట్‌లను 'స్విచ్ఛాఫ్' చేశారు.

## నేనేం వారాంతపు రాజకీయ నాయకుడిని కాదు



### విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

తమిళనాడు (మనసులోమాట) సెప్టెంబరు 27:అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్‌ప్రతి శనివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ విజయ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. రాజకీయ నాయకుడిగా తన కార్యక్రమాలను వారంలో ఒక రోజుకు మాత్రమే పరిమితం చేయడానికి తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదన్నారు. "నేను శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదు. ఆదివారాల్లో కూడా నేను ప్రయాణిస్తూనే ఉంటాను. అంతెందుకు ఈ రోజు ఏ రోజు అనేది కూడా నాకు తెలియదు" అని ఉదయనిధి పేర్కొన్నారుతమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై సైతం విజయ్ ప్రచారశైలిని తప్పుబట్టారు. విజయ్ తెర వెనక నిలబడి మాట్లాడుతున్నారని.. ముందుగా ఆయన బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకుడంటే వారాంతాల్లో మాత్రమే కాకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా విజయ్ కేవలం శని, ఆదివారాల్లోనే ప్రజలకు అందుబాటులోకి వస్తారన్నారు. తాము ఏడాది పొడవునా ప్రజల్లోనే ఉంటామన్నారు. కాబట్టి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. టీవీకే నిజమైన రాజకీయ పార్టీగా ఉండాలనుకుంటే ఆ పార్టీ అధినేత, ఇతర నేతలు తమ వైఖరిని మార్చుకోక తప్పదన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకే శనివారాల్లో ప్రచారాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తమిళగ వెట్రి కళగం పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలో విజయ్ అధికార డీఎంకేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భాజపా పైనా విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL




# బీసీ ఉద్యమానికి కారణాలెన్నో!

ఎన్నో పోరాటాలు, మరెంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా 2014లో ఏర్ప డింది. భౌగోళికంగా పీఠభూమి ప్రదేశమైన ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపద, కృష్ణ, గోదావరి, సరస్వతి మొదలైన జీవనదులతో ప్రకృతి సిద్ధ ప్రత్యేకత సంతరించుకున్న ప్రాంతమిది. ప్రపంచలోనే ఎక్కడా లేనటువంటి గొప్పనైన మన సం స్కృతి లో భాగమైన ప్రకృతి పూల పండు గ బతుకమ్మను ఇక్కడి ఆడపడుచులు ఘనంగా ఆడతారు, ఆరాధిస్తారు.కాకతీయు లు, శాతవాహనులు, గోల్కొండ నవాబు లు పరిపాలించిన ఘనమైన చరిత్ర ఉన్నటువంటి ప్రదేశమిది. దేశంలోనే తెలంగా ణకు ఒక విశిష్ట లక్షణం ఉంది. విభిన్న మతాలు, కులాలు, భాషలు, నాగరిక - ప్రాచీన, పట్టణ,- గ్రామీణ, అటవీ ప్రాంతాలతో కూడుకున్న భూభాగం. తెలంగాణ లో జనాభా ప్రకారం చూస్తే బీసీలే అత్యధి కం. నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటం, కమ్యూ నిస్టు-కాంగ్రెస్ కొట్లాట, నక్సలైట్-పోలీస్ కాల్పులు, ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం తొలి, మలి దశల్లోనూ బీసీలు అనేక మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారుఇందు లో చదువుకున్న బీసీ విద్యార్థి, యువకిశోరాలే ఎక్కువగా ఉన్నారు. ఎన్నో ఆశలతో, ఆశయాలతో అమాయకంగా అగ్ర కుల నాయకులను నమ్ముకొని వారి వెనకాల అనుచరులుగా అన్ని పార్టీల్లో పని చేస్తున్నారు. ఏమి ఆశించకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తూ తమకున్న ఆస్తిని అమ్ముకొని లేదా పోగొట్టుకొని, కేసుల పాలై, కొద్దో గొప్పో తమకున్న అనుభవాన్ని ఆయా పార్టీలకు జోడిస్తూ వారిని అంద ల మెక్కించి, తమకు ఏదో చేస్తారని భంగపడ్డ వారే బీసీలు. అగ్ర కులాల పార్టీల వంచనకు, నాయకుల ద్రోహానికి బలైన వారే వెను కబడిన కులాల వారు. అన్ని పార్టీలకు ఊడిగంహైదరాబాద్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశాలాంధ్రలో ప్రజారాజ్యమని నినాదమిచ్చిన కమ్యూని స్టులను నమ్ముకుంటూ వచ్చారు బీసీలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అన్ని రకాల పార్టీలను నమ్ముకొని పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని బలపరచి తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదానికి బ్రహ్మరథం పట్టింది కూడా బీసీలే అన్న సంగతి మరువద్దుకానీ ఆ పార్టీ కమ్మ కులంతో పాటు కోస్తాంధ్ర అగ్ర కులాల ప్రయోజనాల కోసం ఏర్పడిన పార్టీ అని తర్వాత అర్థం చేసుకున్నారు. ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు తీసుకున్న తెలివి తక్కువ నిర్ణయాలతో దిక్కులేని పరిస్థితు ల్లో కాంగ్రెస్‌నే గెలిపించాల్సి వచ్చింది. ఉమ్మడి ఏపీకి మూడోసారి ముఖ్యమంత్రి అయిన రా మారావును వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు అధికారంలో కి వచ్చిన త ర్వాత తెలంగాణలో దోపిడి మరింత ఎక్కువైంది1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందు జరిగిన పెద్ద మ నుషుల ఒప్పందాన్ని రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత ఒ ప్పందం ప్రకారం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పూర్తిగా అన్యాయం చేస్తున్నారని బీసీలు ఆనాడే గ్రహించారు. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు మాత్రమే శాశ్వత పరిష్కారమని భావించి మేధావుల ఆలోచనల ప్రకారం బీసీ విద్యార్థులు ఉద్యమించారు. తెలంగాణ ఉద్యమంలో బీసీ బిడ్డ శ్రీకాంత్ చారి మొదలు వేలాది మంది విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఆత్మ బలి దానాలు చేసుకున్నారుఅడుగడుగునా అన్యాయఅయితే ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసిన అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని, ఆ పార్టీ నాయకుడిని నమ్మి ఓట్లేసి గెలిపించుకున్నాం. మొదటి సారి అధికారాన్ని చేపట్టిన కేసీఆర్ ఒక సంవత్సర కాలం పాటు ఉద్యమంలో వ్యక్తం చేయబడిన అంశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని, పథకాలు ప్రవేశపెట్టి పాలన కొనసాగించారు. కానీ తర్వాత మెల్లిగా ఉ ద్యమ లక్ష్యాలకు దూరంగా జరుగుతున్న సమయంలో కొంతమంది బీసీ మేధావులు దాన్ని గుర్తించినప్పటికీ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రమని భావించి మిన్నకుండిపోయారుఅయినా బలమైన ప్రత్యామ్నా యం లేకపోవడం, అప్పుడే బీసీ నాయకుడైన ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి ఏర్పాటు చేసినప్పటికీ అప్పటికీ అసమర్థ నాయకత్వమే రాజ్యమేలు తుంది. దీంతో 2019లో రాష్ట్రానికి రెండోసారి ఎన్నికలు జరిగినప్పుడు కూడా అప్పటి టీఆర్ఎస్‌ను ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించి అధికారం కట్టబెట్టారు. అయితే రెండోసారి అధికారంలోకి వ చ్చిన తర్వాత టీఆర్ఎస్ నాయకత్వం తన నిజ స్వరూపాన్ని బయటపెట్టడం ఆరంభించింది.తెలంగాణ సంపదను వే రే రాష్ట్రాలకివ్వడం మొదలు పె ట్టింది. ఇది గుర్తించిన బీసీ మే ధావులు టీఆర్ఎస్ వల్ల బీసీలకు పూర్తిగా అన్యాయమే జరు గుతుందని భావించారు. ఇకపై బీసీలంతా ఐక్యంగా సామాజిక న్యాయం కోసం పనిచేయడమే సరైనదని నిర్ణయించుకున్నారు. 2024 ఎన్నికలకు ముందు సామాజిక న్యాయంలో భాగమైన బీసీ వాదాన్ని బ లంగా ముందుకు తీసుకొస్తేనే బీసీలకు రా జ్యాధికారంలో వాటా దక్కుతుందని మే ధావులు గుర్తించారుఈ నేపథ్యంలో బీసీ సంఘాలు ఉ ద్యమ నాయకుడు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం వద్దకు వెళ్లి 'తెంగాణ జన సమితి తరపున బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించండి' అని విజ్ఞప్తి చేశాయి. కానీ బీసీ సంఘాల మాటను కోదండరాం పెడ చెవిన పెట్టడంతో ఆ తర్వాత తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ (టీడీఎఫ్) ఏర్పా టు చేసిన సుదమల్ల వెంకటస్వామిని కలిశారు. ఆయన నాయకత్వంలో పది చిన్న పార్టీల కూటమి కలిసి సుందరయ్య విజ్ఞా న కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందిఈ సందర్భంగా బీసీ వ్యక్తినే మఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పని చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో సీపీఐ ఆఫీసులో సామాజిక తెలంగాణ ఫ్రంట్ (ఎస్‌టీఎఫ్), బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో మరొక సమావేశం నిర్వహించిన బీసీ మేధావులు అంతా కలిసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీసీ వ్యక్తినే ముఖ్యమంత్రిగా చేయాలని తీర్మానం చేసుకున్నారు.బీసీల పట్ల నిర్లక్ష్యఅప్పటికే రాష్ట్రంలో నియంతృత్వ పాల న కొనసాగిస్తున్నారని పేరు తెచ్చుకున్న కేసీఆర్‌ను గద్దె దింపడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో 'కేసీఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ' అనే పుస్తకం అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. బీసీల ఆవశ్యకతను గుర్తించిన రేవంత్ రెడ్డి దీనిని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా ఎన్నికల ప్ర చారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిందిఇదంతా గమనించిన బీజేపీ కూడా తా ము అధికారంలోకి వస్తే బీసీనీ ముఖ్యమంత్రి చేస్తామని వాగ్దానం చేసింది. 2024 ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలంగా ఉపయోగించుకున్న కాంగ్రెస్, బీజేపీ చాలా లాభపడ్డాయి. మరోవైపు బీఆర్ఎస్ (పాత టీఆర్ఎస్) మాత్రం ప్రజల్ని, ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా ఇష్టారీతిన పాలన కొనసాగించి, పార్టీలోని ఎమ్మెల్యేలపై వ్యతిరేకతను గుర్తించడంలోనూ విఫ లమై బొక్కబోర్లా పడిందిఅలా బీసీలను నిర్లక్ష్యం చేసినందుకు తగిన మూల్యం చె ల్లించుకుంది. కాంగ్రెస్ పార్టీ కూడా కొంతమంది బీసీ నాయకులకు టికెట్లివ్వకుండా చివరి వరకు నాన్చి, ఇచ్చిన చోట రెబల్స్ చేత నామినేషన్లు వేయించి బీసీల ను ఓ డించడం గమనించాల్సిన అంశం. అందుకే బొటాబొటి సీట్లతో కాంగ్రెస్ అధికారాన్ని హస్తగతం చేసుకుందిఅధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ బీసీలకు42 శాతం రిజర్వేషన్లు అంటూ అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పటికీ గవర్నర్ వద్దే ఫైల్ ఆగిపోవడం చూస్తే అది కేవలం హడావిడి అని బీసీలకు అర్థమయ్యింది. దీంతో నిజమైన బీసీ రాజ్యాధికార ఉద్యమం ఇప్పుడే మొదలైందన్న సంగతి గుర్తుంచుకోవాల్సిన అవస రం చాలానే ఉందిటాలు, మరెంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా 2014లో ఏర్ప డింది. భౌగోళికంగా పీఠభూమి ప్రదేశమైన ఈ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపద, కృష్ణ, గోదావరి, సరస్వతి మొదలైన జీవనదులతో ప్రకృతి సిద్ధ ప్రత్యేకత సంతరించుకున్న ప్రాంతమిది. ప్రపంచలోనే ఎక్కడా లేనటువంటి గొప్పనైన మన సం స్కృతి లో భాగమైన ప్రకృతి పూల పండు గ బతుకమ్మను ఇక్కడి ఆడపడుచులు ఘనంగా ఆడతారు, ఆరాధిస్తాకాకతీయు లు, శాతవాహనులు, గోల్కొండ నవాబు లు పరిపాలించిన ఘనమైన చరిత్ర ఉన్నటువంటి ప్రదేశమిది. దేశంలోనే తెలంగా ణకు ఒక విశిష్ట లక్షణం ఉంది. విభిన్న మతాలు, కులాలు, భాషలు, నాగరిక - ప్రాచీన, పట్టణ,- గ్రామీణ, అటవీ ప్రాంతాలతో కూడుకున్న భూభాగం. తెలంగాణ లో జనాభా ప్రకారం చూస్తే బీసీలే అత్యధి కం. నిజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటం, కమ్యూ నిస్టు-కాంగ్రెస్ కొట్లాట, నక్సలైట్-పోలీస్ కాల్పులు, ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం తొలి, మలి దశల్లోనూ బీసీలు అనేక మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు.ఇందు లో చదువుకున్న బీసీ విద్యార్థి, యువకిశోరాలే ఎక్కువగా ఉన్నారు. ఎన్నో ఆశలతో, ఆశయాలతో అమాయకంగా అగ్ర కుల నాయకులను నమ్ముకొని వారి వెనకాల అనుచరులుగా అన్ని పార్టీల్లో పని చేస్తున్నారు.

## దసరా ప్రత్యేకం

# మహాచండీ దేవి అలంకారంలో కనకదుర్గమ్మ.

. దేవీ శరన్నవరాత్రుల్లో ఐదో రోజు ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 6వ రోజైనఆశ్వయుజ శుద్ధ పంచమి నాడు ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ మహా చండీ దేవిగా దర్శనమిస్తుంది. ఈ ఏడాది కూడా శరన్నవరాత్రుల్లో చండీ దేవి అలంకరణ ప్రత్యేకం కానుంది.:జగజ్జననీ అయిన దుర్గామాత ఈ రోజున ఒక మెరుపు మెరిస్తే ఎంత వెలుగుగా ఉంటుందో అంతటి తేజోమయమైన రూపంతో.. సింహం భుజములపై భీషణంగా కూర్చొని తన ఎనిమిది చేతుల యందు వివిధ రకాల ఆయుధాలను దరించి, రాక్షస సంహారం గావించి లోక కళ్యాణం జరిపించిన దివ్యమైన రూపంతో భక్తులను బంగారు రంగు చీరలో సాక్షాత్కరిస్తుంది. ఈ రోజున చండీ పారాయణం, చండీ యాగం చేస్తారు. చండీ దేవిగా దర్శనమిచ్చే జగన్మాత కనకదుర్గమ్మకు ఈ రోజున నైవేద్యంగా తెల్ల నువ్వులు కలిపిన బెల్లం పొంగలి, వడలు నివేదిస్తారుశరన్నవరాత్రుల్లో ఐదోరోజు అమ్మవారిని మంగళచండీదేవిగా అలంకరిస్తారు. ఈ మంగళ చండీ ఎవరు అనంటే? దేవీభాగవతం లోని తొమ్మిదో స్కంధంలో నారాయణఋషి, నారదుడితో ఇలాచెప్తాడు. "ఓ నారదా మంగళం అంటే శుభప్రదమైనది, చండీ అంటే ప్రతాపవంతమైనదని, మంగళచండీ అంటే శుభప్రదమైన ప్రతాపమూర్తి అని అర్థంసర్వకార్యాల్లో మనకి మంగళాన్ని చేకూర్చేది కాబట్టే ఈమె మంగళచండిక అయ్యింది. పూర్వం ఈ చండీదేవి, మనువంశానికి చెందిన మంగళుడు అనేరాజుచేత మొదటిసారిగా పూజించబడినందున ఈమె మంగళ చండీ అని ప్రసిద్ధిపొందిందిమంగళోమన్యువంశశ్చ సప్తద్వీపధరాధిపతిః తస్యపూజ్యాం భీష్టదేవీ తేనమంగళ చండికాఎం మూర్తిభేదేన సాదుర్గా మూలప్రకృతిరీశ్వరీఎ





కృపారూపాయితి ప్రత్యక్షా యోషితా మిష్టదేవతాఎం ప్రథమేపూజితాసాచ శంకరేణ పరాత్పరా || తిపురస్యవధేఘోరే విష్ణునాప్రేరితేన చ ఎఅటువంటి ఈ చండీదేవి ఎవరోకాదు సాక్షాత్తు మూలప్రకృతి దుర్గాదేవి అపరస్వరూపమే, స్త్రీలందరికీ ఆరాధ్యనీయురాలైన ఈ దేవిని విష్ణుమూర్తి ప్రేరణవల్ల మొదటిసారి ఆ పరమేశ్వరుడు త్రిపురాసుర సంహార సమయంలో ప్రార్థించి ఆ తల్లి అనుగ్రహంతో త్రిపురాసురుణ్ణి యుద్ధంలో సంహరించి, త్రిపురాంతకుడయ్యాడు'. ఇలా తన భక్తులందరికీ మంగళాన్ని ప్రసాదించే తల్లి ఈ మంగళచండికఆమెని పూజిస్తే సకలశుభాలు జరుగుతాయని" నారాయణముని చెప్తాడు. ఇలా మంగళాన్ని సౌభాగ్యాన్ని ప్రసాదించే దుర్గాదేవి అపర అవతారమైన మంగళ చండీదేవిని దసరాఉత్సవాల్లో దర్శించి ఆ తల్లిని "సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధకే" అని భక్తిగా ప్రార్థించి, ఆ దేవి దివ్య స్వరూపాన్ని ఈవిధంగా ధ్యానించండి.

# ఓ చెలియా నా ప్రియ సఖియా!

ఓ చెలియా.. నా ప్రియ సఖియా.. చెయ్ జారెను నా మనసే ఏ చోట అది జారినదో ఆ జాడే మరిచితినే నీ అందెలలో చిక్కుకుంది నీ పదముల చేరితినే ప్రేమంటే ఎన్ని అగచాట్లో మన కలయిక తెలిపినదే నా గుండెలలో ప్రేమ పరవశమై ఇరు కన్నులు సోలెనులే' వాలెంటైన్స్ డే వీక్ సందర్భంగా..ఈ పాట ప్రేమికుడు సినిమాలోనిది.. ఇప్పటికీ పాటలోని మాధుర్యం ఏ మాత్రం తగ్గలేదు. నిజానికి ప్రేమకు వయసుతో పనిలేదు ఎవరికైనా కలుగుతుంది. ప్రకృతిలోని ప్రతి జీవి దీన్ని అనుభూతి చెందుతుంది. అలాగని ఈ ప్రేమనేది కల్పించుకుని పుట్టేది కాదు. పువ్వు వికసించేంత సహజంగా.. ప్రకృతి పులకించేంత సహజంగా జరగాల్సిన ప్రక్రియ.ప్రేమ అనేది మనిషికి దక్కిన ఒక అద్భుత వరం. ఇష్టపడ్డ ఇద్దరు వ్యక్తుల మధ్య అనిర్వచనీయమైన బాంధవ్యాన్ని కలిగించేది ప్రేమ. దీనికి ముసలితనం లేదు. మరణం లేదు. ఇది ఎప్పుడూ నిత్య నూతనం. అందుకే దీన్ని అజరం..అమరం అనేది. ప్రేమికులకు ఫిబ్రవరి రెండో వారం.. ప్రత్యేకమైనది. ఎందుకంటే ప్రతిరోజు ఒక్కో ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. వాలెంటైన్ వీక్‌లో ప్రతిరోజుకు ఉన్న విశేషాలేంటో తెలుసుకుందాం..

**రోజ్ డే:** వాలెంటైన్ వీక్ అనేది రోజ్ డేతో స్టార్ట్ అవుతుంది. రోజ్ డేను ఫిబ్రవరి ఏడున జరుపుకుంటారు. ఈ రోజును ప్రేమ జంటలు ఒకరికొకరు గులాబీ పువ్వులను లేదా పూల బొకేలను ఇచ్చుకుంటారు. ఇలా పువ్వుల ద్వారా ప్రేమను వ్యక్తపరచడానికి ఒక అర్థం ంది. గులాబీల తాజాదనం, సువాసన అనేది ప్రేమికుల మధ్య మాధుర్యాన్ని తీసుకువస్తుందని ప్రేమికుల నమ్మకం.

ప్రపోజ్ డే: ప్రపోజ్ డేను ఫిబ్రవరి ఎనిమిది అంటే ఇవాళే సెలబ్రేట్ చేసుకుంటారు. లవర్స్ తమ ప్రేమను వ్యక్తపరిచే రోజు ఇది. ఈ రోజున అందమైన గిఫ్ట్‌తో తమలోని ప్రేమను వ్యక్తపరచుకుంటారు.

చాక్లెట్ డే: ఫిబ్రవరి తొమ్మిదిన చాక్లెట్ డేను జరుపుకుంటారు. ఈ రోజు లవర్స్ ఒకరికొకరు చాక్లెట్‌లను బహుమతిగా ఇచ్చి.. తమలోని ప్రేమను వ్యక్తపరచుకుంటారు.

**టెడ్డీ డే:** వాలెంటైన్స్ వీక్‌లో నాలుగో రోజు టెడ్డీ డే. ఈ రోజున ప్రియుడు తమ ప్రేయసికి అందమైన టెడ్డీని గిఫ్ట్‌గా ఇస్తాడు. నార్మల్‌గా అమ్మాయిలకు టెడ్డీబేర్స్ అంటే చాలా ఇష్టం కాబట్టి.. టెడ్డీతో ప్రేమను వ్యక్తపరచి ఇంప్రెస్ చేస్తారు. టెడ్డీ డేను ఫిబ్రవరి పదిన జరుపుకుంటారు.

ప్రామిస్ డే: ప్రామిస్ డే.. దీన్ని ఫిబ్రవరి 11న సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ రోజు లవర్స్ తమ ప్రేమబంధంలో కలిసి కలకాలం ఉండాలని ప్రామిస్ చేసుకుంటారు. ఈ రోజు చేసుకున్న ప్రామిస్‌లను జీవితాంతం పాటిస్తామని







వాగ్దానం చేస్తారు.

**హగ్ డే:** వాలెంటైన్స్ వీక్‌లో ఆరవ రోజు హగ్ డే. దీన్ని ఫిబ్రవరి 12న జరుపుకుంటారు. ఈ రోజు లవర్స్ ఒకరినొకరు హగ్ చేసుకుంటారు. అలా చేయడం వల్ల మనసులోని బాధలు, సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి.

కిస్ డే: ప్రేమికులకు ఈ రోజు అంటే ఎంతో ఇష్టం. దీన్ని ఫిబ్రవరి 13న జరుపుకుంటారు. లోతైన ప్రేమకు, సాన్నిహిత్యానికి, ఆప్యాయతకు ముద్దు ఒక చిహ్నం.

**వాలెంటైన్స్ డే:** వాలెంటైన్స్ వీక్‌లో చివరి రోజు వాలెంటైన్ డే. దీన్ని ఫిబ్రవరి 14న జరుపుకుంటారు. ఈ రోజున ప్రేమికులు ఒకరినొకరు సమయాన్ని ఇచ్చి తమ బంధాన్ని బలపరచుకోవడానికి ప్రయత్నిస్తారు.

# పెట్స్‌తో.. ఒత్తిడి చిత్తు



ఈ ఆధునిక జీవనశైలిలో భాగంగా అధిక శాతం మంది నగరవాసులు ఒత్తిడికి లోనవుతున్నారు. దీంతో ప్రశాంతత ఒక విలాసంగా మారుతున్నది. ఇలాంటి సమయంలో మన ఇంట్లో ఉండే పెంపుడు జంతువులే మిత్రులుగా ఎంతో సహాయపడుతున్నాయిఈ విషయంలో ఇటీవల మార్స్ పెట్‌కేర్, మెడిటేషన్ యాప్ కామ్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సర్వేలో వెల్లడైంది. 20 దేశాల్లో 31 వేలమందిపై నిర్వహించిన ఈ సర్వేలో భారత్‌కు చెందిన వెయ్యిమంది పెంపుడు జంతువుల యజమానుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పెంపుడు జంతువుల కారణంగా భారతీయుల్లో 92 శాతం మంది తమ స్క్రీన్ టైమ్ తగ్గిందని చెబుతుండగా.. 93 శాతం మంది రోజువారీ పనుల మధ్య బ్రేక్ తీసుకోవడానికి పెంపుడు జంతువులే ప్రేరణగా ఉన్నాయని చెబుతున్నారు. అలాగే 82 శాతం మంది పెంపుడు జంతువులతో మాట్లాడటం ద్వారా రిలాక్సేషన్ పొందుతున్నామని, ఒంటరి తనానికి దూరం అవుతున్నామని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్‌లోని మార్స్ కార్యాలయం కూడా భాగస్వామ్యమైంది.

సర్వేలో ఏముందంటే.ఈ సర్వేలో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే 79 శాతం మంది భారతీయులు నిద్ర బాగా పడుతోందని చెబుతుండగా, అదే అమెరికాలో ఇది కేవలం 55 శాతం మాత్రమే ఉండటం విశేషం. అంతేకాదు 88 శాతం మంది ఆలోచనల్లో ఆవేశం తగ్గిందని, 76 శాతం మంది ఆ క్షణాలను ఆస్వాదించే పరిస్థితుల్లో ఉన్నామని వెల్లడించారు. ఈ డేటా కేవలం గణాంకాలుగా కాకుండా.. మానసిక శ్రేయస్సులో పెంపుడు జంతువుల ప్రభావాన్ని తేటతెల్లం చేస్తున్నదిమానసిక ప్రశాంతతకుపెంపుడు జంతువులకు అనుకూలంగా హైదరాబాద్‌లోని మార్స్ కార్యాలయం పెంపుడు జంతువలతో మానసిక ప్రశాంతత ఈ సర్వే ద్వారా మార్స్, కామ్ మధ్య దీర్ఘకాలిక గ్లోబల్ భాగస్వామ్యం ప్రారంభమైంది. ఈ భాగస్వామ్యం ఫలితంగా కామ్ యాప్‌లో ప్రత్యేకంగా పెంపుడు జంతువుల నేపథ్యంలో గైడెడ్ మెడిటేషన్లు, మైండ్‌ఫుల్‌నెస్ టూల్స్ అందుబాటులోకి తీసుకొచ్చారఇది మానసిక ఆరోగ్యాన్ని పెంపుడు జంతువుల అనుబంధంతో మరింత బలోపేతం చేస్తున్నది. హైదరాబాద్‌లోని మార్స్ కార్యాలయం కూడా పెంపుడు జంతువులకు అనుకూలంగా రూపొందించబడినదని వారు పేర్కొన్నారు. మాయా, మైలో వంటి పెట్ అసోసియేట్స్‌తో సహా సంస్థ జంతుప్రేమకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ పరిశోధన స్పష్టంగా చెబుతున్న విషయం ఏమిటంటే.. పెంపుడు జంతువులు ఇక కేవలం సరదా కోసం కాదు.. ఆరోగ్యంగా బతకడానికి, హాయిగా జీవించడానికి ఒక సహజ మార్గంగా నిలుస్తున్నాయి. ఈ సర్వే ద్వారా మార్స్, కామ్ మధ్య దీర్ఘకాలిక గ్లోబల్ భాగస్వామ్యం ప్రారంభమైంది. ఈ భాగస్వామ్యం ఫలితంగా కామ్ యాప్‌లో ప్రత్యేకంగా పెంపుడు జంతువుల నేపథ్యంలో గైడెడ్ మెడిటేషన్లు, మైండ్‌ఫుల్‌నెస్ టూల్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు.

# నేషనల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్
# పోటీ 2025 కి ఎంపికైన ఎం.వి.జి.ఆర్ విద్యార్థులు



విజయనగరం (మనసులో మాట ప్రతినిధి): ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు యువ ప్రతిభను వేడుకగా జరుపుకునే విధంగా, క్యాంపస్ను సృజనాత్మకత మరియు జాతీయ ఆకాంక్షల శక్తివంతమైన కేంద్రంగా నిలిపేందుకు, మహారాజ్ విజయరామ్ గజపతి రాజ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (అటానమస్) ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్.ఐ.హెచ్) 2025 పోటీను నిర్వహించింది. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, క్లీన్ టెక్నాలజీలు, కృత్రిమ మేధస్సు, బ్లాక్చెయిన్ అంతకు మించి ఉన్న సవాళ్లను పరిష్కరిం చడానికి భారతదేశ యువతలో దాగివున్న చాతుర్యాన్ని ఉపయోగించుకోవడానికి, జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ (ఎం.ఐ.సి ) మరియు ఏ.ఐ.సి.టీ.ఈ సంయుక్తంగా, ప్రతీ ఏటా జాతీయ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం, ఎం.వి.జి.ఆర్ ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలో ఈ స్ఫూర్తి అద్భుతంగా ప్రతిధ్వనించింది. ఉత్సాహంగా పాల్గొన్న 120 జట్లలో, 50 జట్లు ఇన్స్టిట్యూట్ స్థాయి హ్యాకథాన్ విజేతలుగా నిలిచి, జాతీయ వేదిక పోటీలో తమ స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి.శేఖర్ మాట్లాడుతూ, తరగతి గదులు మరియు పాఠ్యపుస్తకాలకు మించి ఆలోచించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ప్రశంసించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ల వంటి పోటీలు కేవలం పోటీలు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తు ఆవిష్కర్తలను రూపొందించే అవకాశాలు అని ఆయన అన్నారు. కళాశాల యొక్క సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్స్, ప్రొడక్ట్ డెవలప్మెంట్ మరియు సస్టైనబుల్ డెవలప్మెంట్లను సారవంతమైన మైదానాలుగా పనిచేస్తున్నాయని, ఇక్కడ ఆలోచనలు ప్రభావవంతమైన పరిష్కారాలుగా వికసిస్తున్నాయని, ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో ఎం.వి.జి.ఆర్ కళాశాల యొక్క అచంచలమైన నిబద్ధత గురించి ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమ నివేదికను ఎం.వి.జి.ఆర్ ఎస్.ఐ.హెచ్ సమన్వయకర్త ఎం. వంశీ కృష్ణ చదివి వినిపించి, ఎంపిక చేసిన జట్లను ప్రకటించారు. అర్హత సాధించిన అన్ని జట్లకు వారి ప్రతిభ మరియు నిబద్ధతను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఆర్ రమేష్, ప్రొవోస్టబీ ఐ.ఐ.సి అధ్యక్షుడు డా. ఎం శివ సుబ్రమణ్యం, ఐ.ఐ.సి కన్వీనర్ డా. జి పవన్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 28 సెప్టెంబర్ 20 25


# కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఘనంగా దేవీనవరాత్రులు

**-శ్రీబాలాజీఅలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు-350మహిళలతో కోటికుంకుమార్చన పూజ**

**-108రకాల ద్రవ్యములతో అభిషేకం-నేడు త్రిశక్తిదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్న మాత**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్27: విశాఖపట్నం కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆరవ రోజైన శనివారం అమ్మవారు శ్రీబాలాజీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుఝామున మూలవిరాట్ కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు, వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మెంత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీబాలాజీ రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. కాగా 350మంది మహిళఅలచే కోటి కుంకుమార్చన పూజ చేసారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. నేడు అమ్మవారు త్రిశక్తిదేవి అలంకరణలో దర్శనమివ్వనున్నారు. ఆలయపునఃనిర్మాణం చేపట్టాలి: విశాఖ నగరం వన్ టౌన్ ప్రాంతంలో రోడ్డువిస్తరణలో భాగంగా దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం పూర్తిగా కోల్పోయిన సందర్భంలో దేవాలయం పునర్నిర్మించవలసి ఉంటుందని, ఆ కారణంగా బాలాలయం క్రొత్తగా నిర్మించి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న భక్తుల పేరిట పూజాదికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ మండపంలో ఆస్థాన పురోహితులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ గారి నేతృత్వంలో ఐదవరోజు సుమారు 350 మంది మహిళలచే ఉదయం మరియు సాయంత్రం విడతల వారీగా కోటి కుంకుమార్చన నిహించినట్లు తెలిపారు. దేవాలయ మహిళా కమిటి సభ్యులు కుంకుమపూజల నిర్వహణలో సేవలందించారని ఉత్సవ కమిటి చైర్మెన్ కంకటాల సతీష్ తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన సంఘ కోశాధికారి దోమ వెంకటబాలాజీ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు భద్రతా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హెూమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నాట్యదీపిక కూచిపూడి అకాడమీ వారి శ్రీమతి ఇంద్రాణి రెడ్డి వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం కడురమ్యంగా నిర్వహించారు. ఆదివారం నాడు కన్యకాపరమేశ్వరి అమ్మవారుని త్రిశక్తిదేవి రూపంలో అలంకరణ జేస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి



# కష్టపడే వారికి వైసీపీలో గుర్తింపు

వాసుపల్లికి గజమాలతో సత్కరించిన సన్యాసిరావు
అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ స్పందించాలి
మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్27: ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే వారికి వైసీపీ అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. స్టేట్ బూత్ వింగ్ సెక్రెటరీ గా 38వార్డు మాజీ వార్డ్ ప్రెసిడెంట్ శంఖాబత్తుల సన్యాసిరావు నియమితులైన సందర్భంగా ఆసీలమెట్ట కార్యాలయంలో శనివారం వాసుపల్లిని కలిసి గజమాలతో సత్కరించారు. ఈసంధర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒంటెద్దు పోకడితో రాక్షస పాలన చేస్తోందని విమర్శించారు. బాలకృష్ణ అసెంబ్లీలో సొంత అన్నయ్య చిరంజీవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కనీసం పవన్ కళ్యాణ్ నోరు మెదపలేకపోయారన్నారు. నెత్తికి కళ్ళద్దాలు పెట్టుకొని షర్టు బటన్ తీసి రౌడీలా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అవమానిస్తూ మాట్లాడిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే ప్రజలే బాలకృష్ణకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని గుర్తుంచుకోవాలన్నారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు అండదండగా ఆపద్భాంధవుడిగా నిలిచిన తమ నేత వాసుపల్లి గణేష్ కుమార్ ప్రోత్సాహంలో



పార్టీ పెద్దలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైసీపీ అధికారంలో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని సన్యాశిరావు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్, 38వి వార్డ్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు (బుడ్డి), వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సారిపిల్లి అరుణ, చిన్ని కృష్ణ,వల్లి శ్రీను, చేపల రాజు,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,వార్డ్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే



విజయనగరం (మనసులో మాట ప్రతినిధి): జిల్లాలో చాలా పల్లపు ప్రాంతాలు ఉండవచ్చు. చినుకులు పడితే రహదారులు చిద్రంగా మారవచ్చు. వాటి పరిస్థితి వేరు. కానీ సాక్షాత్తు కలక్టర్ కాంప్లెక్స్‌లో చిన్నచినుకు పడితే చాలు చెరువును తలపించే విధంగా మోకాలులోతు నీళ్ళు చేరుతాయి. ఆ దారిలోంచి సుమారు 9 ప్రభుత్వ శాఖల వాహనాలు, సిబ్బంది వెళ్ళాలి. సాహసం చేయరా డిరభక....అన్నట్టు కొందరు ఫ్యాంటులు మడతలు పెట్టి నడుస్తారు. అక్కడి సరా! అంటే కాదు. ఆ ప్రాంతమంతా బురదమయం కావడంతో కాలు, చేయి జారి చిన్నచిన్న గాయాలు తగలక తప్పదు. ఇంకా నయం పూర్తిగా క్రిందపడితే..మా పని గోవిందా అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న ఎన్టీర్ కాలంలో భవనం. అక్కడడక్కడ చిమ్ముతుంటుంది. దానికి తోడు... కాంప్లెక్నస పై భాగంలో డిపార్ట్‌మెంట్లు పైన ఉన్న డాబానుంచి చాలామంది కలక్టర్ భవనం దగ్గర మెట్లకు వస్తారు. అక్కడ జారు..బురదతో పాటు...నాచుపేరుకుపోయి ఉంటుంది. ఇది వర్షం పడిన ప్రతిసారి అధికారులకు..సిబ్బందికి అనుభవమే!కానీ ఎవరూ స్పందించరు. ఆ పల్లం ప్రాంతాన్ని కాస్త మొరక చేస్తే పోయిందేమీ లేదు. కానీ యధారాజా తదాప్రజా అన్నట్టు కలక్టర్ కు తెలియని విషయం కాదుగదా అని అందరూ తత్సారం చేస్తున్నారు.

## దుర్గమ్మకు అందిన కనకమ్మ సారె



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్27: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మకు విశాఖలోని కనకమహాలక్ష్మి అమ్మవారి నుంచి సారె పంపించారు. శరన్నవరాత్రులు సంధర్భంగా శనివారం విశాఖలోని కనకమహాలక్ష్మి ఆలయ ఈఓ శోభారాణి శోభారాణి ఆద్వర్యంలో బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు కుంకుమతో పాటు లడ్డూలు, ప్రసాదాలు, చీరలు, గాజులు, వివిదరకాల స్వీట్లను సారెగా పంపించారు. మేళతాలాలతో దుర్గమ్మ ఆలయ సిబ్బంది ఈసారెను సమర్పించారు. ప్రతిఏటా ఈసాంప్రదాయం కొనసాగుతందని కనకమహాలక్ష్మి ఆలయసిబ్బంది తెలిపారు. ఈఓ శోభారాణి వెంట ఆలయ ఏఈఓ ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్.వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## శ్రీకాకుళంజిల్లాకు తుఫాన్ అలెర్ట్

**అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్**



శ్రీకాకుళం(మనసులోమాట)సెప్టెంబర్27: శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 29 వరకు తుఫాన్ ఎఫెక్ట్ ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. భారత వాతావరణశాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి శనివారం ఒడిశా %-% ఉత్తరాంధ్ర మద్య తీరం దాటుతుందన్నారు. గ్రామ స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందని, చెట్లు కింద ఉండరాదన్నారు.

# యధావిదిగా వ్యాపారాలు చేసుకోనివ్వకపోతే ఉద్యమిస్తాం.

**ఏఐటీయూసీ నాయకులు వై రాంబాబు-స్టాండింగ్ కమిటీ సభ్యులు రాపర్తి కన్నాకు వినతి పత్రం**



పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 27: జీవిఎంసీలో అన్యాయంగా షాపులు తొలగించి పేదలకు కడుపుమంట రగిల్చారని ఏఐటియుసీ నాయకులు వై. రాంబాబు విమర్శించారు. యధావిదిగా చిరువర్తకులను వ్యాపారాలు చేసుకోనివ్వకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. జీవిఎంసీ 93 వార్డు పరిధి సింహాద్రి నగర్లో చిరువ్యాపారస్తులు బి.దామోదర్ రావు, కె.నాగార్జున,ఈ. విజయలక్ష్మి ,పీ.విశాల్ తదితరులతో శనివారం ఆయన సమావేశం అయ్యారు. ఇటీవల జీవీఎంసీ అధికారులు అత్యుత్సాహం వలన ఆర్థికంగా మానసికంగా తీవ్రంగా నష్టపోయామని వారు రాంబాబుకు వివరించారు. రోజు వారి ఫైనాన్స్ లు తీసుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నామని, ప్రస్తుతం వ్యాపారాలు కూల్చేయడం వలన ఫైనాన్స్ వేధింపులు ఎక్కువయ్యని ఆవేదన వెలిబుచ్చారు. మరో వైపు పిల్లలకు దసరా పండుగ నిర్వహించుకోలేని దీన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ వ్యాపారులకు "విధి విక్రయదారుల చట్టం 2014 "గురించి వివరించారు. అధికారులు చెప్పినట్టు హాకర్ జోన్ ఏర్పాట్లు సంతోషకరమైన విషయం అయినప్పటికీ అంత త్వరగా సాధ్యం కాదని అప్పటి వరకు వ్యాపారాలు నిర్వహించుకునేలా కార్పొరేటర్లు జీవీఎంసీ అధికారులతో చర్చించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాల్సిన పూర్తి బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. నాయుడు తోట గుడివద్ద స్టాండింగ్ కమిటీ సభ్యులు,93 వార్డు కార్పొరేటర్ రాపర్తి వర ప్రసాద్ (కన్నా) ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం జరగబోయే స్టాండింగ్ కమిటీలో చిరువ్యాపారులందరికి తాత్కాలిక వ్యాపారులు ఎక్కడిక్కడ చేసుకునేలా వెసులుబాటు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించి కొంత మంది దళారీల వ్యవస్థ వలన ఈ ఇబ్బందులు తలెత్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి హామీచ్చారు. కార్యక్రమంలో ఈశ్వరావు,నాగరాజు,కుమారి,శ-రత్,దిలీప్ తదితరులున్నారు



### స్కేనింగ్ కేంద్రాల్లో 5శాతం
## ఉచిత సేవలు అందించాలి



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్27: విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం జిల్లా స్థాయి అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించారు. స్కానింగ్ కేంద్రాలు 5శాతం ఉచితంగా తనిఖీ చేయాలని, డాక్టర్ల విద్యార్హతలు, సెంటర్ డాక్యుమెంట్స్ పరిశీంచాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని స్కానింగ్ కేంద్రాల్లో 5% ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఆ వివరాలు జిల్లా వైద్య అధికారికి అందజేయాలన్నారు.

## జీఎస్టీ లబ్ధికి అక్టోబర్ లో ఫెస్టివల్

**కలెక్టర్ హరింధిరప్రసాద్**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్27: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీపై వివిధ రంగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించి, జీఎస్టీ లబ్ధిని ప్రజలకు చేరవేస్తామని వివరించారు.

# తల్లికివందనం పేరుతో ప్రతిఒక్కరు మొక్కనాటాలి



కొమ్మాది(మనసులోమాట)సెప్టెంబర్27: తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి అని విశాఖపట్నంలోని కొమ్మాది లో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎస్ ఎస్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఫెనోమ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాయిరెడ్డి నాంచారయ్య తమ మాతృమూర్తి సూర్యకాంతం స్మృతికి గుర్తుగా బాయిరెడ్డి ఫౌండేషన్, ఫెనోమ్ సంస్థల సిబ్బంది, విద్యార్థులు వెయ్యి పండ్లు జాతి మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని కోరారు. జాతీయస్థాయిలో తల్లికి వందనం పేరుతో చాలామంది మొక్కలు నాటుతున్నారు అని పేర్కొన్నారు. ఇది మంచి సాంప్రదాయమని దీనిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితంగా జీవించాలన్నారు. మొక్కలు నాటడమే కాదు దాన్ని పెంచే బాధ్యత కూడా మనదే అని వివరించారు. పక్షులు గూళ్ళు పెట్టుకునే, ఔషధలు అందించే, పండ్లు కాయలు అందించే దేశీయ మొక్కలను విరివిగా పెంచాలని ఆయన కోరారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించాలనె ఆలోచనతో తమ విద్యాలయంలో కూడా కూరగాయలు పండిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెనోమ్ సంస్థ ప్రతినిధి పిండి శ్రీనివాస్ మాట్లాడుతూ బాయిరెడ్డి ఫౌండేషన్ నుండి తాము ఈరోజు జామ, నిమ్మ, సపోటా, రామాఫలం, సీతాఫలం, మామిడి, పనస, కొబ్బరి తదితర మొక్కలు నాటామన్నారు. తమ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాంచారయ్య వాళ్ళ అమ్మ బాయిరెడ్డి సూర్యకాంతం జీవితంలో చాలా సేవలు అందించారని, ఆమె గుర్తు గా తమ ఎండి సైతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అని వివరించారు. ఈకార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ సెక్రటరీ జె.వి. రత్నం, జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది, ఫెనోమ్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వస్త్ర సంచులు పంపిణీ చేశారు.





# విశాఖలో ఐటీ ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్

**ఎంపీ శ్రీభరత్.**


విశాఖపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 27: విశాఖపట్నంలో అధునాతన ఐటీ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ పరిష్కారాల కోసం పైలట్ ప్రాజెక్టులు నిర్వహించేందుకు కొన్ని వెండర్లను ఎంపిక చేశామని విశాఖ ఎంపీ శ్రీ భరత్ తెలిపారు. ఈ వెండర్లలో చాలా మంది ఎన్ సీ ఆర్, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్ వంటి నగరాల పరిపాలనలతో ఇప్పటికే పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారని చెప్పారు. గత కొన్ని నెలలుగా విశాఖలోని ముఖ్యమైన జంక్షన్లు, కారిడార్లు, ట్రాఫిక్ హాట్‌స్పాట్‌ల వద్ద పైలట్ ప్రాజెక్టులను నిర్వహించిన ఈ వెండర్లు, తమ పరిష్కారాలు ఫలితాలను సమర్పించారని అయితే, ఈ పైలట్ ప్రాజెక్టులు ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించే వ్యవస్థలను, ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచేందుకు సిగ్నల్ నెట్‌వర్క్‌ల ఆప్టిమైజేషన్‌ను, అలాగే అత్యవసర లేదా ప్రాధాన్యత గల వాహనాల కోసం గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేసే పరిష్కారాలను పరీక్షించాయని ఎంపీ తెలియజేసారు. ఇది బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను ప్రోత్సహించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, వాహనాల సగటు వేగాన్ని పెంచడం, అలాగే రద్దీగా ఉండే జంక్షన్ల వద్ద వేచిచూసే సమ-యాన్ని, కాలుష్యాన్ని తగ్గించడం లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుల నుండి వచ్చిన ఫలితాలను సమగ్రంగా విశ్లేషించి, త్వరలోనే ప్రతిపాదనలు రూపొందిస్తామని ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు.



## శ్రీకాకుళంలో
# డిజిటల్ బుక్ ఓపెన్



శ్రీకాకుళం(మనసులోమాట)సెప్టెంబర్27: వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ ప్రవేశపెట్టడం జరుగుతుందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిజిటల్ బుక్ లాంచింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. వైసీపీ నాయకులపై చేస్తున్న అక్రమాలపై బుక్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.



## 26 పోలింగ్ కేంద్రాల్లో
# 1200 కంటే అధికంగా ఓటర్లు

**జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి**



విజయనగరం (మనసులో మాట ప్రతినిధి):పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ జరుగుతుందని, దీనికి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించే ప్రక్రియ మొదలయిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 126 పోలింగ్ కేంద్రాల్లో 1200 కంటే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1200 కంటే ఎక్కువ ఉన్నచోట అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విధంగా జిల్లాలోని రాజాం నియోజకవర్గంలో 17, బొబ్బిలిలో 27, చీపురుపల్లిలో 4, గజపతినగరంలో 3, నెల్లిమర్లలో 4, విజయనగరంలో 61, ఎస్.కోట నియోజకవర్గంలో 10 మొత్తం 126 పోలింగ్ కేంద్రాల్లో 1200 కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, తరలింపులు, కొత్త కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు చేయడానికి చేసిన దరఖాస్తుల స్థితిగతులను ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో తెలుసుకోవచ్చునని డీఆర్వో సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కరరావు, ఇతర సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ వి పి రాజు, వి.నరసింహామూర్తి, టి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, కె.సోములు, ఆర్.శంకరరావు, మహ్మద్ నయీం తదితరులు పాల్గొన్నారు.




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీ నెం: 7

# ఎపిలో మోస్తరు నుంచి భారీ వర్షాలు



అమరావతి(మనసులోమాట)సెప్టెంబర్27: ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం దక్షిణ ఒడిశాలోని ప్రాంతంలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటింది. ఇది పశ్చిమ దిశగా ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతూ క్రమంగా బలహీనపడనుంది. అయితే, తెలుగు రాష్ట్రాలకు మరో 24 గంటల పాటు వర్ష సూచనలు ఉన్నట్లుగా వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాలో తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది.

# లలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ



విజయవాడ(మనసులోమాట)సెప్టెంబర్27:ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజుకు దసరా ఉత్సవాలు చేరుకున్నాయి. ఈరోజు దుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. దుర్గమ్మను దర్శించుకున్న బాలకృష్ణ ఇంద్రకీలాద్రిపై శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మను ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. అమ్మవారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం ఎమ్మెల్యే బాలయ్య మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా గోదావరి



భద్రాచలం(మనసులోమాట)సెప్టెంబర్27:: బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. శుక్రవారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకున్న గోదావరి, శనివారం ఉదయం 9 గంటలకు 46.60 అడుగులకు పెరిగింది. 48 అడుగులకు చేరుకుంటే అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గోదావరి పెరగడంతో భద్రాచలం నుండి చర్ల వెళ్లే ప్రధాన రహదారి బుర్ర వేముల, తూరుబాక వద్ద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

## ప్రజాశక్తి గన్నవరం విలేకరి మృతి



(మనసులోమాట)సెప్టెంబర్27:రోడ్డు ప్రమాదంలో ప్రజాశక్తి గన్నవరం విలేకరి ఎన్. శ్రీనివాసరావు మృతి చెందారు. గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద బైక్‌పై వెళ్తున్న ఆయన్ను వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. తీవ్రగాయాలైన ఆయన్ను స్థానికుల సాయంతో పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తు ఉన్నారు

# రత్నగిరిపై ల దొంగలు హల్ చల్

**అనుమానస్పదంగాతిరగడంతోపట్టుకున్న హెూంగార్డులు విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలింపు అన్నవరం**



(మనసులోమాట)సెప్టెంబర్27: అన్నవరం కొండమీద దొంగలు హల్ చల్ చేసారు. భక్తులు మాదిరి కొండపైకి తెల్లటి వస్త్రాలు దరించి చేతిలో పూజసామాన్లు పట్టుకొని కొబ్బరికాయలు కొట్టేచోట అనుమానస్పదంగా అటూ ఇటూ తిరుగుతున్నారు. అక్కడనుంచి 300రూపాయిలు వ్రతమండపాలవద్ద భక్తులవలే అనుమానస్పదంగా తిరుగుతున్నారు. కొబ్బరికాయలు కొట్టేచోట డబ్బులు దొంగిలిస్తుండగా గమనించిన దేవస్థానం హెూంగార్డులు పి.కొండబాబు,వెంకటరమణ, సి.శ్రీను వారిని పట్టుకున్నారు. పట్టుబడిన ఇద్దరు దొంగలు గుంటూరు వాసులుగా పోలీసులు నిర్ధారించారు. ఇద్దరి దొంగలను హెూమ్ గార్డులు ఎస్.ఓ సూచన మేరకు అన్నవరం పోలీసుస్టేషన్ కు అప్పగించి నట్లు సమాచారం. దొంగల వద్ద రికవరీ చోరీ సొత్తు ఎంతో అన్నది తెలియవలసిఉంది.

## నకిలీ సీఐ నెల్లూరులో అరెస్ట్



నెల్లూరు(మనసులోమాట)సెప్టెంబర్27: ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను మోసం చేసిన నకిలీ క్రైమ్ బ్రాంచ్ సీఐ సాయికృష్ణతో పాటు అతని తండ్రి పోలయ్యను వేదయపాలెం పోలీసులు అరెస్టు చేశారు. శివాజీ నగర్‌లో నివాసముంటున్న సాయికృష్ణ విజయవాడ సైబర్ క్రైమ్‌లో సీఐ అంటూ పలువురిని నమ్మించాడు. న్యూ మిలిటరీ కాలనీకి చెందిన వినోద్ కుమార్ దగ్గర రూ.11లక్షలు తీసుకుని మోసం చేశాడు.

## ధాన్యంకొనుగోలుకు రైస్ మిల్లర్లు సిద్దంగా ఉండాలి



పశ్చిమగోదావరి(మనసులోమాట)సెప్టెంబర్27: పశ్చిమగోదావరి జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2025-26లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. స్థానిక భారతీయ విద్యా భవన్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కాళ్లలో అత్యధిక వర్షపాతం నమోదు



పశ్చిమగోదావరి(మనసులోమాట)సెప్టెంబర్27: గడచిన 24 గంటల వ్యవధిలో పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 47 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు శనివారం తెలిపారు. జిల్లాలో అత్యధికంగా కాళ్ల 7.6, పెంటపాడు 4.6, ఇరగవరం 3.6, తణుకు 3.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదు కాగా జిల్లాలో పాలకోడేరు, మొగల్తూరు, ఆచంట, యలమంచిలి మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదని వెల్లడించారు.

## పర్యాటక కేంద్రంగా పశ్చిమగోదావరి



పశ్చిమగోదావరి(మనసులోమాట)సెప్టెంబర్27: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పశ్చిమగోదావరి జిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. తణుకులో స్టార్ హెూటల్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేశారు. మొగల్తూరు మండలం పేరుపాలెం సముద్రం తీరా వెంబడి రిసార్ట్స్ పేరుతో నిర్మిస్తున్న అతిథి గృహాలకు గతంలో ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని కేటాయించింది. ఉండిలో ఫిష్ ఆంధ్ర అక్వేరియం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయనున్నారు.

## ఇటు వరద.. అటు వాయుగుండం



పి.గన్నవరం, ఆత్రేయపురం, అల్లవరం, న్యూస్‌టుడే: గోదావరిలో ఓవైపు వరద ఉద్ధృతి పెరుగుతోంది. అదే సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిన నేపథ్యంలో జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. దీంతో అంతటా అప్రమత్తమవుతున్నారు.ముంపు బారినపడే అవకాశధవళేశ్వరం బ్యారేజి నుంచి శుక్రవారం ఉదయం ఏడు గంటలకు 5,22,112 క్యూసెక్కులు, సాయంత్రం 6కు 5,37,558 క్యూసెక్కుల వరదనీటిని సముద్రంలోకి వదిలారు. చాకలిపాలెం సమీపంలోని కనకాయలంక లోతట్టు కాజ్‌వే శనివారం ఉదయానికి ముంపుబారిన పడే అవకాశం ఉంది. నదీపాయల మధ్యలో లంక గ్రామాల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు.9 లక్షల క్యూసెక్కులకు చేరువలోభద్రాచలం వద్ద నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 44.70 అడుగులకు చేరుకుందని, అక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని గోదావరి రివర్ కన్జర్వేటర్, హెడ్‌వర్క్స్ ఈఈ జి.శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాత్రి లేదా ఆదివారం ఉదయానికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద 9 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఆత్రేయపురం మండలంలో తహసీల్దార్ రాజేశ్వరరావు తదితరులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారుడివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలవాయుగుండం నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. అమలాపురం కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ఈనెల 28 నాటికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని, అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు.

## యాదవ కళ్యాణ మండపానికి కోటివిరాళం

**ప్రకటించిన ఎంపీ మహేశ్**



ద్వారకాతిరుమల(మనసులోమాట)సెప్టెంబర్27: ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల యాదవ కల్యాణ మండపం అభివృద్ధికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు. ముందుగా ద్వారకాతిరుమల చేరుకున్న ఆయనకు జిల్లా యాదవ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం యాదవ కల్యాణ మండపాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్ట మహేష్ మాట్లాడుతూ ద్వారకాతిరుమలలో యాదవ కల్యాణమండపం అభివృద్ధి కోసం ఒక కోటి రూపాయలు తన ఎంపీ నిధుల నుంచి విడుదల చేస్తున్నట్లు, అదే విధంగా ఇంకా ఏదైనా అవసరమైతే వెంటనే నిధులు సమకూరుస్తామని తెలిపారు.

## ఆ గ్రామంలో ప్రథమ పౌరుడికే తప్పని ప్రయాస



బుచ్చెయ్యపేట :ఊళ్లో ప్రజలకు ఏ కష్టమొచ్చినా వెంటనే కష్టం తీర్చాలంటూ గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచినే ఆశ్రయిస్తారు. బుచ్చెయ్యపేట మండలం తురకలపూడి సర్పంచి తన బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదంటున్నారు. గ్రామంలో కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుకు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. నాలుగు రోజుల తర్వాత కొన్ని వీధులకు సరఫరా పునరుద్ధరించారు. మోటార్లు పని చేయక కుళాయిల నుంచి నీళ్లు రాలేదు. దీంతో స్థానికులు దూరంగా ఉన్న బోర్ల దగ్గరకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. సర్పంచి ఎర్రంశెట్టి గోవింద్ సైతం ఇలా చేతిబోర్ల నుంచి నీరు మోసుకెళుతున్నారు.

## వీవీఎస్ఎస్ శర్మకు జాతీయ పురస్కారం



మనసులోమాట)సెప్టెంబర్27:జాతీయ భూవిజ్ఞాన శాస్త్ర పురస్కారాలు(నేషనల్ జియోసైన్స్ అవార్డ్స్) శుక్రవారం అందించారు. దిల్లీలోని రాష్ట్రపతిభవన్ కల్చరల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఈ పురస్కారాలను అందించారు. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. 2024వ సంవత్సరానికి సంబంధించి ఈ పురస్కారాలు అందించారు. విశాఖపట్నం సీఎస్ఐఆర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ముఖ్యశాస్త్రవేత్త వేదుల వెంకట సుబ్రహ్మణ్య శ్రీనివాసశర్మ వ్యక్తిగత ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. హిందూ మహాసముద్రంలో బయోకెమికల్ ప్రాసెస్‌లో వస్తున్న తేడాలపై ఆయన చేసిన పరిశోధనలకు ఈ గౌరవం దక్కింది.

# అందాల తీరం ఉపాధి హారం



రాజమహేంద్రవరం (మనసులోమాట)సెప్టెంబర్27: పర్యాటకానికి జిల్లా పెట్టింది పేరు. గోదారమ్మ తీరాన నిత్యం పచ్చదనంతో..కొబ్బరి చెట్ల నడుమ కాలువల వెంబడి వయ్యారాలు ఒలకబోసే రోడ్లపై ప్రయాణం చేస్తూ.. స్థానిక అందాలు వీక్షిస్తూ ఆహ్లాదంగా గడిపేందుకు రమణీయ ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. రానున్న గోదావరి పుష్కరాలకు ప్రాజెక్టులు పట్టాలెక్కించి..పర్యాటకులకు వినోదాన్ని అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గోకవరం మండలం వీరలంకపల్లి, మలికిపురం మండలంలో ఏర్పాటు చేసిన రెండు అతిథి గృహాలను (హెూంస్టే కేంద్రాలు) నేడు ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి..అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో సాస్కి నిధులు రూ.94.44 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పుష్కరాలరేవును ఆధునికీకరిస్తారు. హేవలాక్ వంతెన రూపురేఖలు మార్చి రూ.47 కోట్లతో అద్భుతంగా తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ నుంచి బ్రిడ్జిలంకకు వెళ్లేలా మార్గం ఏర్పాటు చేస్తారు. కడియపులంక, కడియంలో కన్వెన్షన్ సెంటర్, గోదావరిలో బోటింగ్, నిడదవోలు కోటసత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ చేయనున్నారు. వీటి వల్ల ఏటా 18 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా. ప్రత్యక్ష, పరోక్షంగా 8,000 మంది ఉపాధి పొందే అవకాశం ఉంది.అందుబాటులోకి రానున్న బోటు కరళ తరహాలో హౌస్ బోటింగ్...ధవళేశ్వరం బ్యారేజీ నుంచి నాలుగో వంతెన వరకు, పోలవరం నుంచి పాపికొండల వరకు, కోనసీమలోని అంతర్వేది, గేదెల్లంక, ఆదుర్రు–పాశర్లపూడి వెనుక జలాల్లో కేరళ తరహాలో హౌస్ బోటింగ్ ఏర్పాటుకు కొన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి.ఇది పట్టాలెక్కితే రెండు పడకలున్న గదులతో కూడిన, క్రూజ్ తరహా బోట్లు అందుబాటులోకి వస్తాయి.పిచ్చుకల్లంకలో అయిదు నక్షత్రాల హెూటల్డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పిచ్చుకల్లంకలో 30 ఎకరాల్లో అయిదు నక్షత్రాల హెూటల్ నిర్మాణానికి ఒబేరాయ్ ముందుకొచ్చింది. ఇక్కడే రిసార్ట్స్ ఇతర వసతుల కల్పనకు పతంజలి సంస్థ పరిశీలన చేసింది. ఆదుర్రు, పాశర్లపూడి కేంద్రాలను పీపీపీ విధానంలో నిర్వహించి, బోటింగ్ ఏర్పాటు చేస్తారు.కొవ్వూరులో అసంపూర్తిగా ఉన్న 26 కాటేజీలను పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచారు.కాకినాడ సముద్ర తీరంలో ఖాళీగా ఉన్న 12.5 ఎకరాలను అభివృద్ధి చేస్తారు. పుష్కరాల నాటికి అందుబాటులో..గోదావరి పుష్కరాలనాటికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యాటకంగా వివిధ దశల్లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి యాత్రికలకు అందుబాటులోకి తీసుకొస్తాం. ప్రధానంగా హెూంస్టేలను ప్రోత్సహిస్తాం. వీటి వల్ల వేల మందికి జిల్లాలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



# ఇటు వరద.. అటు వాయుగుండం



పి.గన్నవరం, (మనసులోమాట)సెప్టెంబర్27:ఆత్రేయపురం, అల్లవరం, న్యూస్‌టుడే: గోదావరిలో ఓవైపు వరద ఉద్ధృతి పెరుగుతోంది. అదే సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిన నేపథ్యంలో జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. దీంతో అంతటా అప్రమత్తమవుతున్నారు. ముంపు బారినపడే అవకాశం ధవళేశ్వరం బ్యారేజి నుంచి శుక్రవారం ఉదయం ఏడు గంటలకు 5,22,112 క్యూసెక్కులు, సాయంత్రం 6కు 5,37,558 క్యూసెక్కుల వరదనీటిని సముద్రంలోకి వదిలారు. చాకలిపాలెం సమీపంలోని కనకాయలంక లోతట్టు కాజ్‌వే శనివారం ఉదయానికి ముంపుబారిన పడే అవకాశం ఉంది. నదీపాయల మధ్యలో లంక గ్రామాల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు.9 లక్షల క్యూసెక్కులకు చేరువలో..భద్రాచలం వద్ద నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 44.70 అడుగులకు చేరుకుందని, అక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని గోదావరి రివర్ కన్జర్వేటర్, హెడ్‌వర్క్స్ ఈఈ జి.శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాత్రి లేదా ఆదివారం ఉదయానికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద 9 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఆత్రేయపురం మండలంలో తహసీల్దార్ రాజేశ్వరరావు తదితరులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలువాయుగుండం నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. అమలాపురం కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలు ఏర్పాటుచేశారు. ఈనెల 28 నాటికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని, అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు.

# దసరాకానుక.. వాహనమిత్ర

అల్లవరం,(మనసులోమాట)సెప్టెంబర్27: దసరా కానుకగా ఆటోడ్రైవర్లకు వాహనమిత్ర (ఆటోడ్రైవర్ సేవలో) పథకం వర్తింపజేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో అర్హుల ఎంపిక ముమ్మరంగా సాగుతోంది. ఈనెల 23 వరకు సచివాలయాల పరిధిలో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన నేపథ్యంలో పరిశీలన జోరుగా చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో లబ్ధిపొందినవారితో పాటు కొత్తగా అర్హుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దరఖాస్తుదారుల్లో అర్హత నిర్ధారణకు సచివాలయ ఉద్యోగులు రెండు రోజులుగా పరిశీలన పూర్తిచేశారు. అర్హుల బ్యాంకు ఖాతాల్లో దసరా కానుకగా పథకం లబ్ధిని జమచేయనున్నారు.196 తిరస్కరణ..జిల్లాలోని 515 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఆటోమిత్ర పథకానికి సంబంధించి మొత్తం 8,512 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అధికారుల పరిశీలన అనంతరం 8,238 మందిని అర్హులుగా నిర్ణయించారు. వివిధ కారణాలతో 196 దరఖాస్తులను తిరస్కరించారు. మరో 78 దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారు. వీరు తమ వాహనాలకు సంబంధించి ఫిట్‌నెస్ (సామర్థ్యం), ఇతర



ధ్రువీకరణ పత్రాలు అందించాల్సి ఉందని అధికారులు వివరించారు. ఎంపిక పూర్తయిన తర్వాత అర్హుల జాబితాలను సంబంధిత సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. అర్హులు ఉంటే.. వాహనమిత్ర పథకం అధికారులను కలిసి వివరాలు తెలుసుకోవచ్చు. వారి దరఖాస్తును పునఃపరిశీలన చేసి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటే పథకానికి ఎంపిక చేస్తాం.










మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

ఆదివారం 28 సెప్టెంబర్ 2025



# తీరం దాటిన వాయుగుండం



అమరావతి: ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం దక్షిణ ఒడిశాలోని ప్రాంతంలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటింది. ఇది పశ్చిమ దిశగా ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతూ క్రమంగా బలహీనపడనుంది. అయితే, తెలుగు రాష్ట్రాలకు మరో 24 గంటల పాటు వర్ష సూచనలు ఉన్నట్లుగా వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాలో తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది.

## కల్పవృక్ష వాహనంపై ఊరేగిన శ్రీవారు



తిరుమల(మనసులోమాట)సెప్టెంబర్27: తిరుమల శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజు స్వామి వారికి ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రికి సర్వభూపాల వాహన సేవలు జరగనున్నాయి. శనివారం ఉదయం కల్పవక్ష వాహన సేవ నిర్వహించారు. చర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7-9 గంటల వరకు సర్వభూపాల వాహనసేవ జరగనుంది.

## తోడేళ్ల బంధం.. ఘాట్ రోడ్డుకు గండం



రాజంపేట-రాయచోట(మనసులోమాట)సెప్టెంబర్27: రహదారి మధ్య ఘాట్ రోడ్డుకు గండం పొంచి ఉంది. రాజంపేట నుంచి 14 కిలోమీటర్లు దాటిన తర్వాత వచ్చే సానిపాయి ఘాట్ రోడ్డు నాలుగు చుట్లు ఉంటుంది. బాహుదా నదిని దాటడానికి ఇదే ప్రధాన దారి. మట్టి తోడేళ్లు కొండ కింద తవ్వుతుండడంతో పైన ఘాట్ రోడ్డు కదులుతోంది. పెలుసుగా ఉన్న మట్టి ఏ మాత్రం జారినా జిల్లా కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. కొండ కింద తవ్విన ఆనవాళ్లతో పాటు ఘాట్ రోడ్డుపై ప్రయాణిస్తున్న బస్సును చిత్రంలో చూడవచ్చు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్ బాలస్వామి



అనంతపురం కార్పొరేషన్(మనసులోమాట)సెప్టెంబర్27: నగరం లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను శనివారం కమిషనర్ బాలస్వామి పరిశీలించారు. ముందుగా స్థానిక రహమత్ నగర్ నందు చెత్త తరలింపు వాహన డ్రైవర్ తో మాట్లాడారు. ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహన డ్రైవర్ తో కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. టవర్ క్లాక్, కమల నగర్, కోర్ట్ రోడ్, రామ్ నగర్ తదితర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం శ్రీనివాస నగర్ లోని అన్న కాంటీన్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నిర్దేశిత సమయంలో ఆహారాన్ని అందించాలని, అల్పాహారం తింటున్న వారితో నేరుగా మాట్లాడి అన్న క్యాంటీన్ నిర్వాహకుల సేవలపై ఆరా తీశారు ప్రజలు అందించే ఆహార విషయంలో స్వచ్ఛత నియమాలు, సమయపాలన కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించడం జరిగినది, తరువాత క్యాంటీన పరిసరాలను పరిశీలించారు క్యాంటీనతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్న క్యాంటీన్ నిర్వహకులకు సూచించారు.

# సామాన్యులు సురక్షితంగా గరుడసేవ వీక్షించవచ్చు

### గరుడసేవకు పటిష్ఠబందోబస్తు ఏర్పాటుఐదువేలమంది



(మనసులోమాట)సెప్టెంబర్27: తిరుమలలో ఆదివారం జరగనున్న గరుడసేవకు ఐదు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సామాన్య భక్తులందరూ సురక్షితంగా శ్రీవారి గరుడోత్సవాన్ని కనులారా వీక్షించాలని పోలీసు, విజిలెన్స్, టీటీడీ సమన్వయంతో ప్రత్యేక వసతులు కల్పించారన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన ఐదు పార్కింగ్ ప్రాంతాలకు సులభంగా చేరేలా క్యూఆర్ కోడ్లు ఏర్పాటు చేశామన్నారు. 27న సాయంత్రం నుంచే కొండపైకి ద్విచక్రవాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

అత్యవసరమైతే 112కి కాల్ చేయండని చెప్పారు. చిన్నపిల్లలు, వృద్ధుల కోసం జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాలతో గరుడ సర్కిల్, అలిపిరి టోల్ గేటు, పార్కింగ్ ప్రాంతాల్లో నిఘా ఉంటుందన్నారు. ఎఫ్ఆర్ఎస్, పాపిలోన్ డివైజ్ల ద్వారా అనుమానితులను తనిఖీ చేస్తామని చెప్పారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో భక్తులు నిండినా.. ప్రత్యేక క్యూలైన్ల ద్వారా గరుడసేవ దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. క్యూలైన్లలో భక్తులను వాహనం చేరుకునే సమయం కంటే రెండు గంటల ముందు నుంచే మాడవీధుల్లోకి వచ్చేలా చేస్తారన్నారు.

# కాలభైరవుని ఆలయం..శునకాలకు నిలయం



కుప్పం(మనసులోమాట)సెప్టెంబర్27: ఆలయాల్లోకి శునకాలు ప్రవేశిస్తే అపచారమని భక్తులు అంటుంటారు. స్వయానా స్వామివారి గర్భ గుడిలోనే శునకాలు నిత్యం సేదతీరుతున్న ఆలయం ఒకటుంది. ఆలయగర్భగుడిలోనే శునకాలు బసచేయడంతో భక్తులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గానికి సమీపంలోని కందికుప్పం వద్ద శ్రీకాలభైరేశ్వరుడి ఆలయం స్థానికంగా ప్రాచుర్యం కలిగిఉంది. ప్రత్యేకించి అమావాస్య రోజున వేలాదిగా భక్తులు తరలివచ్చి భైరవుడిని కొలుస్తారు. 17 ఏళ్లుగా నిత్య పూజలు అందుకొంటున్న భైరవుని ఆలయం ప్రాంగణంలో పదుల సంఖ్యలో శునకాలు సంచరిస్తుంటాయి. నేరుగా గర్భ గుడిలోకి ప్రవేశఇంచి అక్కడ నైవేద్యాన్ని భుజిస్తుంటాయి. భైరవుని పాదాల చెంత గంటల తరబడి సేదతీరుతూ, భక్తులతో కలియ తిరుగుతుంటాయి. కొందరు భక్తులు వారి పెంపుడు కుక్కలను ఆలయంలో వదిలిపెట్టి మొక్కులు తీర్చుకుంటారు. మరికొందరు ఆలయ ప్రాంగణంలో నచ్చిన శునకాలను వెంటతీసుకెళ్తుంటారు.ఇదీపరిస్థితి.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సబ్ కలెక్టర్

ఆదోనిమార్కెట(మనసులోమాట)సెప్టెంబర్27:ఆదోని పట్టణంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో శనివారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పర్యటించారు. కాలనీలలో పురపాలక అధికారులతో కలిసి పర్యటించి వర్షపు నీటి ఉధ్ధృతి మళ్లింపు చర్యలను పరిశీలించారు. వరద నీరు మళ్లింపునకు, లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సహాయ చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సబ్‌కలెక్టర్‌తో పాటు పురపాలక కమిషనర్ కృష్ణ,పురపాలక ప్రజా వైద్యాధికారి సందీప్ ఉన్నారు.వరదల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుఆదోని పట్టణంలో వరదలు నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పురపాలక కమిషనర్ కృష్ణ శనివారం తెలిపారు. కురుస్తున్న వర్షాలకు రామజల చెరువు పొంగిపొర్లడంతో కాలనీల్లోని నీరు చేరడంతో ముందు జాగ్రత్త చర్యలుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సహాయ చర్యలు అందించేందుకు సిబ్బందిని బృందాలుగా నియమించారని తెలిపారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ



(మనసులోమాట)సెప్టెంబర్27:ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సూచించారు. ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, అవుట్ పేషంట్స్ నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. మందుల స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలను ప్రతి రోజు యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.

### స్త్రీశక్తికి వందనం

## ఉద్యోగులదే విజయం

జమ్మలమడుగు, (మనసులోమాట)సెప్టెంబర్27: రాష్ట్రంలో ఆర్టీసీ సిబ్బంది సహకారంతో స్త్రీశక్తి పథకం విజయవంతంగా కొనసాగుతోందని ఈ విజయం ఉద్యోగులదేనని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు బస్టాండ్, డిపోను పరిశీలించారు. గ్యారేజీలో మొక్కలు నాటిన తర్వాత, బస్టాండ్ పరిసరాలను చూసి పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,050 కొత్త బస్సులు రానున్నాయని అంత వరకు ఉన్న బస్సులతోనే ప్రయాణికులకు ఎలాంటి లోటు రానివ్వకుండా సేవలందిస్తున్నట్లు చెప్పారు. జిరాక్సు కాపీ చూపించైనా ఉచితంగా బస్సులో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు, బాలికలు బాధ్యతాయుతంగా ప్రయాణిస్తూ ఆర్టీసీకి సహకరిస్తున్నారని ప్రశంసించారు. చిన్నపాటి వర్షానికే జమ్మలమడుగు బస్టాండ్ జలమయమవుతుందని విలేకరులు ప్రశ్నించగా కడప బస్టాండ్‌లో ఇదే సమస్య ఉంటే అయిదు అడుగుల మేర పెంచి పరిష్కరించామని అదే తరహాలో ఈ డిపోలో చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈడీఈ చెంగల్‌రెడ్డి, డీపీటీవో గోపాల్‌రెడ్డి, సీఎంఈ డిల్లేశ్వరరావు, జమ్మలమడుగు డీఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకానికి అడ్డా



ఒంటిమిట్ట, జమ్మలమడుగు (మనసులోమాట)సెప్టెంబర్27: జిల్లాలో పర్యాటక రంగం ప్రకాశిస్తోంది. శేషాచలం, పాలకొండలు, వెలిగొండ, నల్లమల అటవీ ప్రాంతం విస్తరించింది. పురాతన కట్టడాలతో అలరాలుతోంది. సాంస్కృతిక వైభవం, చారిత్రక ప్రాభవం.. ప్రకృతి రమణీయ అందాలకు నెలవుగా జిల్లా పేరొందింది. ప్రస్తుతం విద్యాలయాలకు దసరా సెలవులు కావడంతో విద్యార్థులు జిల్లాలోని పర్యాటక కేంద్రాలు, దర్శనీయ క్షేత్రాలకు, జలాశయాల చెంతకు విహార యాత్రగా వెళ్లి వినోదం, విజ్ఞానం పొందొచ్చు. శనివారం (నేడు) పర్యాటక దినోత్సవం సందర్భంగా దర్శనీయ ప్రాంతాలపై ప్రత్యేక కథనం.దర్శించండి..తరించండిఒంటిమిట్టకోదండ రామాలయంకడపలోని దేవునికడప లక్ష్మీ వెంకటేశ్వరస్వామి క్షేత్రం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం, రాయచోటిలో వీరభద్రస్వామి, పుష్పగిరి, బ్రహ్మంగారిమఠం, గండి వీరాంజనేయస్వామి, పొలతల మల్లేశ్వరస్వామి ఆలయాలు దర్శనీయ క్షేత్రాలుగా పర్యాటకులను మదిని దోచేస్తున్నాయి. అటవీ ప్రాంతంలోని నిత్యపూజకోన, గుండాల కోన, అవదూత కాశినాయన క్షేత్రాలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. అందాల



కొండ హార్సిలీహిల్స్ పర్యాటకులను ఆకర్షిస్తున్న హార్సిలీ హిల్స్ జిల్లాలో లంకమల, గుంజనేరు, పాలకొండలు, నిత్యపూజకోన, జలరేవుల కోన అటవీ ప్రాంతాల్లో మనసు దోచే అందమైన జలపాతాలు ఎన్నో ఉన్నాయి. గండికోట, బ్రహ్మంసాగర్, వెలుగల్లు, బుగ్గవంక, ఫింఛ జలాశయాల పరిసర ప్రాంతాల్లోకి అడుగిడితే ఆహ్లాదాన్ని సొంతం చేసుకోవచ్చు. బి.కొత్త కోట మండలంలోని హార్సిలీహిల్స్ ఆంధ్రా ఊటీగా పర్యాటకులను విశేషంగా మంత్రముగ్ధుల్ని చేస్తోంది. ప్రశాంతతను కోరుకునే వారికి స్వర్గధామంగా నిలుస్తోంది.

చిత్ర సీమ చూపు గండికోట వైపుగండికోటలోని జుమ్మా మసీదు గ్రాండ్ కేనియన్ ఆఫ్ ఇండియాగా పిలుచుకునే గండికోట ప్రాంతాన్ని సందర్శించేందుకు సాహసికులతో పాటు చిత్రపరిశ్రమ ఆసక్తి చూపుతోంది. చారిత్రక నిర్మాణాలు, ప్రకృతి సహజదృశ్యాలు, రాయలసీమ సంస్కృతిని తెలిపే వాతావరణం దర్శకులను మురిపిస్తోంది. ఇక్కడి జుమ్మామసీదు, మాధవరాయస్వామి, రంగనాథస్వామి దేవాలయం, ధాన్యాగారం, కోనేరు ప్రదేశాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. సినిమా చిత్రీకరణలకు సైతం ఇక్కడి అందాలు అనుకూలంగా ఉండటంతో సినీ పరిశ్రమ సైతం గండికోట వైపు దృష్టి సారిస్తోంది.



# కూరగాయల రసం ఆరోగ్యం ఆదాయం



కదిరి(మనసులోమాట)సెప్టెంబర్27:కాలానికి అనుగుణంగా జీవన విధానమూ మారుతోంది. ఆధునిక ప్రపంచంలో ప్రజలకు శ్రమ తగ్గింది. ఆహార అలవాట్లు మారాయి. ఫలితంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక దినచర్యగా పాటిస్తున్నారు. ఈక్రమంలో పోషకాహారానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీన్ని అవకాశంగా చేసుకుని అందిపుచ్చుకున్నారు ఎమ్మెస్సీ (వృక్ష శాస్త్రం) బాటనీ చదివిన యువకుడు ప్రభాకర్‌నాయుడు. వినూత్న ఆలోచనతో కదిరిలో కూరగాయల రసాల వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. మైదానాల్లో వ్యాయామం, నడక పూర్తి చేసుకుని ఇంటికెళ్లే వారికి అవసరమైన జ్యూస్‌ను విక్రయిస్తూ...ఆదాయం పొందుతున్నారు.ఉదయం 5 గంటలకే.. కదిరిలో నిత్యం పలు కూరగాయల నుంచి రసం తీసి విక్రయిస్తున్నారు. ఉదయం 5 గంటలకే అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకుని పది గంటల వరకు పని చేస్తున్నారు. ప్రధానంగా మైదానాల నుంచి తిరిగొచ్చే వారికి అనువుగా మొబైల్ వాహనం ద్వారా వ్యాపారం సాగిస్తున్నారు. క్యారెట్, కీర, సొరకాయ, బీట్‌రూట్, కాకర, కొత్తిమీర, పుదీన, కరివేపాకు... ఇలా 15 రకాల జ్యూస్‌లు అందుబాటులో ఉంచుతున్నారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలపైన అవగాహన కల్పిస్తున్నారు. దీంతో వినియోగదారులకు అవసరమైన రసం ఎంపిక చేసుకోవడం సులువు అవుతోంది. తద్వారా రోజుకు సుమారు రూ.3 వేలు సంపాదిస్తున్నారు.

# వరద’ ఎత్తేవరకు ‘కాసు’క్కూర్చున్నారా



కడప (మనసులోమాట)సెప్టెంబర్27: ‘వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు పోలీసులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అక్రమార్జనకు భూదందాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, మట్కా, గుట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారు. ప్రభుత్వం మారినా పోలీసుల తీరులో మార్పురాలేదు. వారి దందాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యం. కొత్తగా వచ్చిన డీఎస్పీలు సైతం ‘కాసు’క్కూర్చోవడంతో ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డులేకుండా పోతోంది. మంచి అధికారులను నియమించి ప్రజలకు న్యాయం చేయండి’.అసెంబ్లీలో గురువారం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చేసిన వ్యాఖ్యలుఅసాంఘిక శక్తులను కట్టడి చేసి.. నేరాలను నియంత్రించడంలో కొందరు పోలీసు అధికారులు ఎందుకో వెనుకబడ్డారు. అన్నీ తెలిసినా మనకెందులే అన్నట్లు మిన్నకుండి పోతున్నారు. దీంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్, మాట్కా, జూదం నిర్వాహకులు అనేక మంది ఉన్నారు. ఏళ్లుగా ఈ దందా నడుస్తూనే ఉంది. కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాల్సిన పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడమే వారికి వరంగా మారుతోంది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో ఇదే పరిస్థితి ఉండటంతో నిఘా వ్యవస్థ అదుపు తప్పింది.ప్రొద్దుటూరు, కడప, ఆళ్లగడ్డ, ధర్మవరం, అనంతపురం, హైదరాబాదు ప్రాంతాల్లో అతనిపై కేసులు నమోదు దయ్యాయి. తక్కువ కాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తారు. ఆ బడా బుకీల జోలికి వెళ్లేందుకు పోలీసులు జంకుతున్నారు. బదిలీలు, ఉన్నతాధికారుల చర్యలు ఉంటాయన్న భయం వెంటాడుతోంది. గత ఐపీఎల్ సందర్భంగా బెట్టింగ్ డాన్‌తో పాటు ప్రొద్దుటూరుకు చెందిన పలువురు ప్రముఖ బుకీలపై కేసు నమోదు చేసినా అరెస్టు చేసేందుకు సాహసం చేయలేదు. దీంతో నిందితులు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. ప్రొద్దుటూరుతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల బుకీలకు అతనితో సంబంధాలు కొనసాగుతున్నాయి.బెట్టింగ్ రాయుళ్లకు పోలీసుల కౌన్సెలింగ్ పోలీసులు కొందరు పట్టణ బుకీల నుంచి పెద్ద మొత్తంలో మామూళ్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వైకాపా పాలనలో కడపలో ఎస్‌బీలో పనిచేసిన అధికారి ఒకరు జిల్లాలోని బుకీల వద్ద వసూళ్లకు పాల్పడినట్లు ప్రచారం ఉంది. ప్రొద్దుటూరు పరిస్థితులపై అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి గళం విప్పి పోలీసుల తీరును కడిగేశారు. దీంతో పోలీసులు బుకీలను శుక్రవారం పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడం ప్రారంభించారు. రెండు వారాల నుంచి ఆసియా కప్ సందర్భంగా టీ-20 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇంత వరకు పోలీసులు బుకీలపై నిఘా ఉంచలేదు. వైకాపా అండదండలుక్రికెట్ బెట్టింగ్ నిర్వహణలో రాయసీమలోనే ప్రొద్దుటూరు ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది.

# సినీ ఫక్కీలో ఇంజినీరింగ్ విద్యార్థిని కిడ్నాప్

కడప(మనసులోమాట)సెప్టెంబర్27:సినీ ఫక్కీలో ఇంజినీరింగ్ విద్యార్థినిని కిడ్నాప్ చేసేందుకు యత్నించిన ఘటనలో పోలీసులు నిందితులను వెంబడించి పట్టుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేశారు. సీఐ బాలమద్దిలేటి తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపురం గ్రామానికి చెందిన యువతి పులివెందుల రోడ్డులోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. దసరా సెలవులు కావడంతో తనను తీసుకెళ్లేందుకు ఆమె తల్లి కాలేజీ వద్దకు వచ్చింది. స్వగ్రామానికి వెళ్లేందుకు బస్టాండ్ వద్ద వేచి ఉండగా.. నిందితుడు పవన్, అతని సోదరుడు రాజేశ్, అరవింద్, సురేంద్రలతో కలిసి కారులో అక్కడికి వచ్చారు. ఆ యువతిని బలవంతంగా కారులో తీసుకెళ్లే ప్రయత్నం చేయగా తల్లి అడ్డుపడింది. దీంతో వారు ఆమెను పక్కకు తోసేసి యువతిని కారులో తీసుకెళ్లారు. ఆమె తల్లి గట్టిగా కేకలు వేయడంతో అక్కడున్న వారు సీకేదిన్నె పోలీసులకు సమాచారం అందించారు. సీఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కారు నంబరు ఆధారంగా నిందితుడిని గుర్తించారు. వెంటనే వేంపల్లె, కమలాపురం, ఎర్రగుంట్ల పోలీసులను అప్రమత్తం చేశారు. చివరకు ఎర్రగుంట్లలో కిడ్నాపర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతి తల్లి ఇచ్చిన



ఫిర్యాదు మేరకు వద్దనూరు మండలం బొందలకుంటకు చెందిన పవన్, అతని తమ్ముడు రాజేశ్, స్నేహితులు అరవింద్, సురేంద్రలపై కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలమద్దిలేటి తెలిపారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం బాలుడి

ఉరవకొండ, (మనసులోమాట)సెప్టెంబర్27: ‘మీ నిర్లక్ష్యం కారణంగానే నా కొడుకు మృతిచెందాడు. ఇప్పుడు నా కొడుకును ప్రాణాలతో తెచ్చివ్వండి’ సార్ అంటూ ఆ తల్లి రోదిస్తూ వైద్యులను నిలదీసిన తీరు అందరి హృదయాలను కదిలించింది. వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన రాజేశ్- సరిత దంపతుల కుమారుడు అహరన్ కుమార్(5)కు వాంతులు అవుతున్నాయని గురువారం రాత్రి 11 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. స్టాఫ్ నర్సులు బాలుడిని పరిశీలించి డ్యూటీ డాక్టర్‌కు సమాచారం ఇచ్చి ఫ్లూయిడ్స్ పెట్టారు. తదుపరి కొన్ని గంటలు గడిచినా వైద్యుడు మాత్రం వచ్చి బాలుడిని పరీక్షించలేదు. వైద్యుడు ఎందుకు రావడం లేదని వారు సిబ్బందిని ప్రశ్నించినా సరైన స్పందన రాలేదు. శుక్రవారం వేకువజామున ఈ చిన్నారి మృతిచెందాడు.

వైద్యుడు పరీక్షించి సరైన చికిత్స చేయకపోవడం వల్లే బాలుడు మృతిచెందాడని బాధిత కుటుంబ సభ్యులతోపాటు బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. డ్యూటీలో ఉన్న వైద్యుడి నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతిచెందాడని, సదరు వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ఉద్రిక్తత నెలకొనడంతో సీఐ మహానంది, హెచ్‌సీ ఆశోక్‌కుమార్ అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. వైద్యుడి నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు మృతిచెందినట్లు రాజేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై డీసీహెచ్ఎస్ డేవిడ్ సెల్వన్, స్థానిక వైద్యాధికారి వెంకటస్వామి చౌదరి విధుల్లో ఉన్న నర్సులు, వైద్యుడు ఇస్మాయిల్‌ను విచారించి నివేదికను ఉన్నతాధికారులకు పంపి తగు నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

# ఏమమ్మా పీడీ నువ్వా.. నేనా

)అనంతపురం (మనసులోమాట)సెప్టెంబర్27: ‘ఏమమ్మా.. పీడీ నువ్వా.. నేనా? బ్యానర్, ఆహ్వాన పత్రికలో అలా ఎలా రాయించుకున్నావ్. ఏంటిది.. ఇలా ఎందుకు చేస్తున్నావ్’.. అంటూ ఉరవకొండ సీడీపీఓ బీఎన్ శ్రీదేవిని ఐసీడీఎస్ పీడీ నాగమణి నిలదీశారు. మేడమ్.. అది నాకేం సంబంధం. వాళ్లు (ఎస్కేయూ) రాసుకుంటే నేనేం చేయాలి’.. అంటూ శ్రీదేవి సమాధానం ఇచ్చారు. ఫోన్‌లో వాదించుకున్న ఈ వ్యవహారంతో వివాదం తలెత్తింది. ఈ తతంగం ఉమ్మడి జిల్లా ఐసీడీఎస్ శాఖ మొత్తానికి పాకి చర్చకు దారి తీసింది. శ్రీదేవి ఉరవకొండ సీడీపీఓ. మొన్నీమధ్యనే ఒక ఏడాది డిప్యుటేషన్‌పై మిషన్ శక్తి-వాత్సల్య సమన్వయకర్తగా నియమించారు. ఎస్కేయూ అనుబంధ మహిళా అధ్యయన కేంద్రం సారథ్యంలో శుక్రవారం పులే భవన్‌లో ‘జాతీయ పోషణ్ మాసోత్సవ్’ కార్యక్రమం జరిగింది. హాజరైన అతిథుల జాబితాలో బీఎన్ శ్రీదేవి పేరును కూడా ముద్రించారు. ఈమె ఉరవకొండ సీడీపీఓ లేదా మిషన్ శక్తి సమన్వయర్తగా ముద్రించాలి. కానీ.. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారిగా (పీడీ) ఆమె ఫొటోతో సహా ముద్రించడం విశేషం. ఆహ్వాన పత్రికలోనూ అదే తరహాలో ఉంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత అసలు




విషయం పీడీకి తెలిసింది. శ్రీదేవికి పీడీ నాగమణి ఫోన్ చేసి పైవిధంగా అడిగినట్లు తెలిసింది. ఫోన్‌లోనే ఇద్దరూ వాదించుకున్న వ్యవహారం బయటకు పొక్కింది.

# వర్షాకాలం వస్తే పట్టణాలు వణుకుతున్నాయి

(మనసులోమాట)సెప్టెంబర్27:వర్షాకాలం వస్తే పట్టణాలు వణుకుతున్నాయి. పలు ప్రాంతాల్లో సాధారణ ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవించాల్సి వస్తోంది. ఎప్పుడు వాగు పొంగుతుందో, ఎటువైపు ముంచుతుందో తెలియని పరిస్థితి. ఏమాత్రం నీరొచ్చినా ఇళ్లు మునగడంతో జీవనోపాధి కరవై రోడ్డు పాలు కావాల్సి వస్తోంది. నీటిలో సర్వం కోల్పోవాల్సి వస్తోంది. వరదతో ప్రాణాలకూ ముప్పు పొంచి ఉండడంతో భయాందోళన చెందుతున్నారు. ఇటీవల రాయచోటిలో నలుగురు మృత్యువాడ పడిన ఘటనే అందుకు ఉదాహరణ. బాధితుల బాధలు చూసి ఇక ఈ కష్టాలు ఉండవంటూ హామీల వర్షం కురిపించి నాయకులు, అధికారులు వెళ్లిపోతున్నారు. తర్వాత కార్యాచరణ లేకపోవడంతో బాధితుల కష్టాలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయి. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వానలు కురవనుండడంతో భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు.జిల్లా కేంద్రమైన రాయచోటిలోని మాండవ్య నది ఇది. ఈ నది పట్టణ ప్రారంభ ప్రాంతం ఎగువ అబ్బవరం నుంచి లక్ష్మీపురం, గాలివీడు రోడ్డు, పాత రాయచోటి, బండ్లపెంట, మాసాపేట, చెన్నముక్కపల్లె మీదుగా దిగువ అబ్బవరం వరకు పట్టణ పరిధిలో విస్తరించింది. నదిలో ఏటా వర్షాకాలంలో ఈ నది ప్రవహిస్తుంది. రక్షణ గోడ లేకపోవడంతో పేదలు నది ఒడ్డున నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రవాహ సమయంలో ఎగువ ప్రాంతంలో కురిసే వర్షానికి ఉప్పెనలా ప్రమాదం ముంచుకొచ్చి ఇళ్లలోకి నీరు



చేరుతోంది. కొన్ని నివాసాల గోడలు కూలగా మరికొన్నింటిలోని సామగ్రి ఏటిపాలవుతోంది. ఇక్కడ రక్షణ గోడ నిర్మించి ఆదుకొంటామని గత 15 ఏళ్లుగా నేతలు హామీలు ఇస్తున్నా ఆచరణకు నోచుకోలేదు. నివాసాల మధ్య విస్తరించిన ఈ చిత్రం బాహుదా నదీ తీరం. మదనపల్లెలోని బెంగళూరు బస్టాండు, బాపనకాలువ, మేదరవీధి, ఆంజనేయులు గుడి వీధుల మీదుగా ఆర్టీసీ బస్టాండు, రాంనగర్, జీఎంనగర్ ప్రాంతాల్లో సుమారు 2 కిలో మీటర్ల మేర నది విస్తరించింది. వర్షం వచ్చిందంటే 30 వేల క్యూసెక్కులు నీరు ప్రవహిస్తుంది. ఇటీవల ఆక్రమించడంతో 10 వేల క్యూసెక్కుల నీరు కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఏమాత్రం నీరు వచ్చినా మునక తప్పదు.చెత్తాదారంతో నిండిపోయిన ఈ ప్రాంతం రాజంపేటను ముంచెత్తే చక్రాల మడుగు. ఎగువ నుంచి వచ్చే పుల్లంగేరు ఉప్పొంగి చక్రాల మడుగుకు చేరుతుంది. ఈ నీరు రోడ్డుపైకి పొంగి పట్టణంలోని శ్రీరాంనగర్, పాత బస్టాండు ప్రాంతాలు నీట మునుగుతాయి. 20 ఏళ్ల కిందట చిన్న పిట్ట గోడ నిర్మించారు. ఆక్రమణలతో ఆ గోడ కనుమరుగైంది.

# రౌడీలు వేసేదెవరు బేడీలు



కడప(మనసులోమాట)సెప్టెంబర్27:తాలూకా ఠాణా పరిధిలోని ఓ రౌడీషీటర్ ఓ హత్య కేసులో నిందితుడు.. స్థానికంగా ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. నడిరోడ్డుపై ఓ వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఇది వరకే అతనిపై రౌడీషీట్ ఉంది. పోలీసులు పట్టించుకోకపోవడంతో హల్‌చల్ చేస్తున్నాడని స్థానికులు వాపోతున్నారు.పది రోజుల కిందట భగత్‌సింగ్‌నగర్‌లో ఓ రౌడీషీటర్ స్థానికంగా ఉన్న అయిదేళ్ల పాపపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అతనిపై రౌడీషీట్ ఉన్నప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడంతో మరింత రెచ్చిపోయి దారుణాలకు పాల్పడుతున్నాడు.కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప సబ్ డివిజన్ పరిధిలో 500 రౌడీషీటర్లు ఉన్నారు. వీరిలో అత్యధికంగా వీఎన్‌పల్లెలో 105 మంది ఉన్నారు. మొన్న నెల్లూరు జిల్లాలో శ్రీకాంత్, అరుణ దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు ఆయా ఠాణాల పరిధిలోని రౌడీషీటర్లపై నిఘా పెంచారు. అందులో భాగంగా వైఎస్సార్ కడప జిల్లాలో కూడా రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు నిఘా ఉంచారు. కొత్తగా వచ్చిన ఎస్పీపైనే జిల్లా ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కడప కేంద్ర కారాగారంలో ఉన్న రౌడీషీటర్లు అక్కడ నుంచే కథ నడిపిస్తున్నట్లు ఇటీవల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలా కాకుండా కూటమి ప్రభుత్వంలో ఎవరైనా రాజకీయ నాయకులు పోలీసులకు రౌడీషీటర్ల తరపున ఫోన్లు చేస్తే ఏం చేయలేమని చెప్పడంతో నాయకులు సైతం నిస్సహాయత స్థితిలో ఉండిపోతున్నారు. ఇటీవల తాలూకా ఠాణా పరిధిలో ఓ రౌడీషీటర్ పట్టపగలు రెచ్చిపోయిన దాఖలాలున్నాయి. రౌడీషీట్ ఉన్నప్పటికీ ఏమాత్రం భయపడకుండా మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించకుంటే సమస్యలు తప్పవు.

రాజకీయ(మనసులోమాట)సెప్టెంబర్27:: నాయకులను చూసి.. జిల్లాలో కొంతమంది రౌడీషీటర్లు రాజకీయ నాయకుల అండదండలు చూసుకుని రెచ్చిపోతున్నారు. సెటిల్‌మెంట్లు, భూదందాలు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. కొందరు నాయకులు తమ స్వలాభం కోసం యువతను దగ్గర పెట్టుకుని వారితో కావాల్సిన పనులు చేయించుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. పోలీసు అధికారులు రౌడీషీటర్ల విషయం కఠిన చర్యలు తీసుకోకుంటే సమాజంలో దారుణాలు జరుగుతాయని ప్రజలంటున్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నట్లు సమాచారం.

# ఆదోనిలో భారీ వర్షంజలమయమైన లోతట్టు కాలనీలు

కర్నూలు (మనసులోమాట)సెప్టెంబర్27:జలమయమైన లోతట్టు కాలనీలు కర్నూలు జిల్లా ఆదోని పట్టణాన్ని వర్షం ముంచెత్తింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేని వర్షం కారణంగా రాంజలి చెరువు పొంగిపొర్లుతోంది. ఇటు వర్షపు నీరు అటు రాంజలి చెరువు నీటితో లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో జనం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ప్రధాన రోడ్లపై సైతం వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. 126.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. పురపాలక కమిషనర్ కృష్ణ వరద నీటిలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పొంగిపొర్లుతున్న రామదల చెరువు ఆదోని పట్టణంలో అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని రామదల చెరువు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వర్షపు నీరు చేరి చెరువుకు సమీపాన ఉన్న కాలనీలన్నీ జలమయమయ్యాయి. దీంతో ఇళ్లల్లోకి వర్షం నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం



# అభయహస్తం బాండ్ పేపర్లు.. చెల్లని గవ్వలు

### మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: 'అభయహస్తం' పేరిట అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పంచిన బాండ్ పేపర్లు చెల్లని గవ్వలని ప్రజలకు అర్థమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు అభిప్రాయ పడ్డారు. అభినవ గాంధీల్లా టోపీలు పెట్టుకుని, ఇంటింటికీ వెళ్లి పంచిన గ్యారెంటీ కార్డులు ఇప్పుడు చెల్లని కార్డులయ్యాయని ఎద్దేవా చేశారు. హైదరాబా ద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన పలువురు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి 'కాంగ్రెస్ బాకీ కార్డు' పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.పీసీసీ అధ్యక్షుడిగా నాడు రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమ లు చేస్తామని, వాటికి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిసా-మని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తేశారని మండిపడ్డారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో ప్రచారం చేయించి భంగపడ్డారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా వారిద్దరూ స్పందించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించాలన్నారుఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 'అవ్వకు కోడలికి పింఛన్ అన్నారు. రైతుకు, కౌలు రైతుకు భరోసా అన్నారు. కానీ, ఏ ఒక్క హామీనీ అమలు చేయ లేదు' అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, కటింగ్ మాస్టర్ అయ్యారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రారంభించిన అభివృద్ధి పనులకు రిబ్బన్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులుగా చొప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.ప్రజా సమస్యలు చర్చించేందుకు పది రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము డిమాండ్ చేస్తే, కేవలం ఒక్కరోజు కాళేశ్వరం ఎత్తిపోతలపై సమావేశం పెట్టి కాంగ్రెస్ సభ్యులు పారిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలను ఏమార్చడం తప్ప, సీఎం రేవంత్ రెడ్డికి తెలిసిన విద్య ఏదీ లేదని విమర్శించారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఇంటింటికీ తిరిగి గ్యారెంటీ కార్డులను పంచిందని, నేడు బీఆర్ఎస్ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నదని వివరించారుఆ బాకీలను గుర్తుచేస్తూ 'స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి' అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన 5 డీఏలు పెండింగ్, పీఆర్సీ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఆటో కార్మికులకు ఆర్థికసాయం అందిస్తామని తర్వాత సర్కార్ ముఖం చాటేసిందని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట సాయం చేస్తామని వ్యవసాయ కూలీలను మోసం చేసిందని నిప్పులు చెరిగారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుందని చెప్పారు.


# 117 ఏండ్ల కింద ఇదే రోజు.. మూసీ జలప్రళయం

**నాటి ఘోర విపత్తులో 15 వేల మంది మృతి**

**నిరాశ్రయులైన దాదాపు 2 లక్షల మంది జనాభా**

**ఉస్మానియా దవాఖానా ఆవరణలోని చింతచెట్టు ఎక్కి ప్రాణాలు రక్షించుకున్న 150 మంది**

**వరద నివారణకు జంట జలాశయాలు నిర్మించిన నిజాం నవాబు**



హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27:అది 1908 సెప్టెంబర్ 28 అర్ధరా త్రి.. పొద్దంతా పనుల్లో నిమగ్నమై.. రాత్రికి ఇంటికి చేరిన ప్రజలు గాఢనిద్రలో ఉన్నారు. ఒక్కసారి వారి జీవితాలపై మూసీ విరుచుకుపడింది. జలప్రళయాన్ని సృష్టించి అభాగ్యుల ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటన జరిగే నేటికి 117 ఏండ్లు గతించింది. మళ్లీ భాగ్యనగరంలో కుండపోత వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుమూసీ పరీవాహక ప్రాంతంలో అనేక అక్రమ కట్టడాలు వెలయడంతో నీటి ప్రవాహానికి అనేక ఇబ్బందులు ఎదు-రవుతున్నాయి. వరద నీటి ఉధృతిని కట్టడి చేసేందుకు నిర్మించిన జంట జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తే, పరీవాహక ప్రాంతాలన్నీ అతలాకుతలమవుతున్నాయిరోడ్లు కాల్వలను తలపిస్తుండగా. వరద నీటితో పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇండ్లు, అపార్ట్‌మెం ట్లు తేడా లేకుండా నీళ్లు చొచ్చుకొని వస్తున్నాయి. జన జీవనం స్తంభించిపోయింది. దీంతో సరిగ్గా ఇదేరోజు అంటే 1908, సెప్టెంబర్ 28న చోటుచేసుకున్న జల ప్రళయం ఘటన భాగ్యనగర్ వాసుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంఅప్పుడేం జరిగిందంటేబంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల హైదరాబాద్‌లో వర్షాలు కురి శాయి. 1908లో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో పడిన భారీ వానలతో మొదట పాలమాకుల చెరువు గట్టు తెగింది. ఆ వరద కత్వ చెరువును చేరింది. ఆ చెరువు కూడా వరద తాకిడికి తట్టుకోలేకపోయింది. గొలుసుకట్టులోని మరోనాలుగైదు చెరువులు కూడా గట్లు తెగాయి. నీళ్లు చందనవఖి డ్యామ్‌ను చేరాయి. డ్యామ్ తెగి నీళ్లు ఫిరంగి నాలాను ముంచెత్తాయి. ఫిరంగి నాలా నుంచి ఈసా నదిని చేరాయిఈసా నది ఉప్పొంగి మూసీ ని చేరింది. మూసీ ఉగ్రరూపం దాల్చి హైదరాబాద్ చరిత్రలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిం ది. 1908 సెప్టెంబర్ 27న ఉదయం 11 గం టలకు మూసీ నది నీటి మట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. అంతకు రెండు రోజుల కింద చిన్నచిన్న చినుకులుగా మొదలైన వర్షం.. మహోగ్రరూపం దాల్చిం ది. 1908 సెప్టెంబర్ 28 రాత్రి 15.38 సెంటిమీటర్లుగా కురిసిన వర్షానికి భాగ్యనగరం అతలాకుతలమైంపరీవాహక ప్రాంతంలోని చెరు వులన్నీ నీటితో నిండిపోయాయి. శంషాబాద్ ఏరియాలో ఒక్కరోజే 12.05 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. మూసీనది రెండు ఒడ్డుల మధ్య దూరం 700 అడుగులే అయి నా, వరదల సమయంలో కిలోమీటర్‌కు మించి ప్రవహించింది. మూసీ నీళ్లు ఏరులై పారి సెప్టెంబర్ 28న అర్ధరాత్రి జల విల యం సృష్టించాయి. ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్ ఉన్న ప్రాంతంలో ఆనాడు 200 మంది గల్లంతయ్యారుప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీసిన కొందరు రాజభవ నాల్లో తలదాచుకున్నారు. మూసీ నది వరదలు మనుషుల ప్రాణాలు, ఆస్తులతో పాటు చారిత్రాత్మక ప్రాధాన్యం కలిగిన తెలంగాణ వారసత్వ సంపదను దెబ్బతీశాయి. భారీగా వరద నీరు చేరి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. వరదల్లో చిక్కుకొని వేలాది మంది జలసమాధి అయ్యారు. గోడలు, చెట్లు ఎక్కినా తప్పించుకోలేకపోయారు. అప్పుడు కేవలం 48 గంటల్లోనే 15 వేల మంది ప్రాణాలు కోల్పోయార36 గంటల వ్యవధిలోనే 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నగరంలో ఉన్న మూడు వంతెనలు (అఫ్జల్, ముస్సాలం జంగ్, చాదర్ ఘాట్) తెగిపోవడంతో.. పురానాఫూల్ వంతెన మాత్రమే నగరంలోని రెండు ప్రాంతా ల మధ్య అనుసంధానమై ఉంది. సెప్టెంబర్ 28న మూసీనది 60 అడుగుల ఎత్తులో ప్రవహించడంతో అఫ్జల్‌గంజ్ వద్ద నీటి మట్టం 11 అడుగులకు చేరింది. వర్షం నీరు చాదర్‌ఘాట్ దాటి అంబర్‌పేట్ బురుజు వరకు, అటు చార్మినార్ దాటి శాలిబండ వరకు ప్రవహించాంవందల సంఖ్యలో జనం పేట్లబురుజుపైకి ఎక్కారు. కానీ రెండు గంటల్లోనే పేట్లబురుజు నీటి ప్రవాహానికి కొట్టుకోపోవడంతో వందల మంది ఆ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఆ రోజు సా యంత్రానికి గానీ వరద ఉధృతి తగ్గలేదు. అప్పటి ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ నిరాశ్రయుల కోసం అనేక సహాయక చర్యలు ప్రారంభించి, తమ సంస్థానాల్లోని భవనాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించా డు. అనేక వైద్య, అన్నదాన శిబిరాలు ప్రారంభించారుదాదాపు 2 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అనధికారికంగా మృ తుల సంఖ్య ఎక్కువే ఉండొచ్చు. అప్పట్లో హైదరాబాద్ జనాభా దాదాపు 5 లక్షలు. ఆ ప్రకారం చూస్తే, ఆనాటి మూసీ వరదలు నగరంలోని దాదాపు సగం జనాభాను నిరాశ్రయులను చేశాయి. కోల్సావాడి ప్రాంతం మొత్తం ఓ ద్వీపంలా మారి తర్వాత కొట్టుకుపోయింది. హుస్సేనీ ఆలం, షమీ గంజ్, భద్రి అలావా, ఝూన్సీమీయా బజార్, జామ్‌భాగ్, దారుల్‌షిఫా, గౌలిగూడ, అఫ్జల్‌గంజ్, బేగం బజార్ ఇలా అనేక ప్రాంతాలు నీట మునిగాయి. బ్రిటిష్ రెసిడెన్సీ ఆర్చ్ కూడా సగం వరకు మునిగింది.పస్తుతం దీన్ని కోఠి ఉమెన్స్ కాలేజీ (చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా) గా పిలుస్తున్నా రు. ప్రజలను కాపాడేందుకు వెళ్లిన దాదాపు 90 సైనికులు ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ తన రూపం కోల్పోయింది. ప్రకృతి ప్రకోపం వల్లే ఇలా జరిగిందని పూ జారులు చెప్పడంతో.. ముస్లీం రాజైనప్పటికీ మహబూబ్ అలీఖాన్ మూ-సీనది వద్దకు చేరుకొని గంగమ్మకు పూజలు చేశారు. సారెను సమర్పించారు.ముత్యాలతో నిండి న బంగారు ఆభరణాలను గంగమ్మకు కానుకగా ఇచ్చారని చెబుతారు. తమ ప్రాంతాన్ని, కాపాడాలని, వెనక్కి తగ్గాలని కోరారని ప్రతీ తి. సెప్టెంబర్ 29 సాయంత్రానికి వరద ఉధృ తి తగ్గింది. అప్పుడు ఎక్కడ చూసినా శవాలే దర్శనమిచ్చాయి. ఇది కేవలం హైదరాబాద్‌కు సంబంధించిన లెక్కలే. ఇక రంగారెడ్డి, మేడ్చల్, శంషాబాద్, వికారాబాద్ లెక్కలు చూస్తే ఇంకా ఎక్కువే ఉం టాయని చరిత్రకారులు చెబుతారుమేకలు, కోళ్లు, పశువుల సంఖ్యకు లెక్కేలేదు. 788 చెరువులు తెగిపోయాయి. 860 చదరపు మైళ్ల విస్తీర్ణాన్ని వరద ప్రభావితం చేసింది. మూసీ ఉత్తరం వైపు రెండు కిలోమీటర్లు, దక్షిణం వైపు ఒక కిలోమీటర్ వరకు తుడిచిపెట్టేసింది. పురానాఫూల్ వంతెన ఈ విషాదానికి సాక్షిగా నిలిచింది. చనిపోయిన వేలాది మందితో మృత్యుఘోష వినిపిస్తే, బతుకి ఉన్న వారి ఆకలికేకలతో నగరమంతా విషాదగీతంగా మారింది. ఖజానా నుంచి ఆరో నిజాం 50 లక్షలు కేటాయించారఅప్పటి ప్రధాని కిషన్ పర్షాద్ లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. కొందరు వ్యాపారులు స్వచ్ఛం దంగా విరాళాలు ప్రకటించారు. అప్పట్లోనే దాదాపు కోటి రూపాయలు విరాళంగా వచ్చాయి. చుట్టుపక్కల నుంచి ధాన్యం, కూరగాయలు వచ్చేవి. ఆరో రాజు మీర్ మహబూబ్ అలీఖాన్ నగరమంతా తిరిగి విషాద పరిస్థితిని కళ్లారా చూసి కన్నీరు పెట్టుకున్నారు. ఆయా ప్రజల మత ఆచారాల ప్రకారం అంతిమ దహన సంస్కారాలు చేయించారు. ఈ ఘటన నైటింగల్ ఆఫ్ ఇండియాగా పేరొందిన సరోజిని నాయడు 'టియర్స్ ఆఫ్ ఆసిఫ్' పేరుతో ఓ హృదయ విదారక గేయాన్ని కూడా రాశారు.150 మంది ప్రాణాలు కాపాడిన చింతచెట1908 నాటి వరదలు భాగ్యనగరాన్ని జలదిగ్బందం చేశాయి. వరదల సమయంలో మూసీనదికి ఉత్తరం వైపు ఉన్న ఓ ఉద్యానవనంలో ఓ భారీ చింతచెట్టుపైకి ఎక్కిన 150 మంది తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అనంతర కాలంలో ఆ ప్రాంతంలో ఉస్మానియా హాస్పిటల్‌ను నిర్మించారు. అనంతర కాలంలో రోడ్డు విస్తరణ సమయంలో దారికి అడ్డంగా ఉందని ప్రభుత్వం ఈ చింత చెట్టును నరికేస్తానంటే అక్కడి ప్రజలు అడ్డుకున్నారు. ఇప్పటికీ ఈ చెట్టు ఉస్మానియా దవాఖాన పరిధిలో ఉంటుందిజంట జలాశాయాల నిర్మాణం..భారీ వరదల అనంతరం అప్పటి ఆరో నిజాం మహబూబ్‌అలీఖాన్, ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మళ్లీ అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ప్రజల పక్షాన నిలబడటంలో ప్రజాస్వామిక ప్రభుత్వాల కంటే కూలీన ప్రభుత్వాలే వరద బీభత్సానికి తీవ్రంగా చలించారు. 1908 మూసీ విలయం సంభవించిన రెండేండ్లకే హైదరాబాద్‌పై తీవ్రమైన ప్లేగు మహమ్మారి ముప్పేటా దాడి చేసింతీవ్రమైన ప్రాణనష్టం జరిగింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ మూసీ వరదల తర్వాత ప్రళయాన్ని ఎదుర్కొనేందుకు అప్పటి నిజాం ప్రభువు మహబూబ్ అలీఖాన్ ప్రసిద్ధ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ-్వరయ్యను పిలిపించి నగరంలో ప్లానింగ్ బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్‌కు పశ్చిమ ప్రాంతంలో ఉన్న గండిపేట చెరువు వద్ద ఓ రిజర్వాయర్‌ను నిర్మించాలని భావిం చి 1913, మార్చి 24న పునాది వేశారు. 1920లో నిర్మా ణం పూర్తయ్యింఇదే ప్రస్తుత ఉస్మాన్‌సాగర్. దీనికి సమాంతరంగా 20 కిలోమీటర్ల దూరంలో మరో రిజర్వాయర్ నిర్మా ణం చేపట్టారు. 1927లో ఇది పూర్తయ్యింది. దీనికి ఉస్మాన్ అలీఖాన్ కుమారుడు హిమాయత్ అలీఖాన్ పేరు మీదుగా హిమాయత్ సాగర్‌గా పేరుపెట్టారు. రెండు రిజర్వాయర్లను మూసీ వరదలను నియంత్రించ డానికి నిర్మించారు. హైదరాబాద్ నగర ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతోనూ ఈ బ్యారేజ్‌లు నిర్మించారుఅలా హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడటానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య పరిష్కార మార్గం చూపగా, నిజాం రాజ్యంలోని ఇంజినీర్లు మహ్మద్ హుస్సేన్, హైదరాబాద్‌లోని చెరువుల్లో పూడికతీత తీయించారు. ఇప్పుడు భాగ్యనగర జనాభా కోటి దాటింఅప్పటి వరద ఉధృతిని నివారించేందుకు నిర్మించిన జంట జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తేనే భాగ్యనగరం అతలాకుత లమవుతుంది. భూకబ్జాదారుల కారణంగా కుంచించుకోపోయిన మూసీ నది.. నగర ప్రజలపై ప్రకోపం చూపిస్తోంది. 1908 నాటి పరిస్థితే మళ్లీ నెలకొంటే జరిగే నష్టం ఊహించుకోడానికే భయానకంగా ఉంటుంది.

# ముంచెత్తిన మూసీ

**నీట మునిగిన చారిత్రక శివాలయం, హిందూ శ్మశానవాటిక**

**పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు**

హైదరాబాద్ సిటీ బ్యూరో, సెప్టెంబర్ 27 (విజయక్రాంతి): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షా లకు హైదరాబాద్ నగరం అస్తవ్యస్తమైంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు జంట జలాశ-యాల్లోకి వరద పోటెత్తింది. శుక్రవారం రాత్రి 8 గంటల తర్వాత పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. ఉస్మాన్‌సాగర్‌కు చెం దిన 15 గేట్లను ఏకంగా 9 అడుగుల మేర ఎత్తి 35,000 క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు విడుదల చేశారుహిమాయత్‌సాగర్ నుంచి కూడా 21,450 క్యూసెక్కుల నీటిని వదలడంతో, మూసీలోకి ఒక్కసారిగా 36,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. దీంతో లంగర్‌హౌస్‌లోని బాపుఘాట్ వద్ద మూసీ వరద ఉధృతికి మూసారాంబాగ్, చాదర్‌ఘాట్ లోలెవల్ వంతెనలు పూర్తిగా నీట మునిగాయి. మూసారాంబాగ్ పాత వంతెనపై 10 అడుగుల ఎత్తున, చాదర్‌ఘాట్ వంతెనపై 6 అడుగుల ఎత్తున వరద ప్రమాదకరంగా ప్రవహించిందిఈ ప్రవాహానికి మూసారాంబాగ్‌లో కొత్తగా నిర్మిస్తు న్న వంతెన స్లాబ్ కోసం ఏర్పాటు చేసిన ఇనుప సామగ్రి మొత్తం కొట్టుకుపోయింది. పురానాపూల్ వద్ద మూసీ 13 అడుగుల ఎత్తులో ప్రవహించడంతో, అక్కడి చారిత్రక శివాలయం, హిందూ శ్మశానవాటిక నీట మునిగాయి. గుడిలో చిక్కుకుపోయిన పూజారి కుటుంబాన్ని అధికారులు అతి కష్టం మీద కాపాడారుపునరావాస కేంద్రాలకు తరలింపహైదరాబాద్‌లోని మూసానగర్, శంకర్‌నగర్, అంబేద్కర్‌నగర్ వంటి బస్తీలు పూర్తి గా జలమయం కావడంతో, వందలాది కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇళ్లు ఖాళీ చేయడానికి నిరాకరిం చిన వారిని పోలీసులు బలవంతంగా సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లారు. మూసారాం బాగ్ బ్రిడ్జి సమీపంలో నీటమునిగిన ఐదు కార్లు, ట్రావెల్స్ బస్సు, బ్రిడ్జి సమీపంలోని వారిని రాత్రి పునరావాస శిబిరాలకు తరలించారకార్లు, వాహనాలను వదిలేసి శిబిరాల కు వెళ్లిపోయిన ముంపు బాధితులు వెళ్లడంతో.. అర్ధరాత్రి నీటిప్రవాహం పెరిగి ఇళ్ల ముందు నిలిపి ఉంచిన వాహనాలు నీట మునిగాయి. మూసారాంబాగ్ వద్ద మూసీలోకి కొన్ని వాహనాలు కొట్టుకుపోయాయి. హైడ్రా సిబ్బంది మూసీ వద్ద కట్టిన తాళ్లు అడ్డుగా ఉండటంతో కొన్ని వాహనాలు నిలిచిపోయాంఊహించిన దానికన్నా ఎక్కువ వర్షాలు: మంత్రి పొన్నంక్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కమిషనర్ ఆర్‌వి కర్ణన్, కలెక్టర్ హరిచందన శనివారం ఉదయం వరద ప్రభావిత ప్రాం తాల్లో పర్యటించారు. చాదర్‌ఘాట్ వంతెన, ఎంజీబీఎస్, పునరావాస కేంద్రాలను పరిశీలించి, బాధితులకు అందుతున్న సహాయం పై ఆరా తీశారమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "ప్రకృతిని ఎదిరించే శక్తి ఎవరికీ లేదు. ఊహించిన దానికన్నా ఎక్కువ వర్షాలు కురిశాయి. సీఎం ఆదేశాలతో ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసు కున్నాం. పునరావాస కేంద్రాల్లో ఆహా రం, పాలు, తాగునీరు అందిస్తున్నాపండగ పూట ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో బస్సులు నడుపుతున్నాం. ఉత్తర తెలంగాణకు జేబీఎస్ నుంచి, వరంగల్‌కు ఉప్పల్ నుంచి, నల్గొండకు హయత్‌నగర్ నుంచి, మహబూబ్ నగర్‌కు ఆరాంఘర్ నుంచి బస్సులు నడుస్తాయి. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు. ప్రతిపక్షాలు ఈ సమయంలో రాజకీయం చేయడం తగదు" అని హితవు పలికారముంపు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్‌హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్, ఎంజీబీఎస్ బస్టాండ్ తదితర ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్య టించి, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. చాదర్‌ఘాట్‌లోని నివాస ప్రాం తాల్లో పర్యటించిన ఆయన, అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలోనే ఉండి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని స్థానికులకు విజ్ఞ ప్తి చేశారవరదలో చిక్కుకుని భవనాలపైనే ఉండిపోయిన వారికి డ్రోన్ల సహాయం తో ఆహార పొట్లాలు అందజేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఎంజీబీఎస్‌ను సంద ర్శించిన కమిషనర్.. మూసీ నది రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో వరద నీరు లోపలికి ప్రవేశించిన ప్రాంతాలను పరిశీలించారశుక్రవారం అర్ధరాత్రి వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయినప్పుడు, హైడ్రా డీఆర్ఎఫ్, పోలీస్, ఆర్టీసీ, జీహెఎంసీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడాన్ని ఆయన అభినందించారు. దసరా సెలవుల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందు లు రాకుండా డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారుఆందోళన వద్దు: జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణనజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముంపునకు గురై న ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ధై ర్యం చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మూసీ ఉధృతి నేపథ్యంలో కమిషనర్ తొలుత మూసారాంబాగ్ వద్ద నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన పనులను పరిశీలించారుఅనంతరం కమిషనర్ అంబర్‌పేట సర్కిల్‌లోని గోల్నాక లంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సం దర్శించారు. కేంద్రంలో అందిస్తున్న భోజ నం, తాగునీరు, వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాధితులకు ఎలాంటి లోటు రాకుం డా అన్ని మౌలిక వసతులు కల్పించాలని, 24 గంటలూ అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



నీట మునిగిన ఎంజీబీఎస్మూసీ వరద మహాత్మాగాంధీ బస్ స్టేషన్(ఎంజీబీఎస్)ను ముంచెత్తింది. బస్టాండ్ లోకి వెళ్లే రెండు ప్రధాన వంతెనలు నీట మునగడంతో, బస్టాండ్ ప్రాంగణం చెరువును తలపించింది. దీంతో వేలాది మంది ప్రయాణికులు అర్ధరాత్రి బస్టాండ్‌లో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి, అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని ఆదేశాలు జారీ చేయడంతో, రెస్క్యూ బృం దాలు తాళ్ల సహాయంతో వారిని బయటకు తీసుకొచ్చాయి. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఎంజీబీఎస్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

బస్సుల దారి మళ్లింపవివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులను దారి మళ్లించినట్లు అధికారులు వివరించారు. ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడ నుంచి వచ్చే బస్సులు దిల్‌సుఖ్‌నగర్ వరకే అనుమతించారు. కర్నూలు, మహబూబ్‌నగర్ నుంచి వచ్చే బస్సులు ఆరాంఘర్ వరకే నడిపేలా చర్యలు చేపట్టారు. వరంగల్, హనుమకొండ నుంచి వచ్చే బస్సులు ఉప్పల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ నుంచి వచ్చే బస్సులు జేబీఎస్ వరకే అనుమతించారు.

# ప్రతి గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు

**అన్నివర్గాలకూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది**
**ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచుతాం**
**స్థానిక ఎన్నికలు, 'జూబ్లీహిల్స్'లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి**
**ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రె స్ నేతలు ఇంటింటికీ వెళ్లి గ్యారెంటీకార్డులు అందించారని, అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత హామీల సంగతే మరచిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గ్యారెంట్‌కార్డులతో కాంగ్రెస్ నేతలు ఎలా మోసం చేశారో వివరించేందుకే బీఆర్ఎస్ ప్రతి గడపకూ వెళ్లి ప్రజలకు 'కాంగ్రెస్ బాకీ కార్డు' అందజేస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధు సూదనాచారితో కలిసి 'కాంగ్రెస్ బాకీ కార్డు' పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రె స్ చేసిన మోసాలే నేడు ప్రజల చేతిలో పాశుపతాస్త్రాలుగా మారాయని అభిప్రాయప డ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారుఅధికారం కోసం అడ్డమైన హామీలి చ్చి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేసిన ప్రభుత్వంపై బీఆర్ఎస్ సమరశంఖం పూరించిందని ప్రకటించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని నమ్మబలికి, 700 రోజులు దాటినా ప్రభుత్వం స్పందించడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందో లెక్కలతో సహా ప్రజలకు వివరిస్తామని స్పష్టం



చేశారు. కాంగ్రెస్ చేసిన మోసాలకు బదులు తీర్చుకునే అవకాశం ప్రజలకు లోకల్ ఎన్నికల ద్వారా వచ్చిందని అభిప్రాయపడ్డారుఇక నుంచి రాష్ట్రస్థాయి బీఆర్ఎస్ నాయకుల నుంచి గ్రామస్థాయి కార్యకర్తల వరకు కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ వెళ్లి పంచుతారని తెలిపారు. మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదే పదే చెప్పారని, ఇప్పుడదే నిజమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే మొదటి కేబినేట్ సమావేశంలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని నాడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఇప్పటివరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని, అయినప్పటికీ రాహుల్‌గాంధీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా భట్టివిక్రమార్క ఇచ్చిన హామీలపై బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెడతామని కోతలు కోశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలుగురించి ప్రశిస్తే మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు. పొరపాటున కాంగ్రెస్‌కు మళ్లీ ప్రజలు ఓటేస్తే రైతుభరోసా కూడా నిలిపివేస్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ అసమ ర్థ పాలన కారణంగా రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు.. ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయ-ఽనీయంగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డు'లోని ప్రతి అక్షరం రేవంత్ సర్కార్ మోసానికి నిలువుటద్దమని అభివర్ణించారు. రైతుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని అడుగడుగునా దగా చేసిందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, దీనిపై ఇప్పటివరకు స్పష్టత లేదని నిప్పులు చెరిగారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న హామీ వందశాతం అమలు కాలేదని విమర్శించారుసన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి సర్కార్ తర్వాత చేతులెత్తేసిందన్నారు. కౌలు రైతులు, రైతు కూలీల కన్నీళ్లను తుడుస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడా ఆ హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా స్పందించడం లేదని మండిపడ్డారుకాంగ్రెస్ బాకీల చిట్టా.. చాంతాడంత'మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. ఒక్కో మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అలా ప్రభుత్వం 22 నెలలకు రూ. 55,000 చొప్పున బాకీ పడింది. కాంగ్రెస్ నేతలు ఆడబిడ్డల వివాహాలకు తులం బంగా ం ఇస్తామని హామీ ఇచ్చారు. వారి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది ఆడబిడ్డలు వివాహం చేసుకున్నాంవారందరికీ ప్రభుత్వం 8 లక్షల తులాల బంగారం బాకీ ఉంది. వృద్ధులకు నెలకు రూ.4,000 చొప్పు న పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. అది కూడా అమలు కాలేదు. అలా 22 నెలల నుంచి ప్రభుత్వం రూ.44,000 చొప్పున బాకీ పడింది. దివ్యాంగుల పింఛను రూ.6,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 22 నెలలుగా వారి బాకీ కూడా అలాగే ఉంది' అని కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్కో హామీని వివరించారురాష్ట్రప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు బాకీ ఉందని, తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులకు 250 గజాల చొప్పున స్థలాల బాకీ ఉందని, విద్యార్థినులకు స్కూటీలు, యువతకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఆటోవాలాలకు రూ.24,000.. ఇలా ఏవైపు చూసినా కాంగ్రెస్ బాకీలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ప్రజల తరఫున గొంతు విప్పుతున్న బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారుతమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత వేధించినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. న్యాయపరంగా పోరాడుతూనే, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ బాకీ కార్డులను తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష భాషల్లో ముద్రించామని, తెలంగాణవ్యాప్తంగా ప్రతి గడపకూ వాటిని చేరుస్తామని తెలిపారు.

# తెలంగాణ భవిష్యత్ మీరే

**19 నెలల్లోనే గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తి చేశాం**
**గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో**
**సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: 'తెలంగాణ భవిష్యత్ నిర్మాతలు మీరు. నవ్విన వాడి ముందు జారిపడ్డట్టు చెయ్యకండి. బాధ్యతతో వ్యవహరించండి. మహారాష్ట్ర, గుజరాత్ మాడల్ కాదు. మనమంతా కలిసి దేశానికి తెలంగాణ మాడల్ చూపిద్దాం. ఇక నుంచి యంత్రాంగాన్ని నడిపించే ఆఫీసర్స్ మీరు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారకొలువుల పండుగ'లో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గ్రూప్-1 కొలువులు సాధించిన అభ్యర్థులకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి సీఎం నియా మక పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా సీఎం మాట్లాడుతూ.. మూడు లక్షల మందితో పోటీపడి 562 మంది యువ కిశోరాలు గ్రూప్ -1 విజేతలుగా నిలిచారని కొనియాడారుతమ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నదని తెలిపారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మి బాధ్యతలు అప్పగిస్తే నమ్మకద్రోహం చేసిందని, చరిత్రలో బీఆర్ఎస్ పాలకులు నమ్మక ద్రోహులుగా నిలిచిపోతారని పేర్కొన్నారు.కవలం 19 నెలల్లో గ్రూప్-1 నియామకాలు పూర్తి చేయడం ఒక రికార్డు అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ గడ్డకు ఓ చరిత్ర, పౌరుషం ఉన్నాయని, కాలం కలిసి వచ్చి ఎన్నికల్లో గెలిచి, గత పాలకులు తాము కారణజన్ములమని భావించారని, కానీ.. ప్రజలకు విశ్వాసఘాతకులుగా మారారని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధిచెప్పారని వ్యాఖ్యానించారు.



**అర్హతలేని వారు టీజీపీఎస్సీ సభ్యులుగా...**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రూప్- 1 పరీక్షలు నిర్వహించలేదంటే, ఆ ప్రభుత్వం ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందో అర్థం చేసుకోవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. ఉమ్మడిపాలనలో 2011లో గ్రూప్-1 పరీక్షలు జరిగాయని, అప్పటి నుంచి మళ్లీ గ్రూప్ -1 పరీక్ష జరగలేదని గుర్తుచేశారు. తమకు తాము ఉద్యమ నేతలని చెప్పుకొన్న బీఆర్ఎస్ నేతలు ఎందుకు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారుటీజీపీఎస్సీ సభ్యులుగా అర్హతల లేని వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిందని, తద్వారా యాదయ్య, కృష్ణయ్య, శ్రీకాంతాచారి, ఇషాన్‌రెడ్డి త్యాగాలను అపహాస్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హతలేని వారు కమిషన్‌లో సభ్యులుగా కొనసాగినందువల్లే.. నాడు పరీక్షల ప్రశ్న పత్రాలు జిరాక్స్ సెంటర్లలో పప్పు బెల్లాల్లా లభ్యమయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసిందని, యూపీఎస్సీ కంటే ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో విశ్రాంత డీజీపీని చైర్మన్‌గా నియమించామని తెలిపారు.

**కేసులు వేసినా, కుట్రలు చేసినా ఓపికతో ఉన్నాం...**

టీజీపీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రం కాదని, తెలంగాణ పునర్నిర్మాణ కేంద్రమని సీఎం అభివర్ణించారు. నాటి పాలకులు ఒక్కో గ్రూప్-1 పోస్టును రూ.2 కోట్లు, రూ.3 కోట్లకు బేరం పెట్టారని ఆరోపించారు. గ్రూప్-1 విజేతలు గుండెపై చేయి పెట్టుకొని చెప్పాలని, వారితో కలిసి తాను కనీసం ఒక్క టీ అయినా తాగలేదని తెలిపారు. గ్రూప్-1కు మోకాలడ్డుతూ కేసులు వేసిన వారి వెనుక ఎవరున్నారో విజేతలు గమనించాలని సూచించారుఎవరు ఎన్ని కుట్రలు చేసినా, కేసులు వేసినా, తప్పుడు ప్రచారం చేసినా తాము ఓపికతో దిగమింగామని, అభ్యర్థుల భవిష్యత్తు కోసం ఆందోళన పడ్డామని తెలిపారు. కోచింగ్ సెంటర్ల కుట్రలను సైతం పసిగట్టాలని, రూపాయి రూపాయి కూడబెట్టుకొని కోచింగ్ సెంటర్లలో ఉండి కష్టపడుతుంటే కొందరు పనిగట్టుకుని నోటిఫికేషన్లను అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి మరీ కేసులు వేయిస్తున్నారని ఆరోపించారదేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉందని, భవిష్యత్తులో జీడీపీ వాటా 10 శాతమవ్వాలని ఆకాంక్షించారు. 2047లో దేశంతోనే కాదు.. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ఉండాలని అభిలషించారు. గ్రూప్ -1 విజేతలు తల్లిదండ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకోవాలని, వారిని బాగా చూసుకోవాలని సూచించారుతల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మీ జీతాల్లోంచి పది శాతం కట్ చేసి వారి ఖాతాల్లో చేస్తాం.. అవసరమైతే అందుకు కొత్త చట్టం తీసుకొస్తాం' అని సున్నితంగా సీఎం హెచ్చరించారు. ఉద్యోగాలు వచ్చిన కొత్తలో ఉద్యోగులు గరం.. తర్వాత నరం.. ఇంకొంత కాలం తర్వాత బేషరం అవుతారనే నానుడి ఉందని, ఆ నానుడిని తిరగరాసే విధంగా గ్రూప్ విజేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## నేడు ఎఫ్‌సీడీఏ భవనానికి శంకుస్థాపన




హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: ప్రపంచస్థాయి ప్రమాణాలతో రాష్ట్ర రాజధానిని ఆనుకుని భారత్ భవిష్యత్ నగరం (ఫ్యూచర్ సిటీ) నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్, కాలుష్య నియంత్రణకు వీలుగా ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూ పొందించింది. ఇందులో భాగంగా ఆదివారం సీ ఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి పునాదిరాయి వేయనున్నారు. రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారుఈ నూతన భవిష్యత్ నగర నిర్మాణానికి ప్రభు త్వం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)ని ఏర్పాటు చేసింది. మొత్తం 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో.. 30 వేల ఎకరాల్లో ఈ అధునాతన సిటీని ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ ఫ్యూచర్ సిటీ 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 7 మం డలాలు, 56 రెవెన్యూ గ్రామాల పరి ధిలో ఉండనుంది. ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేటలో 7.29 ఎకరాల స్థలాన్ని ఎఫ్‌సీడీఏకు కేటాయించారు. అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో.. హైదరాబాద్ మహా నగరానికి పెరుగుతున్న వలసలు, అభివృద్ధికి అనుగుణంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఫ్యూచర్ సిటీ కీలకంగా మారనుంది. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో సరికొత్త ఆర్థిక, సామాజిక కేంద్రంగా దీనిని అభివృద్ధి చేయాలని సీఎం సంకల్పించారు. ప్రపంచ బ్యాంకు, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జైకా) వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటున్నాయి. స్పాంజ్ పార్కులు, అర్బన్ ఫారెస్ట్‌లతోపాటు వాటర్ రీసైక్లింగ్, జీరో డిశ్చార్జ్ ఉండేలా పర్యావరణహిత నగరంగా ఉండే కార్యక్రమాల్ని ప్రభుత్వం ఇక్కడ అమలు చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగుతోలైవ్,లెర్న్,వర్క్, ప్లే కాన్సెప్ట్‌తోపభుత్వం ఈ ఫ్యూచర్ సిటీని లైవ్,లెర్న్,వర్క్,ప్లే కాన్సెప్ట్‌తో అభివృద్ధి చేస్తోంది. ఇక్కడ పరిశ్రమలతోపాటు స్కూళ్లు, హాస్పిటళ్లు, షాపింగ్ సెంటర్లు.. అన్నీ ఒకే ఇంటిగ్రేటెడ్ జోన్‌లో ఉంటాయి. ఫార్మాతోపాటు హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఎడ్యుకేషన్, నాలెడ్జ్ బేస్డ్ పరిశ్రమలు, ఎంటర్‌టైన్‌మెంట్, ఎకో టూరిజం జోన్లుగా ఈ సిటీని విభజించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. మెట్రో ఫేజ్ అనుసంధానమహానగరాలకు అత్యంత ముఖ్యమైనది.. ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ. ఫ్యూచర్ సిటీలో అధునాతన మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లను కలుపుతూ 100 మీటర్ల వెడల్పుతో గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించనున్నారు. రావిర్యాల్ నుంచి అమన్‌గల్‌కు రేడియల్ రోడుఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాల్ (టాటా ఇంటర్చేంజ్) నుంచి త్రిబుల్ ఆర్ అమన్‌గల్ (రతన్ టాటా రోడ్) వరకు గ్రీన్‌ఫీల్ రేడియల్ రోడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం 41.50 కి.మీ.ల మేర నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాల్ టాటా ఇంటర్చేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.20 కి.మీ.లు, రెండో దశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి అమన్‌గల్ వరకు 22.30 కి.మీ.ల చేపట్టనున్నారు. ఈ రోడ్డు 14 గ్రామాల గుండా వెళ్తుంది. ఈ ప్రాజక్టును రూ.4,621 కోట్లతో చేపట్టనున్నారు. ఈ రోడ్డు ఓఆర్ఆర్, త్రిబుల్ ఆర్‌ను నేరుగా కలిపి, దక్షిణ జిల్లాలకు ప్రయాణ సమయం తగ్గిస్తుంది. ప్రస్తుత మార్గాలపై రద్దీ తగ్గుతుంది.

## రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంతోనే మూసీకి వరదలు




హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: రూ.1.50 లక్షల కోట్లను దోచేందుకే హైదరాబాద్ ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి మూసీ వరదలో ముంచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ కిరాతక మనస్తత్వం తోనే వేలాది ప్రజల ఇండ్లు, ఆస్తులు మూసీ వరద లో చిక్కుకున్నాయని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు వరద ము ప్పును తగ్గించేందుకు వందేళ్ల కిందట నిజాం ప్రభుత్వం నిర్మించిన ఉస్మాన్‌సాగర్, గండిపేట చెరువులను వాతావరణ శాఖ హెచ్చరిక లు రాగానే ఖాళీ చేసి మూసీ వరద నీటిని నిల్వ చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కానీ మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో దోపిడీకి పాల్పడేందుకు ఆ ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేయాలన్న దురుద్దేశంతో రేవం త్‌రెడ్డి ఆ చెరువులను ఖాళీ చేయించలేదని ఆరోపించారు.ందుకే చరిత్రలో తొలిసారి గా ఇమ్లీబన్ బస్టాండ్‌ను వరద ముంచెత్తిందన్నారు. కొడంగల్‌లో వస్తు న్న వ్యతిరేకతను గుర్తించిన రేవంత్ రెడ్డి, రాబోయే ఎన్నికల్లో వేరే నియోజకవర్గం నుం చి పోటీ చేయడం ఖాయమన్నారు. రాష్ట్రానికి సీఎం రేవంత్ అయినా కొడంగల్‌కు మాత్రం ఆయన సోదరుడు తిరుపతి రెడ్డియే ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. కనీసం కౌన్సిలర్ కూడా కాని తిరుపతిరెడ్డికి కలెక్టర్లు, ఎస్పీలు వంగి దండాలు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్ కట్టించిన భవనాలు, ఫ్లై ఓవ ర్లు, బ్రిడ్జిలకు రిబ్బన్ కట్ చేయడానికి రేవంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి జేబులో కత్తెరలు పెట్టుకొని తిరుగుతున్నారని, అయితే కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**కొడంగల్ ఏమైనా రేవంత్ జాగీరా..**

కొడంగల్ ప్రజలు భిక్షమేస్తే ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్‌రెడ్డి, ఆ కొడంగల్ గురించి అసెంబ్లీలో అడ్డదిడ్డంగా మాట్లాడారని మండిపడ్డారు. అల్లుడి ఫ్యాక్టరీ కోసం భూములు గుంజుకొని రైతుల పొట్టగొడుతుంటే చూస్తూ ఊరుకోబోమని, 'కొడంగల్ ఏమైనా రేవంత్ జాగీరా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. రాహుల్, రేవం త్, భట్టి సంతకంతో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరెవరికి ఎంతెంత బాకీ ఉన్నదో చెబుతూ తాము 'కాంగ్రెస్ బాకీ కార్డు'ను తయారు చేశామన్నారుస్థానిక ఎన్నికల్లో ప్రచారం కోసం ఇంటింటికీ వచ్చే కాంగ్రెస్ నేతలకు ఈ కార్డును చూపించి, బాకీ కట్టిన తరువాతే ఓటు అడగాలని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు

## చదువుతోపాటు నైపుణ్యాలుంటేనే భవిష్యత్



హైదరాబాద్ సిటీ (మనసులోమాట) సెప్టెంబరు 27: తెలంగాణ యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక అడుగు వేసింది. సంప్రదాయ ఐటీఐలను, ఆధునిక పరిశ్రమల అవసరాలకు దీటుగా తీర్చిదిద్దిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించా రు. మల్లేపల్లి ఐటీఐలో జరిగిన ప్రధాన కార్యక్రమం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65 ఏటీసీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు పలు వరాలు సీఎం ప్రకటించారు. ఏటీసీల్లో చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2000 చొప్పున స్టైఫైండ్ అందిస్తామని, నైపుణ్యం సాధించిన వారికి విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారుమంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మల్లేపల్లి ఏటీసీని పరిశీలించిన అనంతరం జరిగిన సభలో ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, సాంకేతిక నైపుణ్యమే మన తలరాతను మారుస్తుందికవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశీ ఉద్యోగాలు వస్తాయనుకోవడం అపోహేనని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ఏటీసీలో శిక్షణ పొందితే జర్మనీ వంటి దేశాల్లో నెలకు రూ.3.50 లక్షల జీతంతో ఉద్యోగాలు సాధించవచ్చని ఆయన అన్నారు. ఆటోమొబైల్ పరిశ్రవ-ఽలో విస్తృతంగా ఉద్యోగావకాశాలు ఉన్నా, అందుకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువత రాష్ట్రంలో దొరకడం లేదని పారిశ్రామికవేత్తలు చెప్పారుఈ గ్యాప్‌ను పూడ్చడానికే టాటా టెక్నాలజీస్ సహకారంతో రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. వీటిలో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు వస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. అంతేకాదు, ఈ కేంద్రాలలో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెలా రూ.2,000 స్టైఫైండ్ ఇచ్చే ఆలోచన చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటంతో ఏర్పడిన తెలంగాణలో, పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదమా ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తుంది. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈ రోజుల్లో దేనికీ కొరగాని పరిస్థితి ఏర్పడుతుంది. చదువుకున్న యువత సరైన మార్గంలో పయనించాలి. గంజాయి కేసుల్లో ఎక్కువగా ఇంజనీరింగ్ విద్యార్థులే పట్టుబడటం అత్యంత దురదృష్టకరం. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై, కన్నవారికి కడుపుకోత మిగల్చవద్దు అని ముఖ్యమంత్రి యువతకు హితవు పలికారుఈ కార్యక్రమంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉన్నతాధికారులు, టాటా టెక్నాలజీస్ ప్రతినిధులు పాల్గొన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన సందేశాన్ని వినిపించారు.

## గుణపాఠం నేర్పని భాగ్యనగరం

హైదరాబాద్, (మనసులోమాట) సెప్టెంబరు 27: 2000 సంవత్సరం ఆగస్టు 24 అర్ధరాత్రి హైదరాబాద్‌లోని ఆకాశం భయంకరమైన మబ్బులతో నిండిపోయింది. నల్లటి మబ్బులు గుట్టుచప్పుడు కాకుండా చేరి గర్భంలో కోపాన్ని మోసుకొచ్చాయి. వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఆ నిశబ్దం వెనుక తుఫాను దాగి ఉందని జనాలకు తెలియదు. ఆకాశం చీలినట్టు వరుణుడు ఉగ్రరూపం దాల్చాడఇండ్ల పైకప్పులపై మృత్యు డప్పులు మోగుతున్న తీరు మోత వినిపించింది. నగర చరిత్రలోనే ఏకంగా 24 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. గంటల వ్యవధిలోనే నగర వీధులు నదుల్లా మారాయి. మూసీ నది శరీరంలోని వరద ఉప్పొంగి.. ఏకంగా దేహాన్ని దాటేసింది. హైదరాబాద్ చరిత్రలో ఒక్కరోజే 24 సెంటీమీటర్ల వర్షం కురవడం అదే తొలిసారి. నాటి ఘటనలో ఎక్కువగా బేగంపేట, బేగంబజార్, అఫ్జల్‌గంజ్ తదితర ప్రాంతాలు ప్రభావితమయ్యా ఇండ్లలోకి నెమ్మదిగా నీరు ప్రవేశించి, క్షణాల్లోనే మంచాలు, కుర్చీలతో పాటు జ్ఞాపకాలను తుడిచిపెట్టేసింది. తలుపులు కొట్టుకుపోయాయి. గోడలు కూలిపోయా యి.

## తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన


# నగరాల్లో బంగారం, వెండి ధరలు



తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..బంగారం గురించి.. బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది. కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

# ట్రెండింగ్‌లో స్వదేశీ యాప్ 'అరట్టై'.. వాట్సప్‌నకు పోటీ ఇస్తుందా?

వాట్సప్‌కి ప్రత్యామ్నాయంగా చెన్నైకి చెందిన జోహో కార్పొరేషన్ రూపొందిన మెసేజింగ్ యాప్ 'అరట్టై' ఇప్పుడు ట్రెండవుతోంది. ఈ యాప్ ప్రస్తుతం యాపిల్ యాప్ స్టోర్‌లో సోషల్ నెట్‌వర్కింగ్ విభాగంలో నంబర్-1 స్థానంలో నిలిచింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తాజాగా ఈ యాప్‌ను ప్రోత్సహిస్తూ ప్రజలు వాడాలని పిలుపునిచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ యాప్ వార్తల్లోకెక్కింది.తమిళంలో 'అరట్టై' అంటే 'మాట్లాడుకోవడం' అని అర్థం. టెక్స్ట్ మెసేజులు, ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు పంపడం, వాయిస్/వీడియో కాల్స్ చేయడం, స్టోరీస్, ఛానల్స్ క్రియేట్ చేయడం.. ఇలా పర్సనల్ నుంచి ప్రొఫెషనల్ వాడకానికి ఉపయోగపడేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా తాను జోహోకు మారుతున్నట్లు వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే తాజా కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు వెల్లడించారు. ఇదే తరహాలో 'అరట్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు.ప్రస్తుతం అరట్టై యాప్‌లో కాల్స్‌కు మాత్రమే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉంది. మెసేజులకు ఆ సదుపాయం లేదు. అంటే మీ మెసేజులను థర్డ్ పార్టీ వ్యక్తులు కూడా చూడొచ్చన్నమాట. మున్ముందు దీన్ని తీసుకొస్తారో లేదో చూడాలి. ఇది ప్రైవసీకి అధిక ప్రాధాన్యం ఇచ్చే యూజర్లకు ఆందోళన కలిగించే అంశం. మరోవైపు వాట్సప్




లాంటి గ్లోబల్ దిగ్గజానికి దీటుగా నిలవాలంటే ఈ లోటు భర్తీ చేయాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అరట్టై స్థానిక యాప్‌గా క్రేజ్ సొంతం చేసుకుంటోంది. అప్‌డేట్లు చేసుకుంటూ, కొత్త ఫీచర్లు చేర్చుకుంటూ వెళితే ప్రత్యామ్నాయంగా మారొచ్చని నిపుణులు చెబుతున్నారు.

# పీసీ మార్కెట్‌పై గూగుల్ గురి




మైక్రోసాఫ్ట్, యాపిల్‌తో మొబైల్ అనగానే అందరికీ గుర్తొచ్చేది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్. అంతగా ప్రజాదరణ పొందిన ఈ ఆపరేటింగ్ సిస్టమ్ కేవలం చిన్న డివైజులకే పరిమితం అయ్యింది. పర్సనల్ కంప్యూటర్ల విషయానికొచ్చేసరికి ఇప్పటికీ మైక్రోసాఫ్ట్ విండోస్, యాపిల్ మ్యాక్‌ఓఎస్‌దే హవా. వాటికి పోటీగా గూగుల్ సంస్థ క్రోమ్ ఓఎస్ తీసుకొచ్చి ఓ ప్రయత్నం చేసినప్పటికీ.. పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు పీసీ మార్కెట్‌పై గూగుల్ మరోసారి దృష్టి సారించింది. పీసీల కోసం ఆండ్రాయిడ్ ఓఎస్‌ను సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఆండ్రాయిడ్, క్రోమ్‌ఓఎస్‌ను విలీనం చేయనుంది. హవాయిలో జరిగిన స్నాప్‌డ్రాగన్ సమ్మిట్‌లో గూగుల్ ప్రతినిధి ఈ విషయాన్ని ధ్రువీకరించారు.ఆండ్రాయిడ్, క్రోమ్‌ఓఎస్‌ను మెర్జ్ చేస్తారంటూ ఎప్పటి నుంచో రూమర్స్ వినిపిస్తున్నాయి. స్నాప్‌డ్రాగన్ ఈవెంట్‌కు హాజరైన గూగుల్ ప్రతినిధి రిక్ ఓస్టెర్లో దీన్ని ధ్రువీకరించారు. పీసీల కోసం స్మార్ట్‌ఫోన్‌ల కోసం రెండు వేర్వేరు ఆపరేటింగ్ సిస్టమ్‌లను ప్రస్తుతం అందిస్తున్నామని, ఈ రెండింటినీ విలీనం చేయబోతున్నట్లు వెల్లడించారు. పీసీలకూ జెమినీ, ఆండ్రాయడ్ ఏఐ ఫీచర్లను జోడించబోతున్నట్లు తెలిపారు. కంప్యూటింగ్ కేటగిరీలో ప్రతి ఒక్కరికీ ఆండ్రాయిడ్ సేవలందించేందుకు ఇదో మార్గంగా పేర్కొన్నారు. దీనిపై క్వాల్‌కామ్ సీఈఓ క్రిస్టియానో అమన్ స్పందిస్తూ.. ఈ సాఫ్ట్‌వేర్ వెర్షన్‌ను తాను చూశానని, అద్భుతంగా ఉందంటూ కొనియాడారు. దీనికోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. పర్సనల్ కంప్యూటర్ మార్కెట్‌లోనూ సత్తా చాటేందుకు క్రోమ్‌ఓఎస్‌ను గూగుల్ తీసుకొచ్చింది. ఎంట్రీలెవల్ కంప్యూటర్ల కోసం సులువుగా, వేగంగా సేవలందించడంతోపాటు సెక్యూరిటీ పరంగానూ మెరుగైన సేవలందించేందుకు దీనిద్వారా ఓ ప్రయత్నం చేసింది. ఈ ఓఎస్‌తో పనిచేసే క్రోమ్‌బుక్స్‌లో ఆండ్రాయిడ్ యాప్స్‌ను వినియోగించే సదుపాయాన్నీ తీసుకొచ్చింది. ఇన్ని చేసినా పీసీ మార్కెట్‌లో క్రోమ్ ఓఎస్ వాటా కేవలం 7.3 శాతం దగ్గరే ఆగిపోయింది. విండోస్ మాత్రం 79.8 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మరోసారి పీసీ మార్కెట్‌పై గూగుల్ గురిపెట్టింది. మరోవైపు పర్సనల్ కంప్యూటర్లకు తన చిప్‌సెట్‌లను విక్రయించడం ద్వారా తన మార్కెట్ విస్తరించాలని క్వాల్‌కామ్ భావిస్తోంది.

# రూ.50 వేలతో కంపెనీ ఫాస్టాగ్‌తో హిస్టరీ



పల్లెటూరి నేపథ్యం.. మధ్యతరగతి కుటుంబం.. ఇంజినీరింగ్ పూర్తి చేసి క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరైతే ఆదిలోనే ఎదురుదెబ్బ. కానీ, అతడు కుంగిపోలేదు. తన తెలివితేటలను నమ్ముకున్నాడు. రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. అతడి ఆలోచన నుంచి పురుడు పోసుకున్నదే ఫాస్టాగ్.. నేడు దేశ రహదారులపై టోల్ వసూలులో విప్లవాత్మక మార్పునకు కారణమైంది. కేవలం రూ.50 వేల ఖర్చుతో స్థాపించిన కంపెనీ.. నేడు రూ.కోట్ల టర్నోవర్ సాధిస్తోంది. ఆయనే ఐటెక్ కంపెనీ సీఈఓ అషిమ్ పాటిల్. ఫాదర్ ఆఫ్ ఫాస్టాగ్‌గా వ్యవహరిస్తారు. తాజాగా ఈ కంపెనీ 25 ఏళ్లు పూర్తి చేసుకుంది.అషిమ్ పాటిల్‌ది మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లోని చిన్న గ్రామం. మధ్యతరగతి కుటుంబం. పుణెలో ఇంజినీరింగ్ చదివారు. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత తొలుత క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. టాటా గ్రూపునకు చెందిన కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో ఫెయిలయ్యారు. అలాగని ఉద్యోగం కోసం వెంపర్లాడలేదు. ఏదైనా కొత్తగా చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగారు. తనను తాను నిరూపించుకునేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీపై పట్టు సాధించారు. రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా వస్తువుకు సంబంధించిన సమాచారాన్ని గుర్తించడం ఈ టెక్నాలజీ ముఖ్య ఉద్దేశం. ఈ సాంకేతికతలో ట్యాగ్, ఎంటెన్నా, రీడర్ ఉంటాయి. ట్యాగ్ అనేది సమాచారంతో కూడిన ఒక చిన్న ఎలక్ట్రానిక్ స్ట్రిప్. ఇందులోని డేటా రేడియో వేవ్స్ ద్వారా బదిలీ అవుతుంది. ఎంటెన్నా అనేది ట్యాగ్, రీడర్ మధ్య సమాచార బదిలీకి ఉపయోగపడుతుంది.రూ.50వేలతో కంపెనీ..ఉద్యోగ ప్రయత్నాలు విరమించుకున్న అషిమ్ 2000 సంవత్సరంలో రూ.50 వేల పెట్టుబడితో ఇన్ఫోటెక్ సాఫ్ట్‌వేర్ అండ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించారు. తొలుత లైబ్రరీలో పుస్తకాలకు ఈ టెక్నాలజీని అనుసంధానం చేశారు. అది విజయవంతం అవ్వడంతో తర్వాత ఈ టెక్నాలజీపై మరింత పట్టు సాధించారు. తర్వాత వాహనాల నుంచి పన్ను వసూళ్ల కోసం ఈ టెక్నాలజీని వాడడం ప్రారంభించారు. తర్వాతి కాలంలో అదే ఫాస్టాగ్‌గా రూపాంతరం చెందింది. ఐటెక్ ఆర్‌ఎఫ్ఐడీనే తొలుత ఫాస్టాగ్ సర్టిఫికేషన్ పొందింది. 2014లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి తన ప్రాజెక్ట్‌ను ఆయనకు వివరించారు. ఈ టెక్నాలజీ టోల్ వసూళ్లలో విప్లవాత్మకమైన మార్పునకు కారణమైంది. ఈ ఆర్‌ఎఫ్ఐడీ టెక్నాలజీని కేవలం ఫాస్టాగ్‌కు మాత్రమే పరిమితం చేయకుండా.. కంటెయినర్ ట్రాకింగ్, ఫ్యాషన్, లైఫ్ స్టైల్, జువెలరీ, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, క్లాతింగ్, మానుఫాక్చరింగ్ ట్యాగ్స్‌కూ విస్తరించారు. "ఏదైనా కొత్తగా చేయాలన్న సంకల్పంతో ఆర్‌ఎఫ్ఐడీ టెక్నాలజీ మీద పనిచేశా. అప్పట్లో ఈ టెక్నాలజీ గురించి ఎవరికీ పెద్దగా పరిచయం లేదు. అలా 2000 సంవత్సరంలో రూ.50 వేలతో కంపెనీని ప్రారంభించా. ప్రారంభంలో ఒడుదొడుకులు ఎదుర్కొన్నా. 2009లో ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి పేటెంట్ తీసుకున్నాం. కేంద్రమంత్రి గడ్కరీని ఆకర్షించడంతో ఫాస్టాగ్‌గా రూపుదిద్దుకుంది. ఒక్క ఫాస్టాగ్‌కే కాదు భారత్ నుంచి విదేశాలకు వెళ్లే కంటెయినర్లకు ఎలక్ట్రానిక్ సీల్ కోసం ఈ టెక్నాలజీని వినియోగించాం. మెకానికల్ తాళం స్థానంలో ఎలక్ట్రానిక్ సీల్ వచ్చింది. నేడు 100కు పైగా పోర్టుల్లో ఈ విధానం అమలవుతోంది. ఎగుమతుల్లో వేగం పుంజుకుంది. నేడు రిలయన్స్, టాటా వంటి షోరూమ్‌లలో దుస్తులకూ వీటిని వినియోగిస్తున్నాం. త్వరలో రక్షణ రంగంలోనూ ఈ టెక్నాలజీని వినియోగించబోతున్నాం" అని అషిమ్ పాటిల్ చెప్పుకొచ్చారు.

# 'సిరి'లో కీలక మార్పులకు యాపిల్ తరహా యాప్



' ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ తన పర్సనల్ అసిస్టెంట్ 'సిరి'కి భారీ అప్‌గ్రేడ్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు కోసం ముందస్తు పరీక్షలు చేసేందుకు చాట్‌జీపీటీ తరహా యాప్‌ను రూపొందించింది. వెరిటాస్ అనే కోడ్ నేమ్‌తో రూపొందించిన ఈ యాప్ యాపిల్ ఇంజినీర్లు మాత్రమే ఉపయోగించేలా డిజైన్ చేశారు. దీని ద్వారా సిరి ఏఐ ఫీచర్లను టెస్ట్ చేసి, లోపాలను సరిచేసి 2026లో విడుదలకు సిద్ధం చేయనున్నారు.వెరిటాస్ అంటే లాటిన్‌లో 'నిజం' అని అర్థమని బ్లూమ్‌బర్గ్ వార్తా సంస్థ పేర్కొంది. కంపెనీ ఈ యాప్‌ను అంతర్గతంగా వినియోగిస్తోందని తెలిపింది. ప్రస్తుతం యాపిల్ ఏఐ టీమ్ ఈ యాప్ ద్వారా రియల్- వరల్డ్ చాట్స్‌ను అనుకరిస్తూ.. సిరి సమాధానాల నాణ్యత, ప్రాంప్ట్ స్ట్రాటజీస్, ఎర్రర్ హ్యాండ్లింగ్ లాజిక్ వంటి అంశాలను మెరుగుపరుస్తోంది. ఈ యాప్ కూడా మార్కెట్లో ఉన్న ఇతర చాట్‌బాట్స్‌లానే పని చేస్తుంది. 'లిన్‌వుడ్' పేరుతో అభివృద్ధి చేసిన లార్జ్ లాంగ్వేజ్ మోడల్ ఆధారంగా ఈ యాప్ రూపుదిద్దుకుంది.

నెక్ట్స్-జెన్ సిరి.. భవిష్యత్‌లో ఈ సిస్టమ్‌పై ఆధారపడి పనిచేయనుంది.తొలుత ఐఓఎస్ 18తో నెక్ట్స్-జెన్ సిరిని విడుదల చేయాలని యాపిల్ ప్రణాళిక రచించింది. ఆలస్యం కావడంతో 2026 మార్చిలో మార్కెట్లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాదు, వచ్చే ఏడాది చివరికి సిరి డిజైన్‌కూ మార్పులు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం గూగుల్, శాంసంగ్‌లతో పోలిస్తే ఏఐ రంగంలో యాపిల్ వెనుకబడి ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు ఏఐ సేవలు అందించేందుకు యాపిల్ ఇప్పటికే పలు ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా ఓపెన్‌ఏఐ, క్లాడ్, గూగుల్ జెమిని టీమ్‌లతో చర్చలు జరిపింది. భవిష్యత్తులో ఏఐ ఆధారిత స్మార్ట్ హోమ్ డివైజెస్, వెబ్ సెర్చ్ సేవల్లో కూడా కొత్త ఫీచర్లను తీసుకురావాలని యోచిస్తోంది.

# ఆ కార్లను బయటే పార్కింగ్ చేయండి



ప్రముఖ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కార్లకు సంబంధించి అమెరికన్ యజమానులకు అక్కడి జాతీయ రహదారుల ట్రాఫిక్ భద్రతా విభాగం కీలక సూచన చేసింది. కార్లను గ్యారేజీల్లో పార్కింగ్ చేయొద్దని, వాటిని నివాసాల బయట లేదా దూరంగా పార్కింగ్ చేసుకోవాలని దాదాపు 2లక్షల మంది యజమానులకు సూచించింది. స్టార్టర్‌లో సమస్య కారణంగా షార్ట్ సర్క్యూట్ వచ్చి మంటలు చెలరేగే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో తాజా అలర్ట్ జారీ చేసింది.అమెరికాలో 2019-22 మధ్య కాలంలో తయారైన కొన్ని వాహనాల ఇంజిన్‌లో స్టార్టర్ రిలే తుప్పు పట్టి విపరీతంగా వేడెక్కే అవకాశం ఉందని, తద్వారా షార్ట్ సర్క్యూట్‌కు కారణమయ్యే ప్రమాదం ఉందని బిఎండబ్ల్యూ గుర్తించింది. ఈ కారణంగా సమస్య ఉన్నట్లుగా భావిస్తోన్న దాదాపు 1,96,355 కార్లను ఆ సంస్థ రీకాల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత కార్లను గ్యారేజీల్లో కాకుండా నివాసాలకు బయట పార్క్ చేసుకోవాలని ఎన్‌హెచ్‌టీఎస్ఏ సూచించింది.స్టార్టర్‌ను డీలర్లు ఉచితంగా మారుస్తారని, విడిభాగాల లభ్యత కారణంగా ఇది దశలవారీగా కొనసాగనుందని తెలిపింది. మధ్యంతర భద్రతా నోటిఫికేషన్‌ను నవంబర్‌లో యజమానులకు ఈ-మెయిల్ ద్వారా తెలియజేస్తామని పేర్కొంది. ఏయే మోడల్ వాహనాలు రీకాల్ జాబితాలో ఉన్నాయనే విషయాన్ని ఎన్‌హెచ్‌టీఎస్ఏ వెబ్‌సైట్‌లోనూ తెలుసుకోవచ్చని తెలిపింది.



# సత్తా చాటిన శీతల్

## -వరల్డ్ నం1ను మట్టికరిపించిన శీతల్ దేవి-మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో కాంస్యం

గాంగ్జొ, సెప్టెంబర్ 27: దక్షిణ కొరియాలో జరుగుతున్న పారా ఆర్చరీ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన పారా ఆర్చర్ శీతల్‌దేవి సత్తా చాటింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో శీతల్ దేవి స్వర్ణం సాధించింది. అలాగే కాంపౌండ్ మహిళల ఓపెన్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో తుర్కియే చేతిలో ఓడిపోయి రజతం, తోమన్ కుమార్‌తో కలిసి కాంపౌండ్ ఈవెంట్లోని మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కాంస్య పతకాన్ని గెల్చుకుంది. రెండు చేతులు లేకున్నా కానీ శీతల్ దేవి మాత్రం సత్తా చాటింది. వరల్డ్ నం.1 ఆర్చర్ ఓజ్నూర్ క్యూర్ గిర్డిపై 146 తేడాతో శీతల్ దేవి జయకేతనం ఎగరేసింది. ఇక మిక్స్‌డ్ టీమ్ విభాగం కాంస్య పతక పోరులో గ్రేట్ బ్రిటన్‌కు చెందిన గ్రిన్‌హామ్, నాథన్ మాక్‌క్వీన్‌ల జోడీని 152 శీతల్‌దేవి జోడీ మట్టికరిపించింది. రెండు చేతులు లేకున్నా.. ముచ్చటగా మూడు పతకాలు కొల్లగొట్టిన 18 ఏండ్ల శీతల్‌దేవికి రెండు చేతులు లే వు. శీతల్‌దేవి 2007లో జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్‌లోని జన్మించింది. పుట్టడమే చేతులు లేకుండా పుట్టిన శీతల్‌దేవి ఆర్చరీ లో ఎన్నో రికార్డులు తన పేర లిఖించుకుంటోంది. 2024 పారిస్ పారాలంపిక్స్‌లో కాం స్య గెల్చుకుని అతిపిన్న వయస్సులో ఒలింపిక్ మెడల్ గెలిచిన భారతీయ ఆర్చర్‌గా రికార్డులకెక్కింది. శీతల్‌దేశి 'ఫోకోమెలియా' అనే రేర్ డిసీజ్‌తో జన్మించింది.




# ఆసియా సవాల్

ఆసియా కప్ భారత్, పాకిస్తాన్ సవాల్‌గా మారింది. గ్రూప్, సూపర్4 దశల్లో తలపడిన దాయాదులు.. ముచ్చటగా మూడోసారి టైటిల్ పోరులోనూ ఢకొడుతున్నాయి. అజేయ రికార్డుతో టీమ్ ఇండియా జోరుమీదుండగా.. పాకిస్తాన్ ప్రతీకార విజయం కోసం ఎదురుచూస్తోంది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాక్ పోటీపడటం ఇదే తొలిసారి.

**దుబాయ్ :** ఆసియా కప్ ఆఖరు ఘట్టానికి చేరుకుంది. టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీపడగా.. అంతిమంగా టైటిల్ పోరుకు రెండు జట్లు చేరుకున్నాయి. నిలకడగా విజయాలు సాధిస్తూ భారత్ అలవోకగా ఫైనల్‌కు చేరుకోగా.. నిలకడలేమి ఆటతీరుతో పాకిస్తాన్ తుది పోరుకు చేరుకుంది. అజేయ రికార్డుతో టైటిల్ నిలుపుకునేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోండగా.. ఆసియా కప్ టైటిల్‌తో భారత్ చేతిలో ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని పాకిస్తాన్ చూస్తోంది. భీకర బ్యాటింగ్, స్పిన్ మాయతో నేడు ఫైనల్లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. అనిశ్చితికి మారుపేరు పాకిస్తాన్ నేడు ఏం చేస్తుందో చూడాలి. భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్ నేడు రాత్రి 8 గంటలకు ఆరంభం. సోనీస్పోర్ట్స్‌లో మ్యాచ్ ప్రసారం కానుంది.

**భీకర ఫామ్‌లో భారత్**

స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వీడ్కోలుతో అభిమానుల్లో ఆసక్తి తగ్గినా.. కుర్రాళ్ల ఆటలో పస మాత్రం తగ్గలేదు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ భీకర బ్యాటింగ్ చేస్తున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 51.50 సగటుతో 309 పరుగులు బాదాడు. సూపర్4లో వరుస అర్ధ సెంచరీలతో అభిషేక్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. స్పిన్ మాయగాడు కుల్‌దీప్ యాదవ్ ప్రత్యర్థులను తిప్పేస్తున్నాడు. ఆరు మ్యాచుల్లో 9.84 సగటుతో కుల్‌దీప్ యాదవ్ 13 వికెట్లు పడగొట్టాడు. పరుగుల వేటలో అభిషేక్, వికెట్ల వేటలో కుల్‌దీప్ అగ్రస్థానాల్లో కొనసాగుతున్నారు. బ్యాటింగ్ విభాగంలో తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ సహా శుభ్‌మన్ గిల్‌లు అభిషేక్‌కు తోడుగా నిలుస్తున్నారు. బౌలింగ్ విభాగంలో అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జశ్‌ప్రీత్ బుమ్రాలు కుల్‌దీప్‌తో కలిసి విజృంభిస్తున్నారు. ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, శివం దూబెలు దూకుడుగా ఆడుతున్నారు. బ్యాట్, బంతితో దూకుడు కొనసాగిస్తూనే.. ఫీల్డింగ్‌లో కాస్త మెరుగైతే నేడు టీమ్ ఇండియాకు ఎదురు లేదు.

**పోటీ ఇవ్వగలరా?**

పాకిస్తాన్ అనిశ్చితికి మారుపేరు. 2017 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు హాట్ ఫేవరేట్‌గా వచ్చిన భారత్‌ను పాక్ అనూహ్య పంచ్ ఇచ్చింది. టైటిల్ లాంఛనమే అనుకుంటే.. పాక్ లాగేసుకుపోయింది. తాజాగా ఆసియా కప్‌లోనూ భారత్ గొప్పగా రాణిస్తోంది. గ్రూప్, సూపర్4 దశల్లో భారత్ జోరు చూశాక.. ఫైనల్లో పాకిస్తాన్ అసలు పోటీదారే కాదు అనిపిస్తోంది.

**పిచ్, వాతావరణం**

దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలం. పేస్ బౌలర్లకు ఆశించిన అనుకూలత ఉ ండదు. స్లో వికెట్‌పై భారత్ ముగ్గురు స్పిన్నర్లతో మాయ చేస్తోంది. పాకిస్తాన్ శిబిరం సహజంగా పేస్ బౌలింగ్‌పై ఆధారపడుతుంది. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత వాతావరణం ఇరు జట్ల ఆటగాళ్లకు సవాల్‌గా మారనున్నాయి. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపనుంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం ఉండనుంది.

**తుది జట్లు (అంచనా) :**

భారత్ : అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్, శివం దూబె, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జశ్‌ప్రీత్ బుమ్రా.

పాకిస్తాన్ : ఫర్మాన్, ఫకర్ జమాన్, సయీం ఆయుబ్, హుస్సేన్ తలట్, మహ్మద్ నవాజ్, సల్మాన్ ఆఘా, ఫహీం అష్రాఫ్, మహ్మద్ హారీశ్, షహీన్ షా అఫ్రిది, హరీశ్ రవూఫ్, అబ్రార్ అహ్మద్.

**ఫైనల్లో ఆరోసారి ఢీ**

భారత్, పాకిస్తాన్ అన్ని ఫార్మాట్లలో 210 మ్యాచులు ఆడాయి. కానీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఈ రెండు జట్లు ముఖాముఖి పోరు అరుదు. గత 40 ఏండ్లలో ఐదు అంతకంటే ఎక్కువ జట్లు పోటీపడిన టోర్నమెంట్లలో దాయాది జట్లు ఐదుసార్లు ఫైనల్లో తలపడ్డాయి. ఇందులో పాకిస్తాన్ మూడు సార్లు పైచేయి సాధించగా, భారత్ రెండు సార్లు గెలుపొందింది. 1989 వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ క్రికెట్ ఫైనల్లో, 2007 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ విజయం సాధించింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ గెలుపొందింది. భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్లో తలపడటం ఇదే ప్రథమం.

## దీప్తి.. ఈసారి రజతం




తెలుగమ్మాయి జీవాంజి దీప్తి మరోసారి ప్రపంచ వేదికపై అదరగొట్టింది. ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' ద్వారా అత్యున్నత స్థాయికి ఎదిగిన దీప్తి.. ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండో పతకం అందుకుంది. గత ఏడాది జపాన్‌లోని కోబెలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్‌లో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన దీప్తి.. ఈసారి దిల్లీలో మొదలైన ఈ మెగా ఈవెంట్లో రజతం సాధించింది. ఆమె టీ20 విభాగం 400 మీటర్ల పరుగులో 55.16 సెకన్లలో లక్ష్యానికి చేరుకుని రెండో స్థానంలో నిలిచింది. ఈ సీజన్లో దీప్తికిదే ఉత్తమ ప్రదర్శన. తుర్కియే అథ్లెట్ ఐసిల్ ఓండెర్ 54.51 సెకన్లతో తన పేరిటే ఉన్న ప్రపంచ రికార్డు (54.96 సె)ను బద్దలు కొడుతూ స్వర్ణం సాధించింది. రేసులో చాలా వరకు దీప్తినే అగ్రస్థానంలో ఉంది. కానీ ఆఖర్లో ఆమెను దాటేసిన ఐసిల్ పసిడి పతకాన్ని ఎగరేసుకుపోయింది. గత ఏడాది ఐసిల్ రజతం సాధించింది.దీప్తి స్థిరంగా రాణిస్తోంది. ఆమె కఠోర శ్రమ, పట్టుదలకు నిదర్శనమీ ఫలితాలు దీప్తికి అండగా నిలిచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. వచ్చే ఏడాది జరిగే ఆసియా పారా క్రీడలే లక్ష్యంగా దీప్తి ఇకపై సాధన చేయనుంది'కోచ్ నాగపురి రమేశసూపర్ శైలేహైజంపర్ శైలేష్.. ప్రపంచ అథ్లెటిక్స్ తొలి రోజే భారత్ పసిడి ఖాతాను తెరిచాడు. 2023 పారా ఆసియా గేమ్స్ ఛాంపియన్ అయిన శైలేష్.. తన తొలి ప్రపంచ అథ్లెటిక్స్‌లోనే ఛాంపియన్‌షిప్ రికార్డుతో పసిడి నెగ్గాడు. టీ63 విభాగంలో శైలేష్ కుమార్ 1.91 మీటర్ల దూరం ఎగిరి స్వర్ణం సాధించాడు. ఈ విభాగంలో ప్రపంచ రికార్డు నెలకొల్పడంతో పాటు ఒలింపిక్ స్వర్ణం కూడా నెగ్గిన ఎజ్రా ఫ్రెచ్ (అమెరికా)కు శైలేష్ షాకిచ్చాడు. ఎజ్రా 1.85 మీటర్లతో రజతంతో సరిపెట్టుకున్నాడు. భారత్‌కే చెందిన వరుణ్ సింగ్ భాటి 1.85 మీటర్లతో ఎజ్రాను సమం చేసినా.. కౌంట్ బ్యాక్‌లో వెనుకబడి కాంస్యానికి పరిమితమయ్యాడు. మరో భారత అథ్లెట్ రాహుల్ 1.78 మీటర్లతో నాలుగో స్థానంలో నిలిచాడుబిహార్‌లోని ఇస్లామ్‌నగర్‌లో దీంతో కుడికాలు వంకర పోయింది. అయినా నిరుత్సాహపడకుండా పాఠశాలలో దివ్యాంగుల క్రీడల్లో పోటీ పడుతూ ప్రతిభను చాటుకున్నాడు. వైకల్యంతో ఇబ్బంది పడుతూ ఆటలెందుకు అన్నా అతను వెనక్కి తగ్గలేదు. టీవీలో 2016 రియో పారాలింపిక్స్ చూసినపుడు అతడికి అంతర్జాతీయ అథ్లెట్ కావాలన్న కోరిక పుట్టింది. సాధన మొదలుపెట్టిన కొన్నేళ్లకే ఆ లక్ష్యాన్ని చేరుకున్నాడు.

## సూపర్‌ఓవర్లో ఆ బంతులు వేయాలన్నదే మా ప్లాన్: అర్ష్‌దీప్ సింగ్




ఆసియా కప్ సూపర్ 4లో భాగంగా భారత జట్టు శ్రీలంక మధ్య శుక్రవారం జరిగిన మ్యాచ్ టైగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సూపర్ ఓవర్లో ఎలాంటి బంతులు సంధించాలనే విషయంలో పూర్తి క్లారిటీతో బరిలోకి దిగామని టీమ్ఇండియా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అన్నాడు. తొలుత మ్యాచ్‌లో అర్ష్‌దీప్ అంతగా ప్రభావం చూపలేదు. నాలుగు ఓవర్లలో 46 పరుగులు ఇచ్చి, ఒక వికెట్ తీసుకున్నాడు. ముఖ్యంగా నిస్సాంక, కుశాల్ పెరీరా అర్ష్‌దీప్ బౌలింగ్‌లో స్వేచ్ఛగా పరుగులు రాబట్టారు. కానీ సూపర్ ఓవర్‌లో మాత్రం అర్ష్‌దీప్ సింగ్ సూపర్ హీరోగా మారాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చి, పెరీరా, శనకను పెవిలియన్‌కు పంపాడు. దీంతో టీమ్ఇండియా ఈ మ్యాచ్‌లో విజయాన్ని సొంతం చేసుకుంది.పవర్ ప్లేలో మేం ధారాళంగా పరుగులిచ్చామని నేను భావించా. కానీ మిగతా బౌలర్లందరూ తమ బెస్ట్ ఇచ్చి మ్యాచ్‌ను సూపర్ ఓవర్‌కు తీసుకెళ్లారు. ఇక సూపర్ ఓవర్‌లో నా ప్రణాళిక స్పష్టంగా ఉంది. వైడ్ యార్కర్లు వేసి, శ్రీలంక బ్యాటర్లను ఆఫ్‌సైడ్ ఆడించాలని చూశా' అని అర్ష్‌దీప్ సింగ్.. బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలో అన్నాడు. 'నిత్యం నన్ను నేను మానసికంగా సిద్ధంగా ఉ ంచుకునేందుకు ప్రయత్నిస్తా. మ్యాచ్‌లో వందకు వందకు శాతం బెస్ట్ ఇవ్వాలని చూస్తా. మనకు ఆడే అవకాశం దక్కనప్పుడు కూడా మైదానం వెలుపలా వందశాతం ఇచ్చేందుకు ప్రయత్నించాలి. శిక్షణ, ఫిట్‌నెస్ మీద దృష్టి పెట్టాలి' అని అర్ష్‌దీప్ సింగ్ పేర్కొన్నాడుఈ మ్యాచ్‌లో సూపర్ ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ అనుకున్న ప్లాన్ అక్షరాలా విజయవంతమైంది. పెరీరా, శనక ఆ బంతులను ఆడటంలో విఫలమై రింకు సింగ్, జితేశ్ శర్మకు క్యాచ్‌లు ఇచ్చి వెనుదిరిగారు. అర్ష్‌దీప్ సింగ్ ఈ టోర్నీలో ఇప్పటి వరకు కేవలం రెండు మ్యాచ్‌లే ఆడాడు. అయినప్పటికీ కీలకమైన సమయంలో చక్కగా రాణించాడు. దీంతో నామమాత్రమైనప్పటికీ ఉత్కంఠభరితంగా సాగి, సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సమయానుకూలంగా స్పందించాడు.

# కొట్టేయండి మళ్లీ..




ఆసియా కప్ టోర్నీ అంటే.. అందులో భారత్, పాకిస్థాన్ తలపడుతుంటే.. ఒకప్పుడు ఎంత హడావుడి ఉండేదో! కానీ ఈసారి చప్పుడు లేకుండా సాగిపోయిన టోర్నీ ముగింపు దశకు వచ్చేసింది. చిరకాల ప్రత్యర్థితో పోరు కోసం ఉత్కంఠగా ఎదురు చూసే అభిమానులే.. మారిన పరిస్థితుల దృష్ట్యా ఈసారి ఆ జట్టుతో ఎందుకు మ్యాచ్ అంటూ ప్రశ్నిస్తున్న సమయంలో.. దాయాదితో లీగ్ దశలో, సూపర్-4లో తలపడి, రెండుసార్లూ ఘనవిజయాలు సాధించిన టీమ్ఇండియా.. ఇప్పుడిక ఆఖరి పోరాటానికి సిద్ధమైంది. ఆదివారమే పాక్‌తో భారత్ ఫైనల్. ప్రత్యర్థిపై కొన్నేళ్లుగా తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న టీమ్ఇండియా.. ఈ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి ఆ జట్టును చిత్తు చేసి ట్రోఫీని చేజిక్కించుకుంటుందని అంచనా. 41 ఏళ్ల ఆసియా కప్ చరిత్రలో భారత్, పాక్ ఫైనల్లో తలపడడం ఇదే తొలిసారి కావడం విశేషంపాకిస్థాన్‌పై ఒకే టోర్నీలో హ్యాట్రిక్ విజయం.. దాంతో పాటే టైటిల్.. టీమ్ఇండియాకు ఆసియా కప్ టీ20 టోర్నీలో ఇంతకంటే గొప్ప ముగింపు ఏముంటుంది? మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న సూర్యకుమార్ సేన.. ఆదివారం సా-యికి తగ్గ ప్రదర్శన చేస్తే పాక్‌ను ఓడించడం కష్టమేమీ కాదు. అయితే గ్రూప్ దశలో తేలిపోయాక, సూపర్-4లో భారత్‌కు బాగానే పోటీ ఇచ్చిన పాక్.. ఫైనల్లో విజయం కోసం ఇంకా గట్టిగా ప్రయత్నిస్తుందనడంలో సందేహం లేదు. మరి టీమ్ఇండియా ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా విజయాన్ని ఒడిసి పడుతుందేమో చూడగాయాలు.. ఫీల్డింగ్: బలాబలాల్లో మెరుగ్గా ఉండడం, టోర్నీలో ఇప్పటికే రెండుసార్లు గెలవడం వల్ల ఫైనల్లోనూ భారతే ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. కానీ టీమ్ఇండియాను కంగారు పెడుతున్న అంశాలు లేకపోలేదు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య, ఓపెనర్ అభిషేక్ శర్మ.. శ్రీలంకతో చివరి సూపర్-4 మ్యాచ్‌లో గాయాలతో ఇబ్బంది పడ్డారు. తొడ కండరాలు పట్టేయడంతో హార్దిక్ తొలి ఓవర్ తర్వాత బౌలింగ్‌కు రాలేదు. అభిషేక్ సైతం ఇలాంటి సమస్యతోనే మధ్యలో ఫీల్డింగ్‌కు దూరమయ్యాడు. ఫైనల్ సమయానికి వీళ్లిద్దరూ కోలుకుంటారనే భారత్ ఆశిస్తోంది. హార్దిక్‌తో పాటు కెప్టెన్ సూర్యకుమార్, ఓపెనర్ శుభ్‌మన్ బ్యాటింగ్‌లో నిరాశపరుస్తున్నారు. ఒకటీ అరా ఇన్నింగ్స్‌లు తప్పితే.. నిలకడగా రాణించట్లేదు.టోర్నీలో ఫీల్డింగ్ పేలవంగా సాగుతుండడం భారత్‌ను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం. చివరి మూడు మ్యాచ్‌ల్లోనూ క్యాచ్‌లు చేజారాయి. సూపర్-4లో పాక్ పోరాడే స్కోరు సాధించిందంటే ఫీల్డర్ల చలవే. డకౌట్ కావాల్సిన ఫర్హాన్.. అర్ధశతకం సాధించి, గన్ ఫైర్ సంబరాలు చేసుకోగలిగాడు. మరి ఫైనల్లో అయినా ఫీల్డర్లు తీవ్రత చూపిస్తారేమో చూడాలి. బ్యాటింగ్‌లో అభిషేక్, సంజు, తిలక్ ఫామ్‌లో ఉండడం సానుకూలాంశం. లంకతో మ్యాచ్‌లో భారత బౌలింగ్ నిరాశపరిచింది. టోర్నీలో రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి తీసుకున్న బుమ్రా.. ఫైనల్లో ఆడబోతున్నాడు. శివమ్ దూబె కూడా అందుబాటులోకి వస్తాడు. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ తప్పుకోక తప్పదు. స్పిన్నర్లు కుల్‌దీప్, వరుణ్ చక్రవర్తి ఫైనల్లో కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నారు. బలహీనంగా కనిపిస్తున్న పాక్ మిడిలార్డర్‌కు వీరిని ఎదుర్కోవడం సవాలే. పాక్‌కు బ్యాటింగే సమస్యగా మారింది. ఎవ్వరూ నిలకడగా రాణించట్లేదు. ఫర్హాన్, జమాన్, అయూబ్, హారిస్‌లపై ఆ జట్టు ఆశలు పెట్టుకుంది. కెప్టెన్ సల్మాన్ ఆఘా ఫైనల్లో అయినా రాణిస్తాడేమో చూడాలి. షహీన్ అఫ్రిది, హారిస్ రవూఫ్, అబ్రార్‌లతో కూడిన పాక్ బౌలింగ్ విభాగం మెరుగ్గానే ఉందిఅభిషేక్ చేతుల్లో..తమ ఆటతో నిమిషాల్లో మ్యాచ్ ఫలితాలను మార్చేసే క్రికెటర్లు కొందరే ఉంటారు. టీమ్ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ఆ కోవకే చెందుతాడు. ఆసియా కప్‌లో అతడి జోరు మామూలుగా లేదు. 6 మ్యాచ్‌ల్లో 51.50 సగటుతో 309 పరుగులు చేసి టోర్నీ టాప్‌స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. తన స్ట్రైక్ రేట్ 204.63. ఫైనల్లోనూ అభిషేక్ చెలరేగి జట్టుకు మంచి ఆరంభాన్నిచ్చాడంటే.. విజయానికి బాటలు పడ్డట్లే. పాక్ ప్రధాన పేసర్ షహీన్ అఫ్రిది గత రెండు మ్యాచ్‌ల్లో అభిషేక్‌కు కళ్లెం వేయలేకపోయాడు. మరి ఫైనల్లో వీరి పోరులో పైచేయి ఎవరిదో?ప్పటిదాకా జరిగిన ఆసియాకప్‌లు. భారత్ అత్యధికంగా 8 సార్లు (1984, 1988, 1990-91, 1995, 2010, 2016, 2018, 2023), విజేతగా నిలిచింది. పాక్ రెండుసార్లు (2000, 2012)కప్పు నెగ్గిందితుది జట్లు (అంచనా)... భారత్: అభిషేక్, శుభ్‌మన్, సూర్యకుమార్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, కుల్‌దీప్, బుమ్రా, వరుణ్ చక్రవర్తిబీ పాకిస్థాన్: ఫర్హాన్, ఫకార్ జమాన్, సైమ్ అయూబ్, సల్మాన్ ఆఘా (కెప్టెన్), తలాత్, హారిస్, మహ్మద్ నవాజ్, అష్రాఫ్, షహీన్ అఫ్రిది, అబ్రార్, రవూఫ్.


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creations
Yadha Kumar's
కంచర్ల
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO-PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA


SSLS CREATIONS
వధ
ఒక ధీరుడి సంహారం
Producer: Upendra Kancharla Written & Directed by Borra Nani Shankar
Co-producers: Kancharla Subbalaxmi, Kancharla Sunitha
Music director: Siv sriram, D.O.P: Sankirth Raahul Machineni, Poster Designer: Kapil G
Direction Team: Mathala Manikanta, B. Rupesh, Siva Production Manager: Ram Kammari


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creations
నూతన సంవత్సర
శుభాకాంక్షలతో ..
Yadha Kumar's
కంచర్ల
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO-PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creations
నూతన సంవత్సర
శుభాకాంక్షలతో ..
Yadha Kumar's
కంచర్ల
VICTOR OVER ENEMIES


SSLS Creations
COMING
SOON
కంచర్ల

# స్విమ్మింగ్ పూల్‌లో అందాల శ్రియ



టాలీవుడ్‌లో ఇష్టం సినిమాతో అడుగు పెట్టిన శ్రియ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంది. తెలుగు స్టార్ హీరోల్లో దాదాపు అందరితోనూ నటించి మెప్పించిన శ్రియ ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూ మెప్పిస్తుంది. ఈ ఏడాదిలో రెట్రో, మిరాయ్ సినిమాలతో వచ్చిన శ్రియ ఆకట్టుకుంది. ముఖ్యంగా మిరాయ్ సినిమాలో హీరో తేజ కి సమానమైన పాత్ర అంటూ ప్రశంసలు దక్కించుకుంది. శ్రియను చాలా విభిన్నంగా చూశామని ఆమె ఫ్యాన్స్‌తో పాటు అంతా కూడా ప్రశంసలు కురిపించారు. మిరాయ్ సినిమాలో తల్లి పాత్రలో కనిపించడంతో పాటు, ఒక సీరియస్ పాత్రను పోషించడం ద్వారా శ్రియ అందరి దృష్టిని ఆకర్షించింది. అలాంటి పాత్రలను శ్రియ మరిన్ని చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. పెళ్లి అయ్యి తల్లి అయిన తర్వాత కూడా శ్రియ ఫుల్ స్వింగ్‌లో సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉండటం విశేషం.సినిమాల్లో మాత్రమే కాకుండా సోషల్ మీడియాలోనూ శ్రియా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. దాదాపుగా 5 మిలియన్‌ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శ్రియ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అంతే కాకుండా సోషల్ మీడియా ద్వారా తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. పాపతో కలిసి శ్రియ రెగ్యులర్‌గా టూర్స్‌కి వెళ్లడం, అక్కడ తీసుకున్న ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఫ్యామిలీతో కలిసి శ్రియ శ్రీలంక వెళ్లింది. అక్కడ సరదాగా ఎంజాయ్ చేస్తున్న ఫోటోలను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. శ్రియ కూతురు అప్పుడే ఇంత పెద్దగా అయ్యిందా అంటూ చాలా మంది కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో శ్రియ అందం గురించి ప్రముఖంగా కామెంట్స్ చేస్తున్నారుస్విమ్మింగ్ పూల్‌లో అందాల శ్రిశ్రియ అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం. ఈసారి కూడా స్విమ్మింగ్ పూల్‌లో ఉనశ్రియ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే విధంగా ఉన్న శ్రియ ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్‌లో బికినీ ధరించిన ఈ అమ్మడు పాప, భర్తతో స్విమ్మింగ్ పూల్‌లో సరదాగా ఆటలాడుకుంటూ కనిపించింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ శ్రియ ఇలా ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడపడటం మనం చూస్తూ ఉన్నాం. ఇలాంటి ఫ్యామిలీ ఫోటోలకు కూడా ఫ్యాన్స్ నుంచి మంచి స్పందన వస్తూ ఉంటుంది. అందుకు కారణం ఇలాంటి ఫోటోల్లో కూడా శ్రియ తన అందాల ఆరబోత చేయడం మనం చూస్తూ ఉంటాం. ఇక్కడ శ్రియ బికినీతో కనిపించడంతో ఫ్యాన్స్ మాత్రమే కాకుండా నెటిజన్స్ చూపు తిప్పలేక పోతున్నాంచిరంజీవి, బాలకృష్ణలతో...డాన్సర్ కావాలని కోరుకున్న శ్రియ అనూహ్యంగా సినిమాల్లో ఎంట్రీ ఇచ్చింది. 2001లో ఇష్టం సినిమాతో తెలుగు సినిమాల్లో అడుగు పెట్టిన శ్రియ తదుపరి ఏడాదిలో వచ్చిన సంతోషం సినిమాతో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. నాగార్జునతో కలిసి చేసిన నేనున్నాను, ప్రభాస్‌తో కలిసి చేసిన చత్రపతి, రజనీకాంత్‌తో చేసిన శివాజీ, చిరంజీవితో చేసిన ఠాగూర్, బాలకృష్ణతో చేసిన చెన్నకేశవ రెడ్డి ఇలా అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేయడం ద్వారా టాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. అంతే కాకుండా సౌత్‌లోని అన్ని భాషల్లో ఈమె నటించడం జరిగింది. బాలీవుడ్‌లో కెరీర్ ఆరంభం నుంచి అప్పుడప్పుడు సినిమాలు చేస్తూనే ఉంది. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుంటూ ఉంది. నలబైలోనూ ఇరవై మాదిరిగా అందంగా ఉన్న శ్రియ మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.





## ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!

ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉ%సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస-్తున్న విషయం తెల్సిందేజాన్వీ కపూర్ బాలీవుడ్ ఎశ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సింసన్నీ సంస్కారికి తులసి కుమారి మూఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు.రామ్ చరణ్ పెద్ది మూవీలో జాన్వీ కపూజాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్‌కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్‌కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్‌ను అందిస్తాయా అనేది చూడాలి.




## కలెక్షన్ కింగ్ 'ది ప్యారడైజ్' పోస్టర్.. చించేశాడంతే..!

దసరాతో డైరెక్టర్ గా తొలి సినిమానే అయినా నానికి మాస్ హిట్ ఇచ్చాడు శ్రీకాంత్ ఓదెల. ఆ నమ్మకంతోనే నాని అతనికి రెండో సినిమా ఛాన్స్ ఇచ్చాడు. ఈసారి మరింత హైప్ తో ది ప్యారడైజ్ అంటూ కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నాడు శ్రీకాంత్ ఓదెల. యువ దర్శకుల వరల్డ్ బిల్డింగ్.. ఆ క్రియేషన్స్ అంతా కూడా ఆడియన్స్ కి సూపర్ కిక్ ఇస్తుంది. అంతేకాదు వాళ్లు రాసుకున్న పాత్రలకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యే కాస్టింగ్ ని ఎంపిక చేస్తున్నారు. నానితో శ్రీకాంత్ ఓదెల చేస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. తెర మీద విలనిజం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అనిపించేలా చేస్తారు.ది ప్యారడైజ్.. ది మోహన్ బాబు..కరీర్ మొదట్లో మోహన్ బాబు విలన్ గా చేసి ఆ టాలెంట్ తోనే హీరోగా ప్రమోట్ అయ్యారు. ది ప్యారడైజ్ లో మోహన్ బాబుని తీసుకోవడమే చిత్ర యూనిట్ సక్సెస్ అయినట్టే లెక్క. ఎందుకంటే ఈమధ్య మోహన్ బాబు చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్నారు. ఈ రోల్ తను చేస్తే సినిమాకు ప్లస్ అవుతుంది అనుకుంటే తప్ప ఆయన చేయట్లేదు. అందులోనూ దసరాతో సూపర్ హిట్ కొట్టిన యంగ్ డైరెక్టర్ తో సినిమా కాబట్టి ది ప్యారడైజ్ కి ఓకే చెప్పి ఉండొచ్చునాని హీరో.. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్.. ఇవే ప్యారడైజ్ సినిమాలోని కలెక్షన్ కింగ్ మోహన్ బాబుని అడుగుపెట్టేలా చేశాయి. సినిమాలో ఆయన విలన్ గా చేస్తున్నారు. ది ప్యారడైజ్ లో షికంజ మాలిక్ రోల్ లో మోహన్ బాబు కనిపించనున్నారు. ఆ రోల్ కి సంబంధించిన ఫస్ట్ లుక్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. షర్ట్ లెస్ తో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. డైలాగ్ కింగ్ గా మోహన్ బాబుకి సెన్సేషనల్ క్రేజ్ ఉంది. మరి ఆయనలోని ఆ స్పెషల్ టాలెంట్ ని శ్రీకాంత్ ఓదెల ఎలా వినియోగించుకుంటాడో చూడానాని వర్సెస్ మోహన్ బాబుప్యారడైజ్ మోహన్ బాబు ఫస్ట్ లుక్ లో బ్లాక్ గాగుల్స్, చేతిలో సిగార్, రక్తపు మడుగుల చేతులతో ఒక చేయి తుపాకి మీద పెట్టాడు. ఈమధ్య కాలంలో మోహన్ బాబు ఈ రేంజ్ మాస్ లుక్ ని చూడలేదు. తప్పకుండా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఫ్యాన్స్ కి కూడా ఈ సినిమా మాస్ ఫీస్ట్ ఇచ్చేలా ఉంది. ఈ సినిమా సక్సెస్ అయితే మోహన్ బాబు ఇలాంటి స్పెషల్ రోల్స్ తో మళ్లీ కెరీర్ బిజీ చేసుకునే ఛాన్స్ ఉందిది ప్యారడైజ్ అంతకుముందు నాని జడల్ రోల్ ని రివీల్ చేశారు. ఇప్పుడు మాలిక్ గా మోహన్ బాబు లుక్ వదిలారు. చూస్తుంటే భారీ ప్లానింగ్ తోనే శ్రీకాంత్ ది ప్యారడైజ్ ని సెట్ చేస్తున్నట్టు ఉంది. ఈ సినిమాను ముందు నుంచి చెబుతున్నట్టుగానే 2026 మార్చి 26న రిలీజ్ లాక్ చేశారు. సినిమా నుంచి వచ్చిన మోహన్ బాబు ఫస్ట్ లుక్ నెక్స్ట్ లెవెల్ లో ఉంది. నాని వర్సెస్ మోహన్ బాబు ఈ ఫైట్ కచ్చితంగా ఫ్యాన్ ఫీస్ట్ గా ఉండబోతుందని అనిపిస్తుంది.



Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169“, PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL :kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811